సమావేశము - VII
వాల్యూము - I
నెం. 4

వెల : రూ. 29-00
20 మార్చి, 2021
శనివారం,
(శక సం. 1942,
ఫాల్గుణ శు. - 07)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	ప్రశ్నోత్తరాలు	...	1
2.	ప్రకటన	...	22
3.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	22
4.	వాయిదా ప్రతిపాదన	...	22
5.	జీరో అవర్	...	22
6.	2020-2021 సంవత్సరానికి గాను ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)	...	31
	(1) 2021-2022 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై మొదటి రోజు సాధారణ చర్చ.		

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
ఉప కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఏడవ సమావేశము - నాలుగవ రోజు)

శనివారము, మార్చి 20, 2021

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:- అందరికీ నమస్కారాలు, ప్రతిరోజు మాదిరిగానే కొవిడ్ నిబంధనలు పాటించవలసిందిగా అందరికీ విజ్ఞప్తి. శాసనసభకు మధ్యలో ఒకరోజు సెలవు దినం వచ్చింది కాబట్టి, సభ్యులమందరం క్షేత్రస్థాయిల్లో పర్యటిస్తుంటాం. నేను కూడా కరోన పరీక్ష చేయించుకున్నాను, నాకు నెగెటీవ్ వచ్చింది కాబట్టి సీట్లో కూర్చుంటున్నాను. కాబట్టి, అందరి ఆరోగ్య దృష్ట్యా అందరు కరోన పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి. ఇప్పుడు క్వశ్చన్ అవర్, ఆరు క్వశ్చన్స్ ఉన్నాయి. క్వశ్చన్ అవర్ గంటపాటు ఉంటుంది, ఈ గంట సమయంలో క్వశ్చన్ అవర్ ముగించుకోవాలి. కాబట్టి, దయచేసి ప్రశ్నలు అడిగే గౌరవసభ్యులు ప్రశ్నలు సూటిగా అడగండి, సమాధానాలు ఇచ్చే గౌరవ మంత్రివర్యులు సమాధానాలు సూటిగా చెప్పండి. తదుపరి జీరో అవర్, ఆ తదనంతరం బడ్జెట్‌పై చర్చ ఉంటుంది. దయచేసి గౌరవసభ్యులు వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని సహకరించవలసిందిగా విజ్ఞప్తి.

ప్రశ్న నెం. 566(1)

సర్వశ్రీ గాదరి కిషోర్ కుమార్, కె.పి. వివేకానంద్, షకీల్ ఆమీర్ మహమ్మద్, శ్రీమతి బానోత్ హరిప్రియ, ఎమ్మెల్యేలు:- గౌరవ నీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎస్.సి./ఎస్.టి./బి.సి మరియు అల్ప సంఖ్యాక వర్గాల పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు విదేశీ విశ్వవిద్యాలయాలలో తమ ఉన్నత విద్యను అభ్యసించడానికి ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ పథకాల ద్వారా ఇప్పటి వరకు ఎంత మంది లబ్ధి పొందారు ;

(ఆ) పథకం వారీగా మరియు సంవత్సరాల వారీగా వివరాలు ;

(ఇ) ఇందుకోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం, వాటి వివరాలు ఏమిటి?

షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్) :- (అ) నాలుగు శాఖల ద్వారా ఇప్పటివరకు మొత్తం 3676 మంది విద్యార్థులు లబ్ధి పొందారు.

(ఆ) వివరణను అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఇ) ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ పథకాల కోసం ఇప్పటివరకు రూ. 589.69 కోట్లు ఖర్చు అయింది. వివరాలను అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

"ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాల" గురించి శ్రీ గాదరి కిషోర్‌కుమార్ & ఇతర ఎంఎల్‌ఏలు యిచ్చిన ప్రశ్న నెం.566కు అనుబంధం

*****

5 స్కాలర్‌షిప్ పథకాల క్రింద పథకం వారీగా, సంవత్సరం వారీగా లబ్ధి పొందిన విద్యార్థుల చేసిన నిధుల పరిమాణం వివరాలు :

1. ఎస్‌సి విద్యార్థులకు (అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం) ఎస్‌సిడిడి :

విద్యా సంవత్సరం	విద్యార్థుల సంఖ్య	వ్యయం (రూ.లక్షలలో)
2013-14	18	120.00
2014-15	79	590.00
2015-16	98	1139.52
2016-17	88	1138.56
2017-18	62	2030.27
2018-19	103	1986.85
2019-20	93	1932.75
2020-21	40	1142.94
మొత్తం	581	10080.89

2. ఎస్‌టి విద్యార్థులకు (అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం) టిడబ్ల్యుడి :

విద్యా సంవత్సరం	విద్యార్థుల సంఖ్య	వ్యయం (రూ.లక్షలలో)
2013-14	14	142.67
2014-15	30	328.76
2015-16	33	411.45
2016-17	33	629.05
2017-18	21	200.00
2018-19	31	535.97
2019-20	24	130.00
2020-21	54	561.87
మొత్తం	240	2989.77

3. బిసి & ఇబిసి విద్యార్థులకు (మహాత్మా జ్యోతిభా ఫూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం) బిసిడబ్ల్యుడి :

విద్యా సంవత్సరం	విద్యార్థుల సంఖ్య	వ్యయం (రూ.లక్షలలో)
2016-17	225	ఏమీ లేదు.
2017-18	458	రూ.4000.00
2018-19	326	రూ.3945.00
2019-20	161	రూ.6815.00
2020-21	1	రూ.3340.00
మొత్తం	1171	రూ.18100.00

4. మైనారిటీ విద్యార్థులకు (ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం) ఎండబ్ల్యుడి :

విద్యా సంవత్సరం	విద్యార్థుల సంఖ్య	వ్యయం (రూ.లక్షలలో)
2015-16	444	4642.57
2016-17	140	2838.09
2017-18	351	7169.01
2018-19	501	10216.50
2019-20	248	2932.84
2020-21	0	0.00
మొత్తం	1684	27799.01

5. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాల క్రింద శాఖ వారీగా లబ్ధి పొందిన విద్యార్థుల సంఖ్య, చేసిన వ్యయం :

వరుస సంఖ్య	శాఖ	విద్యార్థుల సంఖ్య	మొత్తం వ్యయం (రూ.లక్షలలో)
1	SCDD	581	10080.89
2	TWD	240	2989.77
3	BCWD	1171	18100.00
4	MWD	1684	27799.01
మొత్తం		3676	58969.67

శ్రీ గాదరి కిషోర్ కుమార్:- ఎస్సీ, ఎస్టీ, బిసి అల్ప సంఖ్యాక వర్గాలకు సంబంధించి, ప్రత్యేకంగా ఎస్సీలకు అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌ను ఉపయోగించుకొని మన విద్యార్థులు ముందుకుపోతున్న తరుణంలో అందరి ఆత్మ గౌరవం పెంచేవిధంగా కెసిఆర్ గారు తీసుకున్న మంచి నిర్ణయం ద్వారా హైదరాబాద్ వరకు వచ్చి చదువుకోవడం మొదలుకొని ఆమెరికా వరకు వెళ్లి చదువుకునే విధంగా ప్రభుత్వం సహకరిస్తోంది. ఇతర దేశాలకు వెళ్లి చదువుకునే క్రమంలో దానికి సంబంధించిన ఆదాయ పరిమితి ఏదైతే రూ. 5.0 లక్షల వరకు ఉన్నదో దానిని కనీసం రూ.8.0 లక్షల వరకు పెంచే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఎస్సీలకు దాదాపు 200 మందికి స్కాలర్‌షిప్ ఇవ్వాలనుకుంటే, అందులో 150 మంది విద్యార్థులు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. అలాగే కుటుంబంలో ఒక్క విద్యార్థికే స్కాలర్‌షిప్ ఇవ్వబడుతుందనే నిబంధన కనబడుతోంది. అలా కాకుండా కుటుంబంలోని రెండవ కుమారునికి కూడా లబ్ధి చేకూరుస్తే ఎక్కువ మందికి లబ్ధి చేకూరే అవకాశం ఉంటుంది. అదే విధంగా 150 నుండి 200 మంది లోపల ఎవరైతే పొందలేకపోతున్నారో ఆ గ్యాప్‌ను కూడా ఫిల్ చేసుకున్నట్లు అవుతుంది. కాబట్టి, కుటుంబానికి ఒకరే అనే పరిస్థితిని తీసివేస్తే బాగుంటుందని, దానిని కూడా పరిశీలించాల్సిందిగా కోరుకుంటున్నాను.

అలాగే ఈ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్ గతంలో కేవలం పది, పదిహేను దేశాలకు మాత్రమే పరిమితం చేయబడ్డది. ఈ పది, పదిహేను దేశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మాత్రమే ఈ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌ను పరిమితం చేయకుండా, మిగతా దేశాల్లో ఉదాహరణకు ఇటలీ లాంటి దేశాల్లో చదువుకోవాలనుకుంటున్న విద్యార్థులను కూడా ఈ స్కీమ్‌లో చేర్చి అందరికీ ఉపయోగపడే విధంగా చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. అలాగే ఎంబిబిఎస్ చదువుకునేందుకు రష్యా, ఉక్రెయిన్ లాంటి దేశాలకు వెళ్తున్న విద్యార్థులకు ఈ పథకం వర్తించడం లేదు. కాబట్టి, ఎంబిబిఎస్ చదువుకునే విద్యార్థులకు కూడా ఈ పథకం వర్తింపజేసే ఉద్దేశ్యం

ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా అనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే కొంతమంది విద్యార్థులు ముందే ఇతర దేశాలకు వెళ్లి చదువుకొంటున్న కొంతమంది విద్యార్థులు ఈ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కి దరఖాస్తు చేసుకుంటున్నారు. అటువంటి విద్యార్థుల్లో కేవలం 50 శాతం మంది విద్యార్థులకే ఈ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ వర్తింప జేస్తున్నారు. అలా కాకుండా, అక్కడి విశ్వవిద్యాలయాల్లో చదువుకొంటూ దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ఈ స్కాలర్‌షిప్ అందేవిధంగా ప్రభుత్వం పరిశీలిస్తే బాగుంటుందని, దానివల్ల చాలామంది విద్యార్థులు లబ్ధిపొందే అవకాశం ఉంటుంది. కాబట్టి, దయచేసి ఈ ఐదు అంశాలను ప్రభుత్వం పరిశీలించాల్సిందిగా మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కె.పి. వివేకానంద్:- అధ్యక్షా, ఎస్సీ/ఎస్టీ, బిసి, మైనారిటీలకు సంబంధించి భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా వారికి నిధులు కేటాయించడం జరిగింది. అందుకు గౌరవ ఆర్థిక మంత్రివర్యులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గడిచిన సంవత్సరం అంతా కూడా కరోనాతో ఇబ్బందిపడి కొంతమంది విద్యార్థులకు ఈయొక్క స్కాలర్‌షిప్స్ అందలేదనే విషయం చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. మంత్రిగారి సమాధానంలో చూసుకుంటే ఈ స్కాలర్‌షిప్ గత సంవత్సరానిది, ఈ సంవత్సరానిది పరిశీలిస్తే దాదాపు పదిమంది విద్యార్థులకు తగ్గించారు. అలాగే ఎస్టీ విద్యార్థులది పరిశీలిస్తే కూడా గత సంవత్సరానికి గాను 31 మందికి ఇస్తే, అది ఈ సంవత్సరానికి 24 మందికి తగ్గింది. అదేవిధంగా మహాత్మా జ్యోతిబాపూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం క్రింద కూడా 2018-19కి గాను 326 మందికి ఇస్తే, 2019-20కి గాను 161 మంది విద్యార్థులకు మాత్రమే అందించడం జరిగింది. అలాగే మైనారిటీలకు సంబంధించి కూడా ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం క్రింద 2018-19కి గాను 501మందికి ఇస్తే, 2019-20కి గాను 248మంది విద్యార్థులకు మాత్రమే అందించడం జరిగింది. ఇలా స్కాలర్‌షిప్ పొందుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గింది. అయితే, నాకున్న సమాచారం ప్రకారం 2019-20లో దగ్గర, దగ్గరగా 84 మంది బిసి విద్యార్థులు ఈ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కి దరఖాస్తు చేసుకోగా 224 దరఖాస్తులు తిరస్కరించబడినవి. మిగిలిన 624మంది అర్హత కలిగి ఉన్నప్పటికీ, అందులో కేవలం 161మంది విద్యార్థులే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పొందినట్లుగా సమాధానంలో ఉంది. అందులో మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ ఎంతమంది విద్యార్థులకు ఇచ్చారు? రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ ఎప్పుడు ఇస్తారనేది గౌరవ మంత్రివర్యులు స్పష్టతనివ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఈ కరోన మూలాన కొంతమంది విద్యార్థులు అక్కడనే ఉండిపోయారు, మరికొంతమంది ఇక్కడినుండి ఆన్‌లైన్‌లో పరీక్షలకు అటెండ్ అవుతున్నారు. కాబట్టి, మిగతా ఇన్‌స్టాల్‌మెంట్ రానటువంటి విద్యార్థులకు కూడా త్వరగా అందిస్తే బాగుంటుందని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే 2020-21 ఆర్థిక సంవత్సరంలో కూడా ఎంతమంది విద్యార్థులకు ఈ పథకం వర్తింపజేస్తారో తెలియజేయాల్సిందిగా మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

SRI SHAKIL AAMIR MOHAMMED:- Speaker Sir, at the outset I thank you for giving me an opportunity to speak. Speaker Sir, firstly I appreciate and thank Hon'ble Chief Minister for working towards upliftment of minorities on par with SCs and STs, especially in the education sector. There are few things, which I would like to bring to your notice and to the notice of the Hon'ble Minister for Minorities also. Specially, last year during the corona pandemic, many students have not taken admissions in the Universities abroad because of the lockdown in countries all over the world. I request the Hon'ble Minister in the last year budget whatever amount that was allotted for the overseas education that amount should be carry forwarded for this year so that the same can be utilized along with this year's amount and that would help the students to a great extent. Another thing I would like to request Minister Garu that many applications were getting pending due to technical reasons. What is happening is that the Enquiry Officer is District

Minority Welfare Officer (DMWO) for Minority Students and he is delaying the files and he is not signing the files at a proper time and they are not getting money on time and the students are going to banks and other financial institutions. When the Government is implementing such a good scheme, even officers should also take initiative regarding it and expedite the applications as soon as possible and disburse the amount to the beneficiaries.

Secondly, I appreciate the work of Hon'ble Chief Minister for allotting Rs.1600 Crores for the Minorities in this budget during this corona pandemic period. I appreciate the initiatives of Hon'ble Chief Minsiter because the other States are taking this scheme as inspiration. In West Bengal where now Assembly elections are going on, the Trunamul Congress Party has mentioned in their manifesto about the overseas education scheme. So, it is a very good scheme. I appreciate it and I thank the Hon'ble Chief Minister for implementing such a good scheme.

10.10 ఉ. **శ్రీమతి బానోత్ హరిప్రియ**:- అధ్యక్షా, ధన్యవాదాలు. ఎంతోమంది పేద విద్యార్థులు ఈరోజు విదేశాలకు వెళ్లి, చదువుకుంటున్నారంటే అందుకు కారకులైన ముఖ్యమంత్రిగారికి నేను ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ పథకం క్రింద రూ.20 లక్షలు స్కాలర్‌షిప్ క్రింద విద్యార్థులకు చెల్లించడం జరుగుతున్నది. అందులో రూ.పది లక్షలు ట్యూషన్ ఫీజు క్రింద, మిగిలిన పది లక్షల రూపాయలను రెండవ విడతలోనూ వారికి చెల్లించడం జరుగుతున్నది. అయితే, ఈ ట్యూషన్‌ఫీజు అనేది జీవన వ్యయం క్రింద విద్యార్థులకు ఇస్తున్నాము. అయితే ఈ జీవన వ్యయం మొత్తాన్ని ఒకేసారి కాకుండా, నెలవారీగా పిల్లలకు ఇవ్వగలిగితే కోర్సు పూర్తిచేస్తున్న సమయంలో వారి జీవన వ్యయానికి ఉపయోగపడుతుందనే విషయం మనవి చేసుకుంటున్నాను.

అదే విధంగా పి.జి. మరియు పి.హెచ్.డి. విద్యార్థులకు మనం ఈ స్కాలర్‌షిప్స్‌ను ఇస్తున్నాము. అయితే, ఈ రెండు కోర్సుల కాల వ్యవధిలో చాలా వ్యత్యాసం ఉంది. పి.జి. కోర్సు కాల పరిమితి రెండు సంవత్సరాలే అయితే, పి.హెచ్.డి. కోర్సు కాల పరిమితి మూడు నుండి ఐదు సంవత్సరాల సమయం కూడా పడుతుంది. అయితే, ఈ రెండు కోర్సుల విద్యార్థులకు మనం చెల్లించేది ఒకే మొత్తం, అంటే ఇరవై లక్షల రూపాయలే. అందుకని పి.హెచ్.డి. పిల్లలకు మరికొంత ఎక్కువగా ఇవ్వడానికి అవకాశం ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే ఈ స్కాలర్‌షిప్ ద్వారా ఇప్పటివరకు 3,676 మంది విద్యార్థులు లబ్ధి పొందినట్లు గౌరవ మంత్రిగారు చెప్పారు. అటువంటి లబ్ధిదారుల జాబితాని నియోజకవర్గాల వారీగా మాకు అందజేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే మరొక అంశం గతంలో తల్లిదండ్రుల ఆదాయాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకునేవారు. కాని ప్రస్తుతం జీ.వో.ఎం.ఎస్. నెం.7 ప్రకారం తల్లిదండ్రులతో పాటు, ఉద్యోగం చేస్తున్న విద్యార్థి యొక్క ఆదాయాన్ని కూడా అందులో చూపించాలని పేర్కొనడం జరిగింది. అయితే, పిల్లలు పి.జి.గాని పి.హెచ్.డి. కోర్సుల కొరకు విదేశాలకు వెళ్లవలసి వచ్చినప్పుడు సదరు విద్యార్థి తన ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లవలసి వస్తుంది కాబట్టి, నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే విద్యార్థి యొక్క ఆదాయాన్ని కాకుండా, వారి తల్లిదండ్రుల ఆదాయాన్ని మాత్రమే బేస్ చేసుకుని ఈ స్కాలర్‌షిప్‌ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల విద్యార్థులు నష్టపోకుండా ఉంటారని తెలియజేసుకుంటున్నాను.

JANAB JAFFAR HUSSAIN, (جناب جعفر حسین) (NAMPALLY - CONSTITUENCY): اسپیکر صاحب!...... بہت بہت شکریہ! میری آپ کے ذریعہ منسٹر صاحب سے یہ جو مائناریٹیز اوورسیز اسکالرشپ اسکیم ہے، بہت اچھی اسکیم ہے۔ ہماری پارٹی نے اس کو خیر مقدم کیا ہے اور ہمارے فلور لیڈر کی درخواست پر اِس کی رقم 10 لاکھ

روپے سے بڑھا کر 20 لاکھ روپے کردی گئی ہے۔ میری یہ مانگ ہے کہ 500 سے زائد طلبہ کو اسکالرشپس دی جائے؛ مگر اس سہولت سے سال برائے 19-2018 میں 500 کا نشانہ عبور کیا گیا۔ 20-2019 میں سیدھا ڈراپ کر کے 248 کیا گیا۔ تو اس کی وجہ کیا ہے؟ کیا آپ کے پاس اپلیکیشن برابر نہیں آرہے ہیں یا اپلیکیشن آئے تو آپ لوگ دینا نہیں چاہ رہے ہیں؟ میں یہی پوچھ رہا ہوں۔ اس کے علاوہ ایک اہم سوال یہ ہے کہ کافی اسٹوڈنٹس باہر جاکے پڑھ رہے ہیں مگر اُن کو ابھی باقی اماؤنٹ 2017ء سے پینڈنگ ہے؛ میں آپ کے ذریعہ سے منسٹر صاحب کو یہ کہنا چاہتا ہوں کہ وہ بچے پریشان ہیں، اُن کا اماؤنٹ پہلے ریلیز کردیئے تو بڑی مہربانی ہوگی۔

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థుల కొరకు ఈ విదేశీ విద్యా నిధి అనే పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా భావించి, అమలు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీల కొరకు అంబేద్కర్ విదేశీ విద్య అనే పేరుతో, బీసీల కొరకు మహాత్మా జ్యోతిబా పూలే విదేశీ విద్య, మైనారిటీల కొరకు సి.ఎం. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అనే పేరిట ఈ గొప్ప కార్యక్రమాన్ని రూపొందించి విజయవంతంగా అమలుచేస్తున్నారు. ఈ పథకం ద్వారా అనేకమంది పేద విద్యార్థులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ, ఎంతో కష్టపడి చదువుకుంటున్న వాళ్లు మాకు కూడా విదేశాల్లో చదువుకునే అవకాశం వస్తే, మా జీవితాలని గొప్పగా తీర్చి దిద్దుకోవచ్చు అని కలలు కనే విద్యార్థులకు ఈ పథకం ఒక వరం లాంటిది. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ఈ విదేశీ విద్య అనేది ఒక మిథ్య కాకూడదు అనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ప్రోగ్రాంని చాలా గొప్పగా డిజైన్ చేయడం జరిగింది.

అదే విధంగా విదేశాలకు వెళ్లేటటువంటి పిల్లలు వారి భవిష్యత్తుని గొప్పగా ఊహించుకుంటారు. మేము అక్కడికి వెళ్లడం ద్వారా చాలా గొప్పగొప్ప విషయాలను తెలుసుకుంటావము, ఇంగ్లీషు భాషని కూడా బాగా మెరుగుపరచుకుంటావము, నైపుణ్యాలను పెంచుకోగలుగుతాము, ప్రపంచంలో ఉండే విద్యార్థులతో పాటు మేము కూడా పోటీలో ఉండగలుగుతాము అనే వారి ఊహలు ఈ విదేశీ విద్యానిధి పథకం ద్వారా సాధ్యపడుతుందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2014వ సంవత్సరం నుండి గణనీయమైన మార్పులను తీసుకురావడం జరిగింది.

10.20 ఉ.

ఈ పథకం గతంలో రూ.10 లక్షలతో ప్రారంభమైనప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత విదేశాలకు వెళ్లి పై చదువులు చదువుకునే విద్యార్థులకు ఈ పథకం ద్వారా కేటాయిస్తున్న డబ్బులు సరిపోవు. ఆ డబ్బులు వారికి ఉపయోగకరంగా ఉండాలనే ఉద్దేశంతో రూ.20 లక్షలకు పెంచడం జరిగింది. ఇంతకు ముందు మిత్రులు గాదరి కిషోర్‌గారు అడిగినట్లుగా విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క ఆదాయ పరిమితి గతంలో సంవత్సరానికి రూ.3 లక్షలు ఉన్న దానిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.5 లక్షలకు పెంచడం జరిగింది. ఈ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచితే బాగుంటుందని గౌరవ సభ్యులు గాదరి కిషోర్‌గారు కోరడం జరిగింది. తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళతామని తెలియజేస్తున్నాను. ఒక్కొక్క విద్యార్థికి రూ.20 లక్షల స్కాలర్‌షిప్ ఇవ్వడంతోబాటు విమాన ప్రయాణ మరియు వీసా ఖర్చులకు గానూ రూ.60వేల రూపాయలను అందించడం జరుగుతున్నది.

తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాలలో చదువుకునే విధంగా, ప్రపంచంలోని అతి ముఖ్యమైన దేశాలైన అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడ, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, దక్షిణ కొరియా వంటి పది దేశాలను ఇందులో పొందుపరచడం జరిగింది. ఇంకా కొన్ని

దేశాలలో కూడా మన విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పిస్తే బాగుంటుందని గౌరవ సభ్యులు అడగడం జరిగింది. ఈ విషయాన్ని కూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. విదేశీ చదువులకు వెళ్లాలనుకునేవారు కచ్చితంగా డిగ్రీ పాసై 60శాతం ఉత్తీర్ణత ఉండాలి. అదే విధంగా జి.ఆర్.ఇ., టోఫెల్, ఐఎల్ట్స్ వంటి పోటీ పరీక్షలలో ఉత్తీర్ణతను సాధించి, 35 సంవత్సరాలకు లోబడి ఉన్న విద్యార్థులు మాత్రమే విదేశీ విద్యను అభ్యసించడానికి అర్హులు అవుతారు. ప్రతి సంవత్సరం జూలై, ఆగస్టు మాసంలో అడ్మిషన్లు జరుగుతూ ఉంటాయి. విద్యార్థుల ఎంపిక కూడా ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా చేయడం జరుగుతున్నది. ఇప్పటివరకు ఈ పథకం కింద 3,678 మంది విద్యార్థులు విదేశాలలో చదవడానికి ప్రభుత్వం చేసిన ఖర్చు 589 కోట్ల, 69 లక్షల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది.

2013-14వ సంవత్సరం నుండి 2020-21 సంవత్సరం వరకు ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల విద్యార్థులకు సంబంధించి 521 మంది ఎస్సీ విద్యార్థుల కోసం వంద కోట్ల ఎనభై లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. 240 మంది ఎస్టీ విద్యార్థుల కోసం 29 కోట్ల 89 లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. 1171 మంది బీసీ విద్యార్థుల కోసం 181 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. 1684 మంది మైనారిటీ విద్యార్థుల కోసం 277 కోట్ల 99 లక్షల రూపాయలను మొత్తంగా 3678 మంది విద్యార్థులకు గాను 589 కోట్ల 69 లక్షల రూపాయలను ఇప్పటి వరకు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుండి విదేశాలకు వెళ్లి చదువుకుంటామని ఎవరూ ఊహించుకోరు. కానీ, విదేశాలకు వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులలో 54 శాతం మంది విద్యార్థులు అమెరికాలో, 21 శాతం మంది విద్యార్థులు ఆస్ట్రేలియాలో, 11.5 శాతం ఇంగ్లాండ్‌లో ఈ విధంగా మిగిలిన పది దేశాలలో 27 శాతం మంది విద్యార్థులు చదువుతున్నారు. వెనుకబడిన జిల్లాలైన కొమురంభీం, ఆసిఫాబాద్ వంటి జిల్లాల నుండి విద్యార్థులు విదేశాలలో విద్యనభ్యసించడం అనేది చాలా గర్వకారణం. ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్ పొందిన చాలా మంది ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ఎంతగొప్పగా ఉపయోగపడుతుందో ఈ నివేదిక ద్వారా తెలియజేస్తున్నాను.

కొంతమంది అడిగిన ప్రశ్నలను తప్పనిసరిగా పరిశీలన చేయడం జరుగుతుంది. సభ్యులు గాదరి కిషోర్‌గారు ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షలను రూ.10 లక్షలకు పెంచాలని కోరారు. అదే విధంగా ఎమ్.బి.బి.ఎస్. విద్యార్థులకు కూడా అవకాశం కల్పించమని కోరారు. కుటుంబంలోని ఒకరికి బదులు ఇద్దరికి విదేశీ విద్యనభ్యసించడానికి అవకాశం ఇవ్వమని కోరడం జరుగుతున్నది. విదేశీ విద్యనభ్యసించే వారి సంఖ్య తగ్గిందని సభ్యులు కె.పి.వివేకానంద్ గారు చెప్పడం జరిగింది. గత సంవత్సరం కోవిడ్-19 వలన కొంత విద్యార్థుల సంఖ్య తగ్గిన మాట వాస్తవమే. షకీల్ అహ్మద్ గారు, M.I.M. సభ్యులు కుడా సంఖ్య తగ్గిందని అడగడం జరిగింది. ఒక రకంగా చెప్పాలంటే, ఇప్పటికే బీసీ విద్యార్థుల కన్న ఎక్కువగా 1684మంది మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం జరుగుతున్నది. ఎక్కడైనా గ్యాప్‌లు ఉన్నా, ఎంపికలో ఏమైనా ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం తప్పకుండా సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న సంఖ్య 609(2)

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి, డా. మెతుకు ఆనంద్, శ్రీ కె. మహేష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు విషయానికి చేపడుతున్న చర్యలేమిటి;

(ఇ) ఈ రంగంలో ఆశించిన పెట్టుబడుల పరిమాణం ఎంత;

(ఈ) ఈ రంగం ద్వారా కల్పించబడిన ఉపాధి ఎంత; ఆ వివరాలు ఏమిటి?

మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):– (అ) అవునండీ. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ తయారీ, ఆర్ అండ్ డిని ప్రాధాన్యతా రంగంగా పరిగణించి, తెలంగాణను విశ్వ వ్యాప్త ఎలక్ట్రానిక్స్ వ్యవస్థ రూపకల్పన, తయారీ గమ్యస్థానంగా చేయడానికి కృషి చేస్తున్నది.

(ఆ) • **విధాన రూపకల్పన:–** పరిశ్రమ నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి ఒక ప్రత్యేక ఎలక్ట్రానిక్స్ విధానాన్ని తెలంగాణ ప్రారంభించింది. రాష్ట్రంలో విద్యుత్ వాహనాలు & ఇంధన నిల్వ వ్యవస్థలను సత్వరమే చేపట్టి, తయారీ, ఆర్ & డిని అభివృద్ధి చేసేలా చూడడానికి విద్యుత్ వాహకం 2020–30 ఇంధన నిల్వ విధానాన్ని రాష్ట్రం ఇటీవలే ప్రారంభించింది.

• **క్లస్టర్ అభివృద్ధి :–** బాహ్య వలయ రోడ్డు కుడి పక్కనే ఉన్నట్టి మరియు విమానాశ్రయం, నగరానికి అత్యంత చేరువలో ఉన్న 912 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న 2 ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్లను రాష్ట్రం కలిగివున్నది.

దివిటిపల్లి, చందనవెల్లిలో విద్యుత్ వాహనం, ఇంధనం నిల్వ వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి రాష్ట్రం మరో రెండు కొత్త పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించింది.

(ఎ) ఇ.వి. క్లస్టర్‌గా నిర్దిష్టపరిచిన చందనవెల్లి ఇ.వి. మరియు సంబంధిత భాగాల తయారీల అవసరాలను తీరుస్తున్నది.

(బి) 'కొత్త ఇందన పార్కుగా' నిర్దిష్టపరిచిన దివిటిపల్లి ఎల్ఐ–ఐఓఎన్ సెల్ & బ్యాటరీ తయారీ, సోలార్ సెల్ & మాడ్యూల్ అసెంబ్లీ & ఇతర కొత్త & ఆధునీకరించిన ఇంధన సంబంధిత తయారీ అభివృద్ధి అవసరాలను తీరుస్తున్నది.

• **ఎలక్ట్రానిక్ అభివృద్ధి బృందం:–** అవుట్‌రీచ్ కార్యకలాపాలను నిర్వహించి, పరిశ్రమతో సన్నిహితంగా పని చేయడానికి, పర్యావరణ వ్యవస్థను మరింత అభివృద్ధి పరచడానికి ఎలక్ట్రానిక్స్‌లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయడమయింది.

• **స్టేక్ హోల్డర్లను నియమించడం :–** పరిశ్రమలో ఇటీవలి పరిణామాలు ఏ విధంగా ఉన్నాయో నిరంతరంగా తెలుసుకోవడానికి పరిశ్రమ, వర్తక సంస్థలు, ఇన్వెస్ట్ ఇండియా, మైటీ మరియు ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు, ఇతర బహుళ సంస్థలు వంటి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు వాలూగ చెయిన్ వివిధ స్టేక్ హోల్డర్లతో ఐటిఇ & సి శాఖలోని ఎలక్ట్రానిక్స్ విభాగం క్రియాశీలకంగా పని చేస్తుంది.

• **స్టీరింగ్ కమిటీ :–** విద్యుత్ వాహన స్టీరింగ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదు నగరంలో టైం బౌండ్ ఇవి డిమాండ్ క్రియేషన్, ఛార్జింగ్ నెట్‌వర్క్ డెవలప్‌మెంట్ నిమిత్తం పని చేయడానికి, ఇ.వి విధానం నియతకాలిక సమీక్ష కోసం నియతకాలిక ప్రాతిపదికన సమావేశమవుతుంది.

• **ప్రమోషనల్ అవుట్‌రీచ్ యాక్టివిటీ:–** రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ తయారీని అభివృద్ధిపరచడానికి దేశీయ నిర్దిష్ట రోడ్డు షోలు, నిర్దిష్ట రంగం ఈవెంట్‌లు, వెబినార్‌లు, ప్రధాన నిర్ణాయక వర్గం, ప్రభావితం చేసేవారు, ఒకదాని తర్వాత ఒక సమావేశాలు, బ్రోచర్లు, వార్తాపత్రికలలో ఆర్టికల్స్, ఇతర కార్యకలాపాలు వంటి పెట్టుబడి అభివృద్ధి కార్యకలాపాలను ఐటిఇ & సి శాఖలోని ఎలక్ట్రానిక్స్ విభాగం చేపడుతుంది.

(ఇ) ఐఎన్ఆర్ 70,000 కోట్ల రూపాయల విలువ గల పెట్టుబడులను ఆకర్షించి, ఎలక్ట్రానిక్స్, విద్యుత్ వాహన సంబంధిత రంగాలలో రాబోయే 4 సంవత్సరాలలో 3,00,000కి పైగా ఉద్యోగాలను కల్పించడమే రాష్ట్రం యొక్క లక్ష్యం.

(ఈ) 250 పైబడిన కంపెనీలలో ఎలక్ట్రానిక్స్ రంగం 1,60,000కి పైబడిన ఉపాధిని కల్పిస్తుంది. ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్లు (ఇఎంసిలు)లలో సుమారు 40 కంపెనీలకి కేటాయింపులను ఖరారు చేయడమయింది. 40,000 మందికి కల్పించడమవుతుంది.

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవనీయులు పరిశ్రమ శాఖామాత్యులు కేటీఆర్ గారి నాయకత్వంలో భారతదేశం మొత్తం మీద తెలంగాణ రాష్ట్రంలో అనేక సంస్థలు వచ్చి, కొత్త పరిశ్రమల పాలసీని టిఎస్ఐపాస్‌ను ఏర్పాటు చేసి అనేక పరిశ్రమలను తీసుకొచ్చిన ఘనత కేటీఆర్‌గారికి దక్కుతుంది. అదేవిధంగా కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించి లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చేవెళ్ల నియోజకవర్గంలోని చందనవెల్లి గ్రామంలో ఒక ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున అమేజాన్ డేటా సెంటర్‌ను, కంపెనీ మేనేజ్‌మెంటును ఒప్పించి మన రాష్ట్రంలోని చందనవెల్లి గ్రామంలో ప్రారంభించినందుకు, చందనవెల్లిల్లో ఎలక్ట్రికల్ వెహికల్ ఇంజన్ ప్రారంభిస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రధాన రవాణ పాలసీ ఈ క్లస్టర్ల ద్వారా రాష్ట్రం అభివృద్ధి చేస్తుందా? క్లస్టర్ల వలన వచ్చే పెట్టుబడి సామర్థ్యం ఉపాధి కల్పన ఎంతవరకు ఉంటుంది? ఈ పరిశ్రమల్లో ఎలక్ట్రికల్ క్లస్టర్‌లో స్థానిక యువతకు చాలామటుకు ఉద్యోగావకాశాలు రావడంలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రెయినింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

10.30 ఉ. కొత్తగా ఏర్పడిన వికారాబాద్ జిల్లాలో క్లస్టర్లు ఏర్పాటు చేయడం మూలంగా, కొడంగల్ ప్రాంతంలో మెకానికల్ ఇంజనీరింగు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు పూర్తి చేసిన విద్యార్థులు చాలా మంది నిరుద్యోగులుగా ఉన్నారు కాబట్టి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవకాశం ఉంటుంది. కొడంగల్ ప్రాంతంలో ఎలక్ట్రికల్ క్లస్టర్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- డా.ఆనంద్‌గారూ..... ప్రశ్నను అడగండి. ఇప్పటికే అరగంట సమయం అయిపోయింది. I have to finish another four questions.

డా.మెతుకు ఆనంద్:- అధ్యక్షా, రెండు నిమిషాలలో పూర్తి చేస్తాను. ప్రశ్న అడుగుతాను. మంత్రిగారు చాలా క్లుప్తంగా సమాధానం చెప్పారు. తోటి శాసనసభ్యులు చాలా విషయాలు అడిగారు. నేను రెండు, మూడు విషయాలు తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. తెలంగాణ ప్రభుత్వం రాకముందు వచ్చిన తర్వాత పరిశ్రమలు అప్పుడు ఏ విధంగా ఉన్నాయి? ఇప్పుడు ఏ విధంగా ఉన్నాయి? గతంలో ఉపాధి ఎంత కల్పించేవారు? ఇప్పుడు ఎంత మందికి కల్పిస్తున్నాము? భవిష్యత్తులో ప్రభుత్వం ఎంత మందికి కల్పించాలనే టార్గెట్ పెట్టుకున్నదో తెలియజేయాలి.

మార్కెట్ పొటెన్షియల్ చాలా అవసరం కాబట్టి ప్రభుత్వం తయారు చేసే రంగంలో ఏ వస్తువులను సిగ్నిఫికెంట్‌గా ప్రమోట్ చేస్తున్నామో తెలియజేయాలి. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగు లాంటి విద్యలను ప్రభుత్వం ఏ విధంగా ప్రోత్సహిస్తుందని, పట్టాలు పొందిన వారికి ఉద్యోగ అవకాశాలను ఏ విధంగా కల్పిస్తున్నామో తెలపాలి. దీనిని ప్రమోట్ చేయడానికి ఏమైనా ఇన్‌సెన్‌టీవ్స్ కానీ, సబ్సిడీలు కానీ, రిబేట్స్ కానీ ఏమైనా ఇస్తున్నారా? అదే విధంగా మౌలిక వసతులైన ల్యాండ్, కరెంటును ప్రమోట్ చేయడం కోసం ఏమైనా చేస్తున్నారా తెలియజేయాలి. కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం అవగాహనను ఏమైనా కల్పిస్తుందా?

ఈ-వేస్ట్ రీసైక్లింగ్ చిన్నదే అయినప్పటికీ,దానిని ఏ విధంగా ప్రమోట్ చేస్తున్నామో తెలియజేయాలి. ఎస్.సి, ఎస్.టి, బి.సి., మైనారిటీ వాళ్లకు సూక్ష్మ లేదా మధ్య తరగతి పరిశ్రమలలో వారిని ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా మహిళలకు ఏమైనా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారా? లేకపోతే ఏమైనా ఉపాధి అవకాశాలు కల్పించే ఆలోచన ఉన్నదా అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నారు.

ఇందాక కొడంగల్ శాసనసభ్యులు అడిగినట్టు వికారాబాద్ నియోజకవర్గంలో చాలా మంది నిరుద్యోగ యువత ఉన్నారు. కాబట్టి అక్కడ ఎలక్ట్రానిక్ పార్కులను

ఏర్పాటు చేసినట్లయితే యువతకు ఉపాధి కల్పించిన వాళ్లవుతారని ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

శ్రీ కె.మహేష్ రెడ్డి:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పరిశ్రమలు దాదాపు పెద్దఎత్తున రావడం జరిగింది. దాదాపు నాలుగేళ్ల కాలంలో రూ. 23 వేల కోట్లు ఎలక్ట్రానిక్ రంగంలో పెట్టుబడులు వచ్చాయని గౌరవ మంత్రిగారు చెప్పడం జరిగింది. రాబోయే కాలంలో మరో రూ.70వేల కోట్లు వస్తాయని చెప్పడం జరిగింది. ఎందుకంటే ఎలక్ట్రానిక్స్ అనేవి ప్రతి ఇంటికి అవసరం కాబట్టి ఈ రంగంలో ఇంకా పెట్టుబడులు రావడానికి ఆస్కారం ఎంత ఉంది? అదేవిధంగా ఉపాధి కూడా కచ్చితంగా తెలంగాణ బిడ్డలకే వచ్చే విధంగా ప్రతి కంపెనీలో నైపుణ్యాన్ని, శిక్షణను ఇవ్వాలి. ఎందుకంటే నైపుణ్యం ఉన్న వారిని తీసుకుంటారు కాబట్టి ఎక్కువ శాతం ఉపాధి అవకాశలు తెలంగాణ బిడ్డలకు వచ్చే విధంగా గౌరవ మంత్రిగారు కూడా చర్యలు తీసుకోవాలి. మా నియోజకవర్గానికి సంబంధించి రాగంచర్లలో దాదాపు పది సంవత్సరాల క్రింద ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేయడం జరిగింది. అప్పడు కాటేదాన్‌లో ఉన్న స్టీల్ రీరోలింగ్ యూనిట్లన్నీ తీసుకొచ్చి అక్కడ పెడుతామన్నప్పటికీ, ఇప్పటికీ అక్కడ రెండు యూనిట్లు మాత్రమే వచ్చాయి. దానిని జనరల్ క్రింద చేసినట్లయితే ఇప్పుడు వచ్చే ఎలక్ట్రానిక్స్ కానీ మరే పరిశ్రమలైనా నిండే ఆస్కారం ఉంటుంది. ఎందుకంటే వికారాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాబట్టి గతంలో కూడా ఈ విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాము తప్పకుండా ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు నరేందర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. తప్పకుండా ఈ విషయంలో ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ద్వారా ఇఎస్‌డిఎమ్ ట్రైనింగ్ చేస్తున్నాము. ఇఎస్‌డిఎమ్ అంటే ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ట్రైనింగ్. ఇందులో భాగంగా ఇప్పటికే 60 వేల మంది స్థానిక యువతకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. 60 వేల మందిలో 30 వేల మందికి ఇదే రంగంలో ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పించడం జరిగింది. ఎంత ఇన్‌వెస్ట్‌మెంట్ వచ్చిందని మిత్రులు ఆనంద్‌గారు, నరేందర్ రెడ్డిగారు అడగడం జరిగింది. గత ఆరు సంవత్సరాలలో 23వేల కోట్ల ఇన్‌వెస్ట్‌మెంట్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లో మనం తెచ్చుకున్నాము. దానిలో భాగంగా ఇంతకు ముందు నేను తమరికి సభ ద్వారా నివేదించినట్లు లక్షా అరవై వేల కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించుకున్నాము. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగకముందు ఈ రంగంలో కేవలం 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఉండేవి. దానికి ఈ రోజు అదనంగా రెండు లక్షల పదివేల ఉద్యోగాలు మొత్తం కాగా, లక్షా పదివేల ఉద్యోగాలు అదనంగా రావడం జరిగింది. ఇందులో ఒకవైపు కరోనా ఇబ్బంది ఉన్నప్పటికీ గత సంవత్సరంలోనే కొత్తగా 40 కంపెనీలను ఇక్కడికి ఆకర్షించడం జరిగింది. ఎలక్ట్రానిక్స్ రంగానికి ప్రభుత్వం ఇన్‌సెన్‌టీవ్స్ ప్రభుత్వం ఏమైనా ఇస్తుందా అని సభ్యులు అడిగారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో అంటే ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగానికి సంబంధించి క్యాపిటల్ సబ్సిడీ రూపంలో రెండు కోట్ల రూపాయలు నుంచి ముప్పై కోట్ల రూపాయల వరకు క్యాపిటల్ సబ్సిడీ, జిఎస్‌టి రీ-ఇంబర్స్‌మెంట్ కానీ, పోర్ట్ నుంచి ఇక్కడకు తీసుకుని రావడానికి రవాణా సబ్సిడీ కానీ అదే విధంగా ఎలక్ట్రానిక్స్‌లో విద్యుత్తుకు సంబంధించి వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి విద్యుత్తు వినియోగం వంటివన్నీ ఇస్తున్నాము. అందులో ప్రత్యేకించి ఎస్.సి, ఎస్.టి, మహిళాపారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా పాలసీలో అన్నీ వివరాలు ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం ఒక్క ఐ.టీ. రంగంలోనే 16 ప్రత్యేకమైన పాలసీలు తీసుకునివచ్చింది. అందులో ఎలక్ట్రానిక్స్ పాలసీ కూడా ఒకటి. గౌరవ సభ్యులకు పూర్తి వివరాలు నేను అందజేస్తాను.

స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, ట్రైనింగ్ ఇవ్వండని సభ్యులు అడిగారు. తప్పకుండా లోకల్‌గా ఎక్కడెక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు అవసరమో గౌరవ శాసనసభ్యులతో సంప్రదించి, ముగ్గురు శాసనసభ్యులు వికారాబాద్ జిల్లా గురించి ప్రస్తావించారు. ముగ్గురికి

సంబంధించి ప్రత్యేకంగా గౌరవ పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డిగారు కూడా ముందుకు వచ్చారు. వారు అక్కడ ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైతే ప్రభుత్వం కూడా మరింత ప్రయత్నం చేస్తుంది. చివరగా ఈ-వేస్ట్ రీసైక్లింగ్ గురించి సభ్యులు అడిగారు. దానికి సంబంధించి ఇప్పటికే ఒక Center for Excellenceను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాము. దానితోపాటు Government of India Institute ఒకటి C-met అని ఉంది. దానితోపాటు రాష్ట్రప్రభుత్వం ఈ-వేస్ట్ రీసైక్లింగ్ సంబంధించి ఒక పాలసీ తీసుకొచ్చింది. ఇందులో భాగంగా అన్నీ ఐ.టీ పార్కులకు ఒక నిర్దేశిత లక్ష్యాన్ని ఇచ్చాము. తప్పకుండా గౌరవ సభ్యులు చేసిన ఇతర సూచనలు వికారాబాద్‌లో మరిన్ని పరిశ్రమలు రావాలని ముగ్గురు శాసనసభ్యులు కోరారు. వారి సూచనలను తప్పకుండా సానుకూలంగా పరిశీలిస్తాము.

ప్రశ్న నెం.592(3)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ, ముంతాజ్ అహ్మద్‌ఖాన్, మహమ్మద్ మోజంఖాన్, జాఫర్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కౌసర్ మొహియుద్దీన్, ఎం.ఎల్.ఏలు:- గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రమైనారిటీల ఆర్థిక సంస్థ ద్వారా రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం బ్యాంకు రుణ పథకాలను అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) 2014-15 తరువాత మైనారిటీల నుండి ఎటువంటి దరఖాస్తును ఆహ్వానించని విషయం కూడా వాస్తవమేనా; అయితే, ఆ కారణాలేమిటి;

(ఇ) 2016-17 నుండి లక్ష్యంగా పెట్టుకున్న, అందిన, మంజూరు చేసిన, పెండింగులో ఉన్న దరఖాస్తులు ఎన్ని?

షెడ్యూల్డు కులాల అభివృద్ధి, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్) :- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

<u>శాసనసభ ప్రశ్న నెం.592 (సి) సమాధాన వివరణ</u>

<u>సి. 2016-17 సంవత్సరం నుండి లక్ష్యంగా నిర్ణయించిన, పొందిన, మంజూరైన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్యకి సంబంధించిన వివరాలు</u>

వరుస సంఖ్య	ఆర్థిక సంవత్సరం	పథకం పేరు	కేటాయించిన లక్ష్యం	పొందిన దరఖాస్తులు	మంజూరైన దరఖాస్తులు	పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు
1	2	3	4	5	6	7
		తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ (ఎంఎఫ్‌సి)				
1.	2016-17	ఆర్థిక మద్దతు పథకం	13234	153908 (2015-16లో పొందినవి)	6254	147654 (రాబోయే సం॥లకి పంపినటువంటి పెండింగ్ దరఖాస్తులు)
		"ఓన్ యువర్ ఆటో" పథకం	1800	2000	1744	ఏమీ లేవు (256 దరఖాస్తులు తిరస్కరించడమైంది)
		తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ (సిఎంఎఫ్‌సి)				
		ఆర్థిక మద్దతు పథకం	—	—	—	—
		డ్రైవరు సాధికారత పథకం	100	75	21	ఏమీ లేవు (54 దరఖాస్తులు తిరస్కరించడమైంది)
		తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ (ఎంఎఫ్‌సి)				
		ఆర్థిక మద్దతు పథకం	11734	147654 (2016-17 సం॥కి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించడమయింది)	1324	146330 (పెండింగ్‌లోవున్న దరఖాస్తులను తరువాత సం॥లలో పరిష్కరించడమవుతుంది)
		డ్రైవరు సాధికారత పథకం	500	1000	409	ఏమీ లేవు (591 దరఖాస్తులను తిరస్కరించడమైంది)

2.	2017-18	తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ (సిఎంఎఫ్‌సి)				
		ఆర్థిక మద్దతు పథకం	—	—	—	—
		డ్రైవరు సాధికారత పథకం	—	—	—	—
		తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ (ఎంఎఫ్‌సి)				
3.	2018-19	ఆర్థిక మద్దతు పథకం	13582	146330 (2017-18 సం॥కి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించబడ-మయింది))	1691	144639 (పెండింగ్‌లోవున్న దరఖాస్తులను తరువాత సం॥లలో పరిష్కరించబడ-మవుతుంది)
		తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ (సిఎంఎఫ్‌సి)				
		ఆర్థిక మద్దతు పథకం	—	—	—	—
		డ్రైవరు సాధికారత పథకం	—	—	—	—
		తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ (ఎంఎఫ్‌సి)				
4.	2019-20	ఆర్థిక మద్దతు పథకం	2626	144639 (2017-18 సం॥కి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించబడ-మయింది)	1183	143456
		డ్రైవరు సాధికారత పథకం	420	14351	ఏమీ లేవు	14351 (పెండింగ్‌లోవున్న దరఖాస్తులను తరువాత సం॥లలో పరిష్కరించబడ-మవుతుంది)
		తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ (సిఎంఎఫ్‌సి)				
		ఆర్థిక మద్దతు పథకం	1000	3222	29	971 లబ్ధిదారుల నుండి బ్యాంకు మంజూరు కోసం పెండింగులో ఉన్నది.
		డ్రైవరు సాధికారత పథకం	150	317	133	ఏమీ లేవు (184 దరఖాస్తులను తిరస్కరించడమైంది)
		తెలంగాణ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ (ఎంఎఫ్‌సి)				
5.	2020-21	డ్రైవరు సాధికారత పథకం	420	14351 (2019-20 సం॥ దరఖాస్తులను పరిష్కరించబడమయింది)	దరఖాస్తులు మంజూరీ దశలో ఉన్నాయి.	—
		తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ (సిఎంఎఫ్‌సి)				
		ఆర్థిక మద్దతు పథకం	—	—	—	—
		డ్రైవర్ సాధికారత పథకం	—	—	—	—

SRI JAFFAR HUSSAIN:- Hon'ble Speaker Sir,

اِس سوال میں میری آپ سے درخواست ہے کہ ہماری پارٹی کی طرف سے میں اکیلا ہی بات کرنا چاہتا ہوں تھوڑا زیادہ وقت دیجئے۔ میرا منسٹر صاحب سے ایک ضمنی سوال ہے۔

(1) Whether it is a fact that the Government has not issued Notification after Financial Year 2015-16 inviting Applications under Bankable Loan Schemes?

(2) Why the Government has not issued Notification calling for fresh Applications from 2016-17 Financial Year onwards?

(3) If the Government wants to clear the pending Applications of 2015-16, it can allocate additional Budget for this Financial Year only. Why the Government carried forward continuously from 2016-17, 2017-18, 2018-19, 2019-20, 2020-21 and what about 2021-22?

For the last Five Years, no new Applications were called for bankable Loan Schemes

(4) Whether the same procedure was followed in respect of SC/ST/BC Categories? What are the norms being followed in respect of those Categories?

In the last five years, no Applications have been called for from Minority Community and no Notification has been issued.

I request the Hon'ble Minister to please specify about the Budget that was allocated, released and spent from 2015-16 Financial Year onwards

اور اہم یہ ہے کہ صاحب! جو 2014-15 میں آپ جو اسکیم لائے تھے، اُس میں یونٹ کاسٹ اگر ایک لاکھ روپے رہے تو سبسیڈی 50 فیصد دی جارہی تھی۔ باقی 50 فیصد بینک دے رہا تھا۔ یونٹ کاسٹ اگر 2 لاکھ روپے ہے تو ایسی صورت میں بھی وہی 50 فیصد کی رقم دی جارہی تھی۔ بینک بھی 50 فیصد دے رہا تھا اور سبسیڈی 15 فیصد!۔

Under Economic Support Schemes the total online Applications registered by the Minority Community candidates were 1,53,906 under categories 1, 2 and 3. Under Category – 1, 31,026 Applications were registered. This is Rs.1.00 lakh scheme under which 80 per cent subsidy would be given. Under Category – 2, a total of 79,400 Applications were registered. In this Category, up to Rs.2.00 lakh would be given. In this case, 70 per cent subsidy is applicable.

صاحب!...... اس سوال میں دراصل آپ سے گزارش ہے صاحب کہ۔۔۔

It is a very important question. I want the answers from the Hon'ble Minister for all the points raised by me.

چونکہ عوام دیکھ اور سن رہی ہے کہ مائناریٹیز کا یہ سب سے بڑا سوال ہے کہ 2015-16 کے بعد سے آج تک تازہ درخواستیں نہیں لئے گئے۔ اِس لئے میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ آپ تازہ درخواستیں نہ لے کر پُرانی درخواستوں کو ہی جاری رکھے ہوئے ہیں! کیا یہ صحیح ہے؟۔ اگر 5 سال پہلے مجھے پیسوں کی ضرورت تھی؛ مگر پانچ سال سے نہیں ملے اور آپ پانچ سال کے درخواست گزاروں کو برقرار رکھے ہوئے ہیں!۔ آج میں بھوکا مَر رہا ہوں؛ مگر مجھے نہیں دیکھ رہے ہیں، تو بتائیے صاحب' کیا ہوگا!!۔ یہ اِسکیم بہت اچھی ہے!۔ اِسکیم پر ہم کو کوئی اِعتراض نہیں ہے، چونکہ آپ نے اِسکیم میں تبدیلیاں بھی لائی ہیں، 50,000 روپے تک کے لئے جو صد فیصد سبسیڈی دے رہے تھے اس میں سے کچھ لوگوں کو آپ نے دیا بھی ہے، مگر اِس کے ساتھ ساتھ 51,000 تا 1 لاکھ روپیوں کے

لئے 8 فیصد سبسیڈی اور 20 فیصد بینک دیتا ہے' ایسا ابھی تک نہیں ہو رہا ہے۔ اسی طرح 10 لاکھ تک کے قرض کا بھی آپ نے وعدہ کیا تھا، مگر ایسی اسکیم کسی کو بھی نہیں ملی۔ تو میرا آپ سے کہنے کا مطلب یہ ہے کہ یہ جو اسکیم آپ 5 سال پہلے شروع کیئے تھے' کیا یہ طریقہ کار پانچ سال سے مسلسل جاری ہے۔

اگر ہر سال آپ درخواستیں لئے ہیں' مثلاً 10,000 دینا چاہ رہے ہیں' یا 20,000 دینا چاہ رہے ہیں' اُن کو دیجئے! اُس کے بعد تازہ درخواستیں لیجئے؛ آپ وہ نہیں کر رہے ہیں۔ اس کا جائزہ لیا جائے تو 2014ء سے لیکر آج تک کتنے لوگوں کو دیئے اور کتنی رقم دیئے!۔ صرف 209 کروڑ روپے دیئے، کیا ہمیں اس اسکیم کے لئے اتنا ہی فنڈ الاٹ کیئے تھے!۔ آپ کو یہ سوچنا چاہئے۔ میرا منسٹر صاحب سے سیدھا سوال ہے کہ آج کورونا کی وجہ سے لوگ پریشان ہیں! یہ اسکیم آپ کو لانا چاہئے اور زیادہ سے زیادہ اِس کیلئے بجٹ رکھنا چاہئے اور غریبوں کو فائدہ کرنا چاہئے! اُس کے لئے میں آپ سے درخواست کرتا ہوں کہ منسٹر صاحب اِس پر صاف صاف جواب دیں گے؛ تاکہ عوام تک اس کا واضح پیام پہنچے!

بہت بہت شکریہ

10.40 ఉ.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రమైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మైనారిటీ సోదరులకు అనేక పథకాల ద్వారా వారిని ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకురావాలనేదే దీనియొక్క ప్రధాన ఉద్దేశం. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ పథకాన్ని చాలా గొప్పగా డిజైన్ చేయడం జరిగింది. చాలా పెద్ద మొత్తంలో బడ్జెట్ పెంచడం కూడా జరిగింది. ఈరోజు మన రాష్ట్రంలో ఉన్న ముస్లింలు, సిక్కులు, పార్శీలు, బౌద్ధులు మరియు జైనులకు ఆర్థిక సహాయం క్రింద అనేక పథకాలు బ్యాంకు లింకేజీతో సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరుగుతున్నది.

2015-2016వ సంవత్సరంలో ఈ మూడు కేటగిరిలకు సంబంధించిన ఆన్‌లైన్ అప్లికేషన్స్ తీసుకోవడం జరిగింది. దీంట్లో చాలా పెద్ద మొత్తంలో 1,53,908 అప్లికేషన్స్ రావడం జరిగింది. ఈ పథకం వివరాలు చూసినట్లయితే కేటగిరి-1 స్కీమ్‌లో లక్ష రూపాయల వరకు యూనిట్ కాస్ట్ ఉంది. దీనికి సంబంధించి ఇప్పటి వరకు 31,028 అప్లికేషన్స్ వచ్చాయి. ఈ కేటగిరికి సంబంధించి 80 శాతం సబ్సిడీ ఉంది. కేటగిరి-2లో 2 లక్షల వరకు యూనిట్ కాస్ట్ ఉంది. దీంట్లో 79,400 అప్లికేషన్స్ రావడం జరిగింది. 70 శాతం సబ్సిడీ కూడా ఉంది. కేటగిరి-3 క్రింద 10 లక్షల యూనిట్ కాస్ట్ ఉంది. దీనికి కూడా 60 శాతం సబ్సిడీతో ఇవ్వడం జరుగుతున్నది. దీంట్లో 43,480 అప్లికేషన్స్ రావడం జరిగింది. అయితే 2015-2016 సంవత్సరం తరువాత ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ క్రింద కొత్త అప్లికేషన్స్ తీసుకున్న మాట వాస్తవం. ఎందుకంటే ఈ అప్లికేషన్స్ చాలా పెద్ద సంఖ్యలో వచ్చాయి. కాబట్టి వీటిని బడ్జెట్ ప్రకారం పూర్తి చేయాలనే ఉద్దేశంతో క్యారీ ఫార్వర్డ్ చేయడం జరిగింది. 2016-2017, 2017-2018, 2018-2019, 2019-2020 సంవత్సరాలకు సంబంధించి క్యారీ ఫార్వర్డ్ చేయడం జరిగింది. ఇందులో ప్రతి సంవత్సరం కూడా బడ్జెట్ అలోకేషన్‌ను బట్టి వచ్చిన అప్లికేషన్స్‌లో మనం ఎంతైతే ఇవ్వగలుగుతున్నామో అంతే ఇవ్వడం జరుగుతోంది. వీటికి సంబంధించి సంవత్సరాల వారీగా వివరాలు మీ ముందు ఉంచడం జరిగింది.

2014-2015 సంవత్సరంలో 3,301 మంది లబ్ధిదారులకు 27 కోట్ల 70 లక్షల రూపాయలను సబ్సిడీ రూపంలో అందజేయడం జరిగింది.

2015-2016 సంవత్సరంలో 3,672 మంది లబ్ధిదారులకు 34 కోట్ల 49 లక్షల రూపాయలను సబ్సిడీ రూపంలో అందజేయడం జరిగింది.

2016-2017 సంవత్సరంలో 6,254 మంది లబ్ధిదారులకు 51 కోట్ల 63 లక్షల రూపాయలను సబ్సిడీ రూపంలో అందజేయడం జరిగింది.

2017-2018 సంవత్సరంలో 1,324 మంది లబ్ధిదారులకు 14 కోట్ల 54 లక్షల రూపాయలను సబ్సిడీ రూపంలో అందజేయడం జరిగింది.

2018-2019 సంవత్సరంలో 1,691 మంది లబ్ధిదారులకు 7 కోట్ల 68 లక్షల రూపాయలను సబ్సిడీ రూపంలో అందజేయడం జరిగింది.

2019-2020 సంవత్సరంలో 1,183 మంది లబ్ధిదారులకు 9 కోట్ల 22 లక్షల రూపాయలను సబ్సిడీ రూపంలో అందజేయడం జరిగింది.

మొత్తంగా 2014-2015 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 17,425 మంది లబ్ధిదారులను ఎన్నిక చేయడం జరిగింది. వారికోసం 145 కోట్ల 26 లక్షల రూపాయలను సబ్సిడీ రూపంలో అందజేయడం జరిగింది. అంతేకాకుండా 2016-2017 సంవత్సరంలో 17,044 మంది లబ్ధిదారులకు 12 కోట్ల 76 లక్షల సబ్సిడీ అందజేయడం జరిగింది. ఈ పథకం క్రింద చాలా కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. ఆటోలకు సంబంధించి 1 లక్ష 45 వేల రూపాయల యూనిట్ కాస్ట్ ఉంటే, 50 శాతం సబ్సిడీతో బ్యాంకు లింకేజ్‌తోపాటు చాలా మందికి పథకాన్ని వర్తింపజేయడం జరిగింది.

డ్రైవర్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం క్రింద 409 మంది లబ్ధిదారులకు 18 కోట్ల 17 లక్షల రూపాయల సబ్సిడీ అందజేయడం జరిగింది. వారికి కార్లు కూడా అందించడం జరిగింది. కారు ధర 7 లక్షల 40 వేల రూపాయలు ఉంటే దాదాపు 4 లక్షల 44 వేల మందికి 346 రూపాయలు సబ్సిడీగా రూ.2,46,231 లను బ్యాంకు లోన్ రూపంలో అందజేయడం జరిగింది.

2018-2019 సంవత్సరంలో ముస్లిం కమ్యూనిటీలో ఫకీరు కోవకు చెందిన వారి కోసం టివిఎస్ మోపెడ్స్‌ను వంద శాతం సబ్సిడీతో అందజేయడం జరిగింది. 2020-2021 సంవత్సరంలో ఈ పథకం క్రింద 420 మందికి కార్ల కొరకు ప్రభుత్వం ఆన్‌లైన్ అప్లికేషన్స్ తీసుకోవడం జరిగింది. అన్నీ కూడా పరిశీలనలో ఉన్నాయి. కోవిడ్ ప్రభావం వలన కొంత ఆలస్యమైంది. త్వరలోనే ఈ 420 మంది లబ్ధిదారులకు కార్లను కూడా అందజేయడం జరుగుతుంది.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA, MALAKPET CONSTITUENCY): صرف دومنٹ صاحب!...... 5 سال پہلے آپ نے اِس اسکیم کو روشناس کروایا تھا' اِس اسکیم کے تحت آپ نے درخواستیں بھی طلب کی تھیں، اِس کے بعد جو درخواستیں پہلی مرتبہ آئیں اِنہی کو کیاری فارورڈ کیا جارہا ہے؛ نئی درخواستیں قبول نہیں کی جارہی ہیں۔ ہمارا مطالبہ یہ ہے کہ آپ نئی درخواستیں بھی قبول کریں۔

سی ایم صاحب!...... آپ نے یہ جو بجٹ رکھا ہے، مائناریٹی ڈپارٹمنٹ مذکورہ بجٹ لاکر اِس کا اِستعمال نہیں کرپارہا ہے؛ ہمارا یہ مطالبہ ہے کہ آپ بجٹ کو لائیں اور اُس کو اِستعمال کریں۔ اب کے بجٹ میں 1600 کروڑ روپے یا 1700 کروڑ روپے مختص کیئے جارہے ہیں، لیکن اِس کا استعمال نہیں ہو پارہا ہے؛ تو آپ برائے مہربانی بجٹ کو جاری کر کے اِسکیمات کے لئے ہر سال نئے درخواستیں قبول کیجئے۔ تا کہ نئے ضرورت مند لوگوں کی ضرورتیں پوری ہوسکیں؛ ہم یہ نہیں کہہ رہے ہیں کہ جو

درخواستیں پہلی مرتبہ طلب کی گئی تھیں صرف اسی کو کیاری فارورڈ کیا جارہا ہے۔ برائے مہربانی! میری گزارش ہے کہ آپ عوام کو ایک پیام دیں کہ جاریہ تعلیمی سال یا مالیتی سال کے دوران تمام اسکیمات کے تحت درخواستوں کی طلبی عمل میں لائی جائے گی۔

10.50 ఉ. **శ్రీ కొప్పుల ఈశ్వర్**:- అధ్యక్షా, గౌరవ సభ్యులు జాఫర్ హుస్సేన్ గారి సూచనల ప్రకారం ప్రస్తుత బడ్జెట్‌లో తప్పకుండా కొత్త దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది. రాబోయే ఆర్థిక సంవత్సరంలో 1606 కోట్ల రూపాయలు మైనారిటీ వెల్ఫేర్ కోసం మన గౌరవ ముఖ్యమంత్రిగారు కేటాయించడం జరిగింది. ఈ సారి చాలా గొప్పగా చేసుకునే ప్రయత్నం చేద్దామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.557 (4)

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎం.ఎల్.ఏ:- గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) ప్రస్తుతం నర్సంపేట – కొత్తగూడ రోడ్డు పనులు ఏ స్థితిలో ఉన్నాయి;

(బి) టెండర్ల ప్రక్రియను పూర్తి చేయడమయిందా;

(సి) పనుల జాప్యానికి గల కారణాలేమిటి; సదరు పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి):- (ఎ) నర్సంపేట – కొత్తగూడ రోడ్డు మధ్యగల రోడ్లు క్రింది రెండు భాగాలను కలిగి ఉంది.

I. నర్సంపేట్ – పాకాల రోడ్డు 0/0 కి.మీ నుండి 9/830 కి.మీ. వరకు ఈ రోడ్డు భాగాన్ని డిఎంఎఫ్‌టి క్రింద మంజూరు చేయడమయింది.

II. ఇల్లందు – పాకాల రోడ్డు 48/0 కి.మీ. నుండి 59/1కి.మీ. వరకు (ఇల్లందు – పాకాల రోడ్డు యొక్క 48/5 కి.మీ. వద్ద కొత్తగూడ ఉన్నది) – ఈ రోడ్డు భాగాన్ని మంజూరు చేసి అప్పగించడమయింది.

(బి) పై Iవ భాగం రోడ్డు పనికోసం టెండర్లను ఆహ్వానించడమయింది మరియు టెండర్లు అందవలసిన చివరి తేదీ 30.03.2021 గా ఉంది.

పై IIవ భాగం రోడ్డు పనిని అప్పగించడమయింది.

(సి) కోవిడ్ కాలంలో టెండర్లకు స్పందన లేనందున, Iవ భాగం రోడ్డు పనిలో కొంత జాప్యం ఏర్పడింది. ఈ పనిని 2021, జూన్ నాటికి పూర్తి చేయడమవుతుంది.

వన్య ప్రాణుల బోర్డు నుండి అనుమతి అందడం జాప్యమయినందున II వ భాగం రోడ్డు పనిలో జాప్యం జరిగింది. అటవీ శాఖ నుండి అనుమతి అందిన తర్వాత 9 నెలలలోపు ఈ పనిని పూర్తి చేయడమవుతుంది.

మిస్టర్ స్పీకర్:- సమయం చాలా తక్కువగా ఉంది గౌరవ సభ్యులు సహకరించవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి:- అధ్యక్ష, నర్సంపేట పట్నం దినదినాభివృద్ధి చెందుతున్న ప్రాంతం. పూర్వపు కొత్తగూడ మండలం, కొత్తగా ఏర్పడిన గంగారం మండలానికి సంబంధించి 120 ఏజెన్సీ గ్రామాల ప్రజలు నిత్యావసరాల కోసం మరియు విద్య, వైద్యం, వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం అదేవిధంగా రైతులు పంటలు అమ్ముకోవడం కోసం నర్సంపేటకు రోజు వచ్చే ఆనవాయితీ ఉంది. ఈ రోడ్డు నిర్మాణంలో గత ఐదు సంవత్సరాల నుండి ఆలస్యం అవుతున్నట్లు సమాచారం ఉంది. దీనివల్ల చాలా మంది ఆదివాసి, లంబాడి గిరిజనులు, అది గిరిజనులు ఉన్నటువంటి ప్రాంతం. అది పూర్తిగా 1/70 ఏరియా. వారి కోరిక మేరకు గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వైల్డ్‌లైఫ్ సమస్య ఏదైనా ఉండి ఉంటే, ఇప్పటికే దానికి ఫారెస్ట్ శాఖకు, పిసిసియఫ్ గారికి సిఏ ల్యాండ్‌కు సబంధించిన పారామీటర్‌కు అనుగుణంగానే భూములను మన ప్రభుత్వం తరపున అప్పజెప్పడం జరిగింది. దానిని వెనువెంటనే పరిశీలన చేసి తక్షణమే పనులు ప్రారంభించాలని కోరుతున్నాను. నిర్మాణాలు ప్రారంభించడానికి బాగా సమయం పట్టినట్లైతే,

తక్షణమే తాత్కాలిక నిర్మాణాలు చేపట్టవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా యాక్సిండెట్లు అవుతున్నాయి. ప్రయాణ సమయంలో యాక్సిడెంట్ల వల్ల ప్రాణాలు కోల్పోయినట్లు చాలా సార్లు పత్రికల్లో ప్రచురితమైనది. కాబట్టి, ఏజెన్సీ ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకుని, 1/70 ఏరియాకు సంబంధించి రెండు మండలాలైన గంగారం, కొత్తగూడ మండలాలతోబాటు, నర్సంపేట ప్రజానీకం కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వచ్చిన వర్షాల వల్ల ఉన్నటువంటి సింగిల్ బిటి రోడ్డు కూడా పూర్తిగా ధ్వంసమైనది. కాబట్టి తాత్కాలిక మరమ్మత్తులైనా చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి బానోతు హరిప్రియ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన నర్సంపేట, కొత్తగూడెం రోడ్డు ఇల్లందు ప్రాంత వాసులు వరంగల్, రాజధాని చేరుకోవాలన్నా అత్యంత దగ్గరగా ఉండేటటువంటిది పాకాల టూ ఇల్లందు రోడ్డు చాలా ముఖ్యమైనది. అలాగే దాదాపు 15 నుంచి 20 కి.మీ రోడ్డు సింగిల్ రోడ్డు ఉండడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా ఇల్లందు నుంచి పాకాల వరకు తాత్కాలిక రోడ్డు నిర్మాణాలు చేపట్టేట్లు చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిగారి ఆవేదన అర్థం చేసుకున్నాము. అలాగే నర్సంపేట, ఇల్లందు రోడ్డు రెండు భాగాలుగా ఉంది. ఒకటి నర్సంపేట నుంచి పాకాల వరకు అది 9 కి.మి ఉంటుంది. దానిని మార్చి 2020వ సంవత్సరంలో డియమ్ఎఫ్టిలో మంజూరు చేసుకున్నాం. హాట్‌మిక్స్ ప్లాంట్ ఆ ప్రాంతానికి చాలా దూరంగా ఉండడం వల్ల ఐదుసార్లు టెండర్లు పిలిచినా కూడా ఎవరూ కూడా పాల్గొనలేదు. ఈసారి వేరే కాంట్రాక్టర్లతో మాట్లాడి కచ్చితంగా పనులు పూర్తి చేస్తామని గౌరవ సభ్యులు సుదర్శన్ రెడ్డిగారికి మాట ఇస్తున్నాం. అలాగే గౌరవ సభ్యులు హరిప్రియ, పెద్ది సుదర్శన్‌రెడ్డిగారు చెప్పినట్లు ఇల్లందు నుంచి పాకాల మొత్తం స్ట్రెచ్ దాదాపు 25 కి.మీలు ఉంటుంది. దానిలో పాకాల నుంచి కొత్తగూడ గురించి సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిగారు చెప్పినది 11 కి.మీలు ఉంటుంది. అది సింగిల్ రోడ్డు ఉంది. ఆల్‌రెడి 2015వ సంవత్సరంలో 13.50 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు చేసుకోవడానికి అనుమతులు వచ్చాయి. అనుకోకుండా ఇదంతా Wildlife Sanctuaryలోకి వచ్చింది. మనం ఎంతైతే ఫారెస్టు ల్యాండ్ తీసుకుంటున్నామో అంత ల్యాండ్ 10.8 హెక్టార్లు ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌కు ఇవ్వడానికి ప్రపోజల్స్ పంపడమైనది. కానీ ఇది Wildlife Sancutaryలో ఉంది కాబట్టి ఇది చాలా elaborate process ఉంది, State Wildlife Board, National Wildlife Board నుంచి అనుమతులు రావాలి, దాని తరువాత Ministry of Environment వారు take up చేయాలి, సుప్రీంకోర్టు నుంచి కూడా క్లీయరెన్స్ తీసుకురావాలి. చాలా lengthy procedure ఉంది, వీలైనంత తొందర్లోనే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నుంచి పర్మిషన్ పూర్తి చేసుకుని, పనులు పూర్తి అయ్యేటట్లు చూస్తాం, బాగా సమయం పట్టేటట్లు ఉంటే, అంతలోపు రోడ్లు బాగా దెబ్బతిన్నది దానిని బాగు చేయాలని సభ్యులు రిక్వెస్ట్ చేశారు, కచ్చితంగా ఆ విషయాన్ని పరిశీలనకు తీసుకుని బాగు చేసేటట్లు ఏర్పాటు చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ప్రశ్న నెం.608(5)

సర్వశ్రీ మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్, కోరుకంటి చందర్, ఎం.ఎల్.ఏ.లు:- గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) రాష్ట్రంలో టిఎస్ బిపాస్ (భవన అనుమతి విధానం) ప్రవేశపెట్టినందున వచ్చే ప్రయోజనాలు ఏమిటి;

(బి) ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా ఇచ్చిన అనుమతుల సంఖ్య ఎంత;

(సి) దేశంలోని ఏదేని రాష్ట్రం ఇటువంటి పథకాన్ని అమలు పరుస్తున్నదా;

(డి) ఆ వివరాలు ఏమిటి?

మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారకరామారావు):- (ఎ) 75 చదరపు గజాల సైజు వరకు ఉండే ప్లాట్ల విషయంలో, ఎటువంటి అనుమతి అవసరం లేదు, అయితే, దరఖాస్తుదారు కేవలం రూ.1/- టోకెన్ మొత్తంలో ఆన్‌లైన్‌లో రిజిస్టరు చేసుకోవలసి వుంటుంది.

(బి) 600 చదరపు గజాల వరకు వున్న ప్లాట్లలో 10 మీటర్ల ఎత్తునకు తక్షణ భవన అనుమతిని దరఖాస్తుదారుని స్వయం ధృవీకరణ ఆధారంగా ఇవ్వడమవుతుంది.

(సి) 10 మీటర్లకు పైబడిన ఎత్తుగల భవనాలన్నింటికీ, నివాసేతర భవనాలన్నింటికీ ఏక గవాక్ష ఆమోదాన్ని 21 రోజుల లోపు ఇవ్వడమవుతుంది.

టి ఎస్-బిపాస్ ప్రయోజనాలు:

(1) ఎటువంటి భౌతికపరస్పర చర్య అవసరం లేకుండా తక్షణ ఆన్‌లైన్ ఆమోదం.

(2) 600 చదరపు గజాల పైబడిన వున్న ప్లాటు సైజు నిమిత్త కాల వ్యవధిలోపల క్లియరెన్సులు, సమయంలోపు ఇవ్వనట్లయితే, ఆమోదం ఇచ్చినట్లుగా భావించడం.

(3) స్వయం ధృవీకరణ ఆధారంగా ఆన్‌లైన్ ద్వారా ఆక్యుపెన్సీ ధృవ పత్రాన్ని జారీ చేయడమవుతుంది.

(4) 80 శాతానికి పైబడిన దరఖాస్తులు తక్షణ ఆమోదం పొందుతాయి.

(బి) ఇప్పటివరకు ఈ విధానాన్ని ప్రారంభించినప్పటి నుండి దాదాపు 100 రోజుల వ్యవధిలో 12943 భవన అనుమతులను జారీ చేయడమయింది.

(సి) లేదండీ. కొన్ని అంశాలను వర్తింపచేసేందుకు కొన్ని రాష్ట్రాలు ప్రయత్నించాయి. అయితే, ఏ రాష్ట్రం ఈ మేరకు చేయలేదు.

(డి) లేదండీ.

11.00 ఉ. **శ్రీ మాధవరం కృష్ణారావు**:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారికి, అదే విధంగా రాష్ట్ర ఐటి శాఖామంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే భారతదేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచేందుకు ఇద్దరూ కూడా నిత్యం శ్రమిస్తున్నారు. ఆ శ్రమ ఫలితమే మున్సిపల్ శాఖలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు సేవలందిస్తున్నారు. 2019లో తెచ్చిన తెలంగాణ మున్సిపల్ చట్టం, టిఎస్ బిపాస్‌ల ద్వారా మున్సిపాలిటీలలో అవినీతి లేకుండా, జాప్యం జరగకుండా భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం చాలా అభినందనీయం.

నా కూకట్‌పల్లి నియోజకవర్గంలో 40 సంవత్సరాల క్రితం కెపిహెచ్‌బిని ఏర్పాటు చేశారు. ఈ కాలనీలో కట్టిన బ్లాకులలో 12 ఫ్లాట్స్ ఉంటాయి. 20 గజాలలో కట్టుకున్నారు. అవన్నీ ఇప్పుడు కూలిపోయే పరిస్థితుల్లో ఉన్నాయి. వాటిని తిరిగి కట్టుకుందామంటే కొంత మంది దళారులు ఐటి ఆధారిత చట్టం ద్వారా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారు. నిరుపేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కూలిపోయే దశకు చేయుకున్న ఆ ఇళ్లను తిరిగి కట్టుకునేందుకు కాను, ఎల్ఐజి, ఎంఐజి వాళ్లకు ఉచితంగా భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలని కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో గ్రామకంఠం భూములు ఎక్కువ ఉన్నాయి. ఎలాంటి వసతులు లేని అటువంటి చోట్ల ఇళ్లు కట్టుకునేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామకంఠం భూముల విషయంలో అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా, రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులు స్వయంగా విచారణ చేయించి, ఆ ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇస్తే బాగుంటుందని, ఆ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాలేరు వెంకటేష్:-ధన్యవాదాలు అధ్యక్షా, తమరి ద్వారా ప్రభుత్వానికి ఒక సలహా ఇస్తున్నాను. ప్రజలు ఆన్‌లైన్ పర్మిషన్స్ తీసుకున్న తర్వాత నిబంధనలకు లోబడి ఇళ్లు కట్టడం లేదు. ఆ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్య తీసుకోవడానికి మన జిహెచ్ఎంసిలో తగిన సిబ్బంది లేరు. చర్యలు తీసుకుంటే డీవియేషన్స్ లేకుండా క్రమపద్ధతిలో ఇళ్లు కట్టుకునే ఆస్కారం ఉంటుంది. కాబట్టి టౌన్ ప్లానింగ్ సిబ్బందిని పెంచి, నింబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన

చర్యలు తీసుకోవాలని ఈ సభ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కృష్ణారావు గారు మాట్లాడుతూ, కెపిహెచ్‌బి సమస్యను ప్రస్తావించారు. హౌసింగు బోర్డు ఇళ్లను కట్టినప్పటికీ ఆ ఇళ్లన్నీ ఇప్పటికే alienate అయిపోయాయి. కొనుగోలు చేసిన వారి పేరు మీద ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. కూలిపోయే దశలో ఉన్న వాటిని తిరిగి కట్టుకోవడానికి ఉచితంగా అనుమతులు ఇవ్వాలని గౌరవ సభ్యులు కోరారు. ఈ విషయంపై ప్రభుత్వం కొంత ఆలోచించవలసి ఉంటుంది. పునర్నిర్మాణం ఎప్పుడు చేసినా, ఏ పద్ధతిలో కడతారో, భవన నిర్మాణ నిబంధనలకు అనుగుణంగా కడతారా లేదా అన్నది చూసుకోవలసి ఉంటుంది కాబట్టి తప్పకుండా గవర్నమెంట్ అప్రూవల్‌కి పెట్టాలి. కాకపోతే ఫ్రీగా అనుమతులు ఇవ్వమని కోరుతున్నారు, పరిశీలిస్తాం. గ్రామకంఠం భూముల విషయం ప్రస్తావించారు. ఈ భూముల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. ఆ ఇబ్బందులేమిటో ప్రత్యేకంగా నా దృష్టికి తీసుకొస్తే, అధికారులను పిలిపించి, దానిపై తప్పకుండా సమాధానం కనుక్కునే ప్రయత్నం చేస్తాం.

గౌరవ సభ్యులు కాలేరు వెంకటేష్‌గారు మాట్లాడుతూ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తక్కువగా ఉన్నారు, అనుమతులు తీసుకున్న వారు నిబంధనలు పాటించడం లేదన్నారు. నిబంధనలకు లోబడి ఇళ్లు కట్టని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే జిహెచ్ఎంసికి కొత్తగా 200 పైచిలుకు పోస్టులు మంజూరు చేశాం. వాటిని టిఎస్‌పిఎస్‌సి భర్తీ చేస్తోంది. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని కూడా సవరించే ప్రయత్నం చేస్తాం.

ప్రశ్న నెం. 516(6)

సర్వశ్రీ గడ్డిగారి విఠల్‌రెడ్డి, మాధవనేని రఘునందన్‌రావు, అంజయ్య ఎల్గనమోని, అక్బరుద్దీన్ ఓవైసీ, మహమ్మద్ మోజాంఖాన్, ముంతాజ్ అహ్మద్‌ఖాన్, జాఫర్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, కౌసర్ మొహియుద్దీన్, ఎమ్మెల్యేలు:-గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ, ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారు వ్యవహారాల శాఖామంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు కొత్త తెల్ల రేషన్ కార్డులను లేదా ఆహార భద్రత కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా;

(ఆ) ఇందుకోసం వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన విషయం కూడా వాస్తవమేనా; అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) అయితే, అర్హులైన కుటుంబాలకు వాటిని ఎప్పటిలోగా పంపిణీ చేయడమవుతుంది?

వెనుకబడిన తరగతుల సంక్షేమ, ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారు వ్యవహారాల శాఖామంత్రి (శ్రీ గంగుల కమలాకర్):- (అ) అవునండీ. ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(ఆ) అవునండీ. 9,41,641 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో అర్హత ప్రకారం 3,59,974 ఆహార భద్రత కార్డులను జారీ చేయడమయింది. 92,892 దరఖాస్తులను తిరస్కరించడమయింది. మిగిలిన 4,88,775 దరఖాస్తులు ప్రాసెస్‌లో ఉన్నాయి.

(ఇ) ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకోవడమవుతుంది.

శ్రీ జి. విఠల్ రెడ్డి:- అధ్యక్షుల వారికి ధన్యవాదాలు. కరోనా సమయంలో రేషన్ కార్డులు లేని వారికి, వలస వచ్చిన కార్మికులకు ప్రభుత్వం మూడు మాసాల పాటు ఉచిత బియ్యం సరఫరా చేసింది. అదే విధంగా ఖర్చుల క్రింద నెలకు రూ.1500 లు ఇవ్వడం జరిగింది. దీనికి గౌరవ ముఖ్యమంత్రి గారికి, సివిల్ సప్లైస్ మినిస్టర్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నిర్మల్ జిల్లాలో ప్రత్యేకించి మా ముథోల్ తాలూకాలో వ్యవసాయం, ఇరిగేషన్ చాలా తక్కువ. వరి పంట చాలా తక్కువగా పండిస్తారు. అక్కడ పేదవాళ్లు బియ్యం కొనలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. మా జిల్లాలో రేషన్ కార్డులకు సంబంధించి 8వేల అప్లికేషన్స్ పెండింగులో

ఉన్నాయి. అందులో 4వేల అప్లికేషన్స్ మా ముథోల్ నియోజకవర్గానికి సంబంధించినవి. సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు వాళ్లు మా నిర్మల్ జిల్లాలో 15 వేల ఇల్లీగల్ రేషన్ కార్డులను రద్దు చేయడం జరిగింది. ఇందులో ఎవ్వరికీ అన్యాయం చేయలేదు. వలస పోయిన వాళ్లు, ఎంప్లాయిస్, మరణించిన వారికి సంబంధించి పద్నాలుగా కారణాల మూలంగా వాళ్ల కార్డులను మాత్రమే రద్దు చేశారు. వాటి స్థానంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తే ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం పడదు. పెండింగులో ఉన్న 8 వేల అప్లికేషన్స్‌ను కన్సిడర్ చేసి తమకు రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు, సివిల్ సప్లైస్ మినిస్టర్ గారు మా జిల్లాకు 8 వేల నుంచి 10 వేల రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా దయగల వారు, నిత్యం పేద ప్రజల బాధల గురించి ఆలోచిస్తుంటారు. దయచేసి ఈ విషయంపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. రఘునందన్ రావు:- అధ్యక్షా, ధన్యవాదాలు. ఒక చిన్న సప్లిమెంటరీ క్వశ్చన్. జూన్ 2, 2014 నుండి ఇప్పటి వరకు మా మెదక్ జిల్లాలో ఎక్కడా కూడా కొత్త రేషన్ కార్డులు ఇచ్చినట్లు లేదు. సమాచారం కోసం ఆర్‌టిఐ క్రింద జిల్లా కలెక్టర్ కార్యాలయానికి దరఖాస్తు పెడితే ఇవ్వలేదు. కొత్తగా 3,59,974 కార్డులు కొత్తగా ఇచ్చినట్లు ఇంతకు ముందు మంత్రిగారు సభ ముందు తెలియజేయడం జరిగింది. మా పూర్వ మెదక్ జిల్లా ప్రస్తుతం మూడు జిల్లాలుగా విభజించబడింది. మా సిద్ధిపేట జిల్లాలో ప్రస్తుతం సుమారు 24300 అప్లికేషన్స్ కొత్త రేషన్ కార్డుల కోసం పెండింగులో ఉన్నాయి. అందులో మా దుబ్బాక నియోజకవర్గం నుంచి 9700 అప్లికేషన్స్ కొత్త రేషన్ కార్డుల కోసం పెండింగులో ఉన్నాయి. వీటిని ఏమైనా క్లియర్ చేస్తారా? చేస్తే ఎప్పటిలోగా చేస్తారో మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెబుతారని మీద్వారా ఆశిస్తున్నాం.

శ్రీ వై. అంజయ్య:- అధ్యక్షా, ధన్యవాదాలు. ప్రభుత్వం కొత్త కార్డులు ఇవ్వడానికి సంకల్పించింది కాబట్టి విధి విధానాలు నిర్ణయించి, రీ సర్వే చేయించి అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తే చాలా సంతోషం. చాలా మంది పేద ఎస్సీ, ఎస్టీ ప్రజలు కార్డులు లేక నాలుగేళ్ల నుంచి చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో కొత్తగా చాలా గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. ఇవి ఇంతకు ముందున్న వాటికి మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. కుగ్రామాలు పెద్ద సంఖ్యలో ఉంటే అక్కడ కూడా కొత్తగా రేషన్ షాపులు మంజూరు చేసి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

JANAB AHMED BIN جناب احمد بن عبداللہ بلعلہ (ABDULLAH BALALA): اسپیکر صاحب!...... منسٹر صاحب نے اپنے جواب میں کہا ہے کہ سابق میں 9,41,641 درخواستیں طلب کی گئی تھیں؛ جس میں سے 3,59,974 مسترد ہوئیں اور مابقی درخواستیں زیرِغور ہیں۔ یہ پچھلے تین سال سے یہ درخواستیں زیرِغور ہیں۔ تین سال سے اِن کی کوئی یکسوئی نہیں کی گئی۔ میں آپ کے توسط سے منسٹر صاحب سے یہ کہوں گا کہ اِس مسئلہ کو حل کریں اور نئی درخواستیں جو سی ایم صاحب کے اِعلان کے بعد سے آن لائن کے ذریعہ شروع ہوئے ہیں' اِس پر یہ توقع کی جارہی ہے کہ اِن پر بھی غور کیا جائے گا۔

اِسپیکر صاحب!...... خاص طور پر پچھلے لاک ڈاؤن کے دوران جو غریب لوگ سٹی میں رہا کرتے تھے' اِنہیں راشن بھی ملا کرتا تھا مگر وہ لوگ اپنے اپنے گاؤں کو جانے سے وہیں پھنس گئے تھے' جس کی وجہ سے اُنہوں نے تین تین چار چار مہینوں کا راشن نہیں لیا؛ جب وہ شہر واپس آئے اور راشن لینا چاہ رہے ہیں تو صاف کہہ دیا جارہا ہے کہ آپ کے نام کا راشن کارڈ منسوخ ہوگیا ہے، کیونکہ آپ نے مسلسل تین مہینے کا راشن نہیں لیا۔

لیکن راشن نہ لینے کی وجہ یہ تھی کہ وہ لاک ڈاؤن کی وجہ سے اپنے گھروں تک محدود ہوکر رہ گئے تھے اور اِس کی وجہ سے اِنہیں نئی مصیبت جھیلنا پڑ رہا ہے۔ غریب میکانک اور سڑکوں پر کام کرنے والے لوگوں کے فنگر پرنٹس کے عدم میاچ کے نام پر اِنہیں بھی راشن دینے سے اِنکار کیا جا رہا ہے۔ آدھار سے مربوط پروگرام شروع کیا گیا' مگر اِس میں بھی مسائل پیدا ہو رہے ہیں۔ گاہکوں کو ایک ایک دُوکان کے پاس چار چار' پانچ پانچ گھنٹے قطار میں ٹھہر کر باری کا اِنتظار کرنا پڑ رہا ہے مگر اِس کے باوجود بھی فون کے ذریعہ اِنہیں کوئی پیام موصول نہیں ہو رہا ہے۔

صاحب!...... آپ کے ذریعہ یہ گزارش بھی کروں گا کہ جو زیرِ اِلتواء

راشن کارڈس کی درخواستیں ہیں اُن کی یکسوئی کریں۔ نئی درخواستیں بھی لی جا رہی ہیں' بہت سے لوگوں کو کارڈ کی ضرورت بھی تھی، درخواستیں لینی بھی چاہئیں، مگر اِن میں جو بھی مسائل حائل ہو رہے ہیں اِس کو آپ کے سامنے لایا جا رہا ہے' اِس کو دور کرنے اور اِس پر عمل کرنے کی کوشش کریں۔ شکریہ

JANAB KAUSAR) جناب کوثر محی الدین (MOHIUDDIN, KARWAN CONSTITUENCY):

اسپیکر صاحب!...... میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں کہ 2017ء سے 2019ء تک نئے راشن کارڈس کی درخواستیں لی گئی تھیں' جس کے بعد پچھلے 3 سال سے لگاتار درخواستوں کی اِنکوائری ہوئی، مگر آج تک کسی کو بھی کوئی نیا راشن کارڈ نہیں ملا اور ساتھ ہی ساتھ میں آپ کے ذریعہ حکومت کو یہ بھی بتانا چاہتا ہوں کہ اگر جس کسی کے پاس سفید راشن کارڈ ہو اور وہ پچھلے دو یا تین مہینے راشن نہ لینے کی وجہ سے بیشتر غریب کے راشن کارڈس کو منسوخ کر دیا جا رہا ہے اور یہ وائٹ راشن کارڈ غرباء کے پاس اگر رہنے سے صحت آروگیہ شری اور دوسرے مقاصد کے لئے کام میں آتے ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مانگ ہے کہ جو نئے راشن کارڈس ہیں اُن کو جلد سے جلد بحال کریں اور جو راشن کارڈس منسوخ کئے گئے ہیں اُن تمام راشن کارڈس کو بھی بحال کریں۔

11.10 ఉ. **శ్రీ గంగుల కమలాకర్**:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎక్కువ ప్రశ్నలు అడిగారు. కాబట్టి మాకు సమాధానం చెప్పడానికి కొంత సమయం ఇవ్వాలి. ఎందుకంటే ఇది పేద ప్రజలకు సంబంధించిన అంశం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తరువాత కేంద్ర ప్రభుత్వం మనకు 41 శాతం రేషన్ కార్డులు కేటాయించడం వలన కేవలం 53 లక్షలా 46వేల కార్డుల వరకు మాత్రమే అర్హులుగా ఉండి 1 కోటి 91 లక్షల మంది యూనిట్స్ అంటే లబ్ధిదారులను మాత్రమే పరిగణనలోనికి తీసుకోవాలని చెప్పడం జరిగింది. కానీ గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రంలో పేదలు చాలా మంది ఉన్నందున ప్రతి బిడ్డకు ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో ఆ 53 లక్షల రేషన్ కార్డులకు ఇంకొక 33 లక్షలా 98వేల రేషన్ కార్డులను అదనంగా పెంచి సుమారు 87 లక్షల మంది లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఇప్పుడు మన తెలంగాణ రాష్ట్రంలో 1 కోటి 79 లక్షల మంది లబ్ధిదారులున్నారు. వీరిని యూనిట్స్‌గా పరిగణించాము. సుమారు 2 కోట్లా 79 లక్షల తెల్ల రేషన్ కార్డులు మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. అంటే మన రాష్ట్ర జనభాలో ఉన్న సుమారు 80 శాతం మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు జారీ చేయడం జరిగింది. ఈ దేశంలో ఇంత పెద్దఎత్తున రేషన్ కార్డులు ఇచ్చిన రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రం.

కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వడానికి ఒప్పుకోకపోయినా ముఖ్యమంత్రి గారు నిరుపేదలను

పరిగణనలోనికి తీసుకొని రాష్ట్రప్రభుత్వం మీద అదనపు భారం పడుతున్నా రేషన్ కార్డులు జారీ చేయడం జరిగింది. రేషన్ కార్డులనేది నిరంతర ప్రక్రియ. ఇది ఎల్లప్పుడూ కొనసాగే కార్యక్రమం. గౌరవ MIM సభ్యులు మాట్లాడుతూ గడచిన మూడు సంవత్సరాల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత జూన్, 14 నుంచి జూన్,19 వరకు అంటే కోవిడ్-19 రాకముందు ఉన్న 3 లక్షలా 59వేల రేషన్ కార్డులను 2019 సంవత్సరం వరకు జారీ చేయడం జరిగింది.

గౌరవ సభ్యులు రఘునందన్‌రావు గారు మాట్లాడుతూ మా జిల్లాలో కొత్త రేషన్ కార్డులు రాలేదన్నారు. మెదక్ జిల్లాకు సంబంధించి గడచిన మూడు సంవత్సరాలలో 7వేలా 517 కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా 4వేలా 411 పెండింగు ఉన్నాయి. ఈ డేటాను సభ్యులు రఘునందన్‌రావు గారికి పంపిస్తాను. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ,ఎప్పుడు కూడా ప్రభుత్వం ఆపదు. కేవలం గత సంవత్సరం కరోనా మహమ్మారి ఉండటం వలన పేద ప్రజలకు ప్రభుత్వం బియ్యం సరఫరా చేయడంలోనే నిమగ్నమైంది తప్ప కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. కానీ ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికున్నది. రఘునందన్‌రావు గారు మాట్లాడుతూ సిద్ధిపేటలో కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పారు. సిద్ధిపేటలో కొత్తగా 10 వేలా 336 కార్డులను జారీ చేయగా ఇంకా 7వేలా 850 పెండింగు ఉన్నాయి. తప్పనిసరిగా పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించి నిజమైన అర్హులుంటే తప్పనిసరిగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు బలాల గారు మాట్లాడుతూ హైదరాబాదు నగరంలో కొత్తగా తెల్ల రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పారు. గడచిన మూడు సంవత్సరాలలో హైదరాబాదు నగరంలో ఇష్యూ చేసిన రేషన్ కార్డులు 44 వేలా 734 కార్డులు జారీ చేయగా ఇంకా 97 వేలా 981 కార్డులు పెండింగులో ఉన్నాయి. మేం ప్రతి సంవత్సరం రేషన్ కార్డుల జారీ విషయం గురించి నిరంతర ప్రక్రియలాగా కొనసాగిస్తుంటే కేవలం గత సంవత్సరం మాత్రం కరోనా మహమ్మారి మూలంగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయలేకపోయాము. ఇప్పుడు మాత్రం పెండింగులో ఉన్న రేషన్ కార్డు దరఖాస్తులను వెరిఫై టీం వెరిఫై చేసి నిజమైన అర్హులుంటే మాత్రం అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు జారీ చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఎవరైనా లబ్ధిదారుడు మూడు నెలలు రేషన్ తీసుకోకపోతే కార్డు క్యాన్సిలే చేస్తున్నారని అన్నారు. తప్పనిసరిగా చేస్తాము. ఎందుకంటే నిజమైన లబ్ధిదారుడు ప్రతినెలా వచ్చి బియ్యం తీసుకెళతారు. ఒక నెల, రెండు నెలలు, మూడు నెలలు బియ్యం తీసుకోలేదంటే ఆటోమేటిక్‌గా ఆ లబ్ధిదారుడు చనిపోయారని భావిస్తారు. లేదంటే ఆ మనిషికి బియ్యం తీసుకోవాలనే ఆలోచన లేనప్పుడు ఆటోమేటిక్‌గా మూడు నెలలు కాగానే కార్డు క్యాన్సిల్ చేయబడుతుంది. నిజంగానే లబ్ధిదారుడు వేరే ప్రాంతానికి వెళ్లారంటే అటువంటి సమస్యను మా దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా వెరిఫై చేసి మరలా కార్డు జారీ చేయడం జరుగుతుంది.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): تین مہینے تک اگر راشن نہیں لیا جاتا ہے تو کارڈ اپنے آپ ہی منسوخ ہوجاتا ہے؛ یہ آپ کا کہنا ہے؛..... بات صحیح ہے! لیکن تین مہینہ کے بعد یعنی لاک ڈاؤن کے ختم ہونے کے بعد جب وہ واپس آئے ہیں تو مذکورہ عہدیدار اِس کارڈ کو کارکردتو بنا سکتا ہے نا؟!!۔ایسا طریقہ کار بھی تو موجود ہے' مگر ایسا نہیں کیا جارہا ہے۔

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, కరోనా రాకముందు ఎప్పుడైనా consumption of rice is 70 to 72% మాత్రమే బియ్యం పంపిణీ ఉండేది. కానీ కరోనా సమయంలో 97% నుంచి 98% వరకు లబ్ధిదారులు బియ్యం తీసుకోవడం జరిగింది. మిగిలిన 2% ఎందుకు తీసుకోలేదంటే వారు లేకపోవచ్చు లేదంటే ఇతర ప్రాంతానికి వెళ్లి ఉండొచ్చు.

అందువల్ల ఎక్కడైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకొస్తే నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that Cut Motions to the Demands for Grants for the Budget 2021-22 will be received up to 2.00 P.M. on Monday, i.e., the 22nd March, 2021.

All the papers included in today's agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID :

1. "A copy of the Annual Report of the Telangana State Electricity Regulatory Commission for the year, 2018-19, as required under Section 104(4) of Electricity Act, 2003".

2. "A copy of the 3rd Annual Report of the Telangana New & Renewable Energy Development Corporation Limited for the year ended 31st March, 2017, as required under Section 394 of the Companies Act, 2013".

3. "A copy in each of the Annual Statement of Accounts of the Transmission Corporation of Telangana Limited for the years, 2016-17 and 2017-18, as required under Section 394 of the Companies Act, 2013".

4. "A copy of the 99th Annual Report & Accounts of the Singareni Collieries Company Limited for the year, 2019-2020, as required under Section 394 of the Companies Act, 2013".

5. "A copy of the Annual Report of the Telangana State Power Generation Corporation Limited for the year, 2018-19, as required under Sections 394(2) and 143(6)(b) of the Companies Act, 2013.

వాయిదా ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారు మరియు ఇతరులు ఇచ్చిన పెట్రోలు, డీజిల్, వంట గ్యాసు మరియు నిత్యావసరాల వస్తువుల ధరల పెరుగుదలపై చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

Now, we will take up Zero Hour.

జీరో అవర్

డా. ఎమ్. ఆనంద్:- అధ్యక్షా, మా వికారాబాద్ నియోజకవర్గంలో మరీ ముఖ్యంగా దారూర్ మండలం లాంటి కొన్ని మండలాలలో కోతుల బెడద చాలా ఎక్కువగా ఉన్నది. ఈ కోతులు పంట పొలాల్లోకి వచ్చి పంట నష్టం చేయడమే కాకుండా ఇళ్లలోకి వస్తున్నాయి లేదంటే పిల్లల చేతుల్లో ఏమైనా తినుబండారాలుంటే మీద పడి లాక్కుంటున్నాయి. ఈ సమస్య కేవలం నా నియోజకవర్గంలోనే కాదు ఇక్కడ ఉన్న ఎంతో మంది సభ్యుల నియోజకవర్గాలలో ఈ కోతుల బెడద ఉన్నది. ఈ కోతులను నివారించడానికి ఫుడ్ కోర్ట్స్ అందుబాటులోకి తెస్తామని చెప్పారు. కానీ మా నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎలాంటి ఫుడ్‌కోర్ట్స్ ఏర్పాటు చేయలేదు. కాబట్టి వెంటనే ఫుడ్ కోర్ట్స్‌ని ఏర్పాటుచేసి కోతుల బెడద నుంచి విముక్తి కలిగించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కోతుల బెడద గురించి చెప్పారు. నోట్ చేసుకున్నాము. కోతుల రీహాబిలిటేషన్ సెంటర్‌ను ఈ మధ్యనే రూ.3 కోట్లు వెచ్చించి నిర్మల్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. భారతదేశంలో రెండే రెండు కోతుల రీహాబిలిటేషన్ సెంటర్లు ఉండగా అది ఒకటి హిమాచల్ ప్రదేశ్, రెండవది నిర్మల్‌లో ఉన్నది. ఈ సెంటర్లను ఇంకా రాష్ట్రంలో విస్తరింపజేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు రెవ్యూలో చెప్పడం జరిగింది. కాబట్టి భవిష్యత్తులో మూడు, నాలుగు జిల్లాలకు కలిపి ఒక రీహాబిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి కోతుల సంతానోత్పత్తిని తగ్గించడానికి ప్రయత్నం చేయడమే కాకుండా ఆ కోతుల బెడదను నివారించిడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఆరూరి రమేష్:- అధ్యక్షా, ఇది గౌరవ మునిసిపల్ శాఖ మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. సమైక్య రాష్ట్రంలో గత పాలకులు ఆలోచన లేకుండా సిటీని అనుకొని ఉన్న

మడికొండ గ్రామంలో సిటీ డంపింగ్ యార్డు పెట్టడం జరిగింది. ఈ డంపింగ్ యార్డు వల్ల వర్షాకాలంలో వర్షం వచ్చినప్పుడు దిగువన ఉన్న చెరువులో చెడు నీరు చేరడంతోబాటు చేపలు చనిపోవడం, లేదంటే తాగునీరు కలుషితమవుతున్నది. అదే మాదిరిగా స్మోక్ వల్ల ఇతరత్రా చుట్టూ ఉన్న గ్రామాలకు కూడా ఇబ్బంది కల్గుతున్నది. కాబట్టి ఆ డంపింగ్ యార్డు ఆధునీకరణ కోసం గతంలో అనేక పర్యాయాలు రెప్రజెంటేషన్ ఇచ్చాము. మంత్రిగారు పెద్ద మనసుతో జర్మనీ లేదా జపాన్ వంటి పెద్ద కంపెనీలను అక్కడికి తీసుకొచ్చి ఆ డంపింగు యార్డు సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. కాబట్టి దయచేసి మా నియోజకవర్గంలో ఉన్న మడికొండ ప్రాంత ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆ డంపింగు యార్డు సమస్య పరిష్కారం చేసే విధంగా మంత్రిగారు సమయం వెచ్చించి ఈ సభనుంచే చెప్పే విధంగా సహకరించమని మీద్వారా మంత్రిగారిని వేడుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- సమాధానం ఇప్పుడు చెప్పరు. రైటింగు రూపంలో మీకు పంపిస్తారు.

శ్రీ కె.తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ గారు మడికొండలో ఉన్న డంపింగు యార్డు సమస్య గురించి ప్రస్తావించారు. ఇప్పటికే ఈ విషయంలో ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. మీరు సూచించినట్లు వారికి లిఖితపూర్వక సమాధానం ఇస్తాము.

11.20 ఉ. **శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి**:- అధ్యక్షా, జనగామ పట్టణం ఇటు హైదరాబాద్ అటు వరంగల్‌కు మధ్యన ఉంటుంది. జనగామ పట్టణం మధ్య నుండి పోయే ఒక జాతీయ రహదారిని వేయడం వల్ల ఈ జనగాం మధ్యలో ఉండే రహదారిని మరమ్మత్తు చేయకుండా వదిలివేశారు. దీని మరమ్మత్తుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.7.5కోట్లు శాంక్షన్ చేయగా, అందులో రూ.4.0 కోట్లు మాత్రమే రిలీజ్ చేయడం జరిగింది. దాంతో ఆ రోడ్డు మరమ్మత్తు 60 శాతం పూర్తయింది. మిగతా 40 శాతం పనులు పూర్తి కాలేదు. ఈ 60 శాతం పనులు కూడా సదరు కాంట్రాక్టర్ చాలా అధ్వాన్నంగా చేశారు. దాని గురించి నా నియోజకవర్గ ప్రజలు నా దృష్టికి తీసుకురాగా సదరు రోడ్డు గురించి సంబంధిత అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లగా సంబంధిత ఈ.ఈ. గారు మధ్యలో వచ్చిన ఒక కల్వర్ట్ రోడ్డుపై కేవలం 5 ఇంచుల సిమెంట్ రోడ్డు వేశారు. అదేంటి కనీసం ఒక ఫీట్ అయినా వేయాలి కదా హెవీ వెహికిల్స్ వెళ్లాలంటే ఇబ్బంది అవుతుంది కదా అని తెలుపగా, సరిగ్గా చేపిస్తామని రూ.2.0 కోట్లు బిల్ చేశారు గానీ రోడ్డు మరమ్మత్తు చేయకుండానే తాను ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లిపోయారు.

కాబట్టి, దయచేసి వెంటనే రూ.4.0 కోట్లు విడుదల చేసి సంబంధిత రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని మీద్వారా రోడ్లు, భవనాల శాఖా మాత్యులను కోరుతున్నాను.

అలాగే జనగామ నుండి చేర్యాల వెళ్లే రోడ్డు చాలా శిథిలావస్థలో ఉంది. వాహనాలు వెళ్లడానికి వీలులేకుండా కేవలం మనుషులు నడిచివెళ్లే విధంగా తయారు అయింది. అలాగే ముస్తాన్ నుండి నర్మెట్ట వయా మద్దూరు వెళ్లే రహదారిలో ముస్తాన్ నుండి మద్దూరు వెళ్లే దారికి నిధులు విడుదల చేయలేదు. కాబట్టి వీటికి వెంటనే నిధులు మంజూరు చేసి చర్యలు చేపట్టాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ కె. విద్యాసాగర్ రావు:- అధ్యక్షా, నా నియోజక వర్గంలోని ఎస్ఆర్ఎస్‌పి నుండి వెళ్లే కాకతీయ కెనాల్‌లో గల 22 నుండి 50 డిస్ట్రిబ్యూటరీ క్రింద ఆయకట్టు ఉంది. ఇప్పుడు నీరు అధికంగా వస్తుంది. కాబట్టి, 22నుండి 50 డిస్ట్రిబ్యూటరీల క్రింద ఉన్నటువంటి చివరి ఆయకట్టు వరకు ఉదాహరణకు ఇబ్రహింపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి అదేవిధంగా కోరుట్ల మండలాల్లోని చివరి గ్రామాల వరకు నీరందే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం పరిశీలిస్తుంది.

JANAB KAUSAR (جناب کوثر محی الدین) MOHIUDDIN): اسپیکر صاحب!...... میں آپ کے ذریعہ مونسپل منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ پچھلے 15 دن سے شہر حیدرآباد میں گاربج کے مسائل درپیش ہیں' آپ نے دیکھا ہوگا کہ شہر حیدرآباد کے علاقوں میں 15 دن سے گاربج لفٹ نہیں کیا جارہا ہے اور کچرے دانوں کو ہٹا دیا گیا ہے' میں آپ کے توسط سے حکومت کے علم میں لانا چاہتا ہوں کہ آنے والا مہینہ رمضان کا ہے اور کچرے کی عدم نکاسی کی وجہ سے عوام کی صحت پر منفی اثر ہورہا ہے' میں حکومت سے کہنا چاہتا ہوں کہ جلد از جلد اس پر ایکشن لیں اور یہ نہ کہیں کہ اس کو نوٹ کرلیا گیا ہے بلکہ میں آپ کے ذریعہ حکومت سے کہتا ہوں کہ اس پر ایکشن لینے کی ضرورت ہے۔ شکریہ

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన గార్బేజ్ లిఫ్టింగ్ అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. చర్యలు తీసుకుంటాం.

శ్రీ బిగాల గణేష్:- అధ్యక్షా, నిజామాబాద్ నగరంలో ఒక ప్రాంతం నుండి నిజాంసాగర్ కెనాల్ ప్రవహిస్తుంది. అక్కడ శిథిలావస్థలో ఒక పురాతనమైన బ్రిడ్జి ఉంది. ఆ బ్రిడ్జిని పూర్తిగా తీసివేసి దాని స్థానంలో క్రొత్త బ్రిడ్జిని నిర్మించాలని వివిధ సందర్భాల్లో అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దాని మీద ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఒకవేళ ఆ బ్రిడ్జికి గనుక ఏమైనా అయినట్లయితే, ఒక ఏరియా అంతా కూడా నిజామాబాద్ పట్టణంతో డిస్‌కనెక్ట్ అవుతుంది. కాబట్టి, వెంటనే దానిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదేవిధంగా, బోధన్ రోడ్డులో అరసపల్లి నుండి సారంగపూర్ వరకు ఉన్నటువంటి రోడ్డు యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాగా మారింది. దానిని ఫోర్‌లేన్ చేయాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ బి. కృష్ణమోహన్ రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యంగా బడ్జెట్‌లో సాగునీటి రంగానికి రూ.16,930కోట్లు కేటాయించినందుకు ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ఆర్థిక శాఖామాత్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దీనిలో భాగంగా గద్వాలగట్టు ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించడం జరిగింది. కాబట్టి, గద్వాల నియోజకవర్గం ప్రజల తరపున ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆల్‌మట్టి నుండి నీరు మొట్టమొదటగా మన రాష్ట్రానికి జూరాల ప్రాజెక్టు ద్వారా ప్రవేశిస్తాయి. గత పది సంవత్సరాల నుండి జూరాల గేట్స్‌లో సమస్యలు వస్తున్నాయి. వాటికి మరమ్మత్తులు చేపట్టాలని గతంలో కూడా నేను ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. గతంలో ఒకసారి అకస్మాత్తుగా ఒకసారి హెవీ ఫ్లడ్ రావడం వల్ల కొంత ఇబ్బంది జరిగింది. కాబట్టి, అటువంటిది పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని సదరు గేట్లకు మరమ్మత్తులు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే జూరాల ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైనటువంటి గ్రామాల్లో ఇప్పటికి కూడా సరైన వసతులు కల్పించలేదు. అలాగే నెట్టంపాడు ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన గ్రామాల్లో కూడా సరైన వసతులు కల్పించలేదు. సదరు ముంపు గ్రామాలకి పునరావాస కేంద్రాల్లో దేవాలయాలు గానీ, చర్చీలు గానీ ఏవీ నిర్మించలేదు. కాబట్టి, వెంటనే వాటిని నిర్మించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు శ్రీ బి. కృష్ణమోహన రెడ్డి గారు జూరాల గేట్ల మరమ్మత్తు

విషయం అలాగే పునరావాస కేంద్రాల వసతుల గురించి ప్రస్తావించారు. వాటిని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ రేగా కాంతారావు:- పినపాక నియోజకవర్గం గిరిజన ప్రాంతం అయినప్పటికీ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇప్పుడిప్పుడే పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. భద్రాద్రి పుణ్యక్షేత్రానికి వస్తున్న భక్తులతోపాటు, ఐటిసి, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, భద్రాద్రి పవర్ ప్లాంట్‌కు వచ్చేటువంటి వాహనాలతో ఆ రోడ్డు చాలా రద్దీగా ఉంటుంది. భద్రాచలం నుండి వచ్చేటువంటి ఎన్.హెచ్.30 నుండి ఎన్.హెచ్.163కు మధ్యలో ఉన్నటువంటి 150 కిలోమీటర్ల రహదారిని ఫోర్‌లేన్‌గా అభివృద్ధి చేసినట్లయితే అక్కడ జరుగుతున్నటువంటి అనేక ప్రమాదాలని తప్పించుకొని వందల, వేలమంది అభాగ్యుల ప్రాణాలు కాపాడుకొనే అవకాశం కలుగుతుంది. కాబట్టి, ఈ 150 కిలోమీటర్ల రహదారిని ఫోర్‌లేన్‌గా అభివృద్ధి చేయాలని మీద్వారా రోడ్లు, భవనాల శాఖా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రేగా కాంతారావు గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

11.30 ఉ. **శ్రీ దాసరి మనోహర్ రెడ్డి**:- ఎస్సారెస్పి మరియు కాకతీయ కెనాల్ ద్వారా మా నియోజకవర్గానికి రెండు డిస్ట్రిబ్యూటరీలు డి-83 మరియు డి-86 ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందవలసిన అవసరం ఉంది. కాని ప్రస్తుతం అత్యంత ముఖ్యమైన దశలో ఉన్న వరి మరియు ఇతర పంటలకు నీరు అందడం లేదు. చెరువుల్లోకి కూడా నీళ్లు రావడం లేదు. దయచేసి తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని మరియు గౌరవ ముఖ్యమంత్రిగారిని వేడుకుంటున్నాను. మా నియోజకవర్గ చివరి భూముల దాకా సాగునీరు అందించి, రైతులు పంటలు నష్టపోకుండా కాపాడాలని తమరి ద్వారా నేను కోరుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు శ్రీ దాసరి మనోహర్‌రెడ్డిగారు వారి నియోజకవర్గంలో ఎస్సారెస్పి చివరి గ్రామాలకు సాగు నీరు అందడం లేదని చెప్పారు. నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎమ్. రఘునందన్ రావు:- ముఖ్యమంత్రిగారి స్వంత జిల్లా సిద్దిపేటలో దుబ్బాక నియోజక వర్గం నుండి నేను ప్రాతినిధ్యం వహిస్తున్నాను. మా జిల్లాలో సిద్దిపేట మరియు గజ్వేల్ నియోజక వర్గంలో ఉన్నటువంటి రోడ్లు చాలా అందంగా, సుందరంగా, ఎటువంటి గుంతలు లేకుండా బాగా తీర్చిదిద్దబడినాయి. మా నియోజకవర్గంలో ప్రస్తుతం రెండు సంవత్సరాల నుండి మల్లన్నసాగర్‌కి సంబంధించి భారీ వాహనాలు తిరుగుతున్నాయి. పది టన్నుల కెపాసిటీతో ఉన్న లారీలు తిరగవలసిన రోడ్లమీద 70 నుండి 100 టన్నుల కెపాసిటీ ఉన్న లారీలు మల్లన్నసాగర్ ప్రాజెక్టుకి సంబంధించిన పనులు మీద తిరుగుతున్నాయి. రెండు సంవత్సరాలుగా దుబ్బాక నియోజక వర్గంలో ఉన్నటువంటి దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, దౌలతాబాద్, రాయపోలులో ఉన్నటువంటి తారురోడ్లు పూర్తిగా కనపడకుండా పోవడమే కాదు, మట్టి రోడ్ల కంటే అధ్వాన్నంగా తయారైనాయి. ఏ వాహనం కూడా రెండవ గేర్ దాటి మూడవ గేర్‌లో పోలేనటువంటి దుస్థితిలో రోడ్లు ఉన్నాయి. కాబట్టి వేల కోట్ల రూపాయల ఖర్చుతో పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల వద్ద నుండి సిఎస్ఆర్ నిధులు ఇప్పించి, మా దుబ్బాక నియోజకవర్గంలో రోడ్ల కెపాసిటీని 50 టన్నుల కెపాసిటీతో లారీలు తిరిగే విధంగా మార్చాలని తమరి ద్వారా నేను గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వేల కోట్ల రూపాయల ఖర్చుతో పనులు చేస్తున్న కంపెనీలు మా నియోజకవర్గంలో సిఎస్ఆర్ నిధులు ఖర్చుచేయకపోవడం అనేది బాధాకరం. సంబంధిత రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు ఈ విషయంలో కలుగజేసుకుని, కాంట్రాక్టర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేసి, సిఎస్ఆర్ నిధులు ఇప్పించాలని కోరుతున్నాను. అలాగే మా జిల్లాకు రూ. 700కోట్ల నిధులు ఎస్‌డిఎఫ్ క్రింద ఉన్నాయి. అందులో సుమారు రూ.430 కోట్లు గజ్వేల్ నియోజకవర్గంలో వెయ్యి పనులు జరుగుతున్నాయి. రూ.230 కోట్ల నిధులతో సిద్దిపేట

నియోజకవర్గంలో దాదాపు 300 పనులు జరుగుతున్నాయి. కాని మా దుబ్బాకకి కేవలం పది కోట్ల రూపాయలు మాత్రమే ఎస్‌డిఎఫ్ నిధులు ఇవ్వడం జరిగింది. ఆ మొత్తాన్ని కూడా పెంచవలసిందిగా మా జిల్లా మంత్రిగారికి, రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు రఘునందన్ రావు గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

శ్రీ ఆత్రం సక్కు:- ఏజెన్సీ ప్రాంతంలో జీ.ఓ. నెం. 3 అనేది ఆదివాసులకు సంజీవని లాంటిది. అలాంటి జీ.ఓ.ని సుప్రీం కోర్టు కొట్టివేయడం ద్వారా ఆదివాసి ప్రాంతంలో నిరుద్యోగులు తీవ్ర నిరాశా, నిస్పృహలకు గురవుతున్నారు. అయినప్పటికీ, ఆదివాసి చట్టాల పట్ల గౌరవం ఉన్న మన గౌరవ ముఖ్యమంత్రిగారు రెవ్యూ పిటిషన్ వేసినప్పటికీ, రెవ్యూ చేయడానికి ఆలస్యం జరుగుతున్న ఈ తరుణంలో ఉపాధ్యాయుల నియామకాలు, అదే విధంగా ప్రమోషన్ల విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కాబట్టి తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను ప్రార్థించేది, ఏమిటంటే ఈ జీ.ఓ. నెం. 3కి చట్టబద్ధత కల్పించుట కొరకు శాసనసభలో తీర్మానం చేసి, ఆదివాసీ నిరుద్యోగులను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. వారికి తగిన సమాధానం ఇవ్వబడుతుంది.

శ్రీ ఎన్. దివాకర్ రావు:- ఇది ఆరోగ్యశాఖ మంత్రిగారికి చెందిన అంశం. మా మంచిర్యాల నియోజకవర్గం మరియు జిల్లా కేంద్రం. ఇక్కడ నాలుగైదు నియోజక వర్గాలకు చెందిన ప్రజలు నివాసం ఉంటున్నారు. మా మంచిర్యాల, హైదరాబాద్‌కి 250 కి.మీ., సిర్పూర్, ఆసిఫాబాద్ ప్రాంతాలు హైదరాబాద్‌కి 400 కి.మీ.కి పైబడి ఉంటుంది. అక్కడ ఒక మెడికల్ కాలేజీ కావాలని చిరకాలంగా ప్రజలు కోరుకుంటున్నారు. మంచిర్యాలలో దాదాపు 300 మంది డాక్టర్లు ఉన్నారు. 50 నర్సింగ్ హోంలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలోనే ఒక 300 మంది అడ్వకేట్లు కూడా అక్కడికి రావడం జరిగింది. అలాగే మా దగ్గర అధికంగా సింగరేణి కార్మికులు శ్రీరాంపూర్‌లో ఉన్నారు. కాబట్టి ప్రభుత్వపరంగా లేదా సింగరేణి పరంగా ఒక మెడికల్ కాలేజిని మా మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేయాలని తమరి ద్వారా గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిగారిని, వారి ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి, పరిష్కరించి, త్వరగా మెడికల్ కాలేజీని మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- గౌరవ సభ్యులు శ్రీ దివాకర్‌రావు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. దానిని సంబంధిత మంత్రివర్యులు మరియు శాఖకు తెలియజేస్తాము.

శ్రీమతి అజ్మీరా రేఖ:- నా నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉంటుంది. జన్నారం మంచిర్యాల జిల్లా క్రిందకు వస్తుంది. అక్కడ చెరువు గత ప్రభుత్వాల హయాంలో కబ్జాకి గురవడం జరిగింది. దాని సర్వే నెంబరు 4. అక్కడ రైతులకు చాలా అన్యాయం జరుగుతున్నది. అక్కడ భూములకు ప్లాటింగ్ కూడా చేస్తున్నారు. తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరుకునేది ఏమిటంటే ఆ చెరువుని కబ్జా చెర నుండి విడిపించాలి. అలాగే అన్ని మండలాల్లో డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణం జరుగుతున్నది. కాని మా జన్నారంలో ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేస్తున్నారు. అక్కడ భూమి లేక, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కూడా కావడం లేదు. కాబట్టి తమరి ద్వారా మా మండలానికి న్యాయం చేయాలని నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- గౌరవ సభ్యురాలు శ్రీమతి రేఖా నాయక్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రివర్యులకు తెలియజేసి, తగు చర్య తీసుకుంటాము.

శ్రీ ఎస్. రాజేందర్‌రెడ్డి:- నారాయణపేట జిల్లాగా మార్చి ఇప్పటికి రెండు సంవత్సరాలు అవుతున్నది. రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారిని నేను కోరుకునేది ఏమిటంటే మా దగ్గర ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి ఇంతవరకు

ఫౌండేషన్ కూడా వేయలేదు. అది కలెక్టర్ ఆఫీసు కావచ్చు, ఎస్.పి. ఆఫీసు కావచ్చు. గత సమావేశాలలో కూడా నేను ఈ విషయాన్ని గురించి ప్రస్తావించడం జరిగింది. నోట్ చేసుకుంటున్నారు కాని, ఎందుకు అమలు కావడం లేదో తెలియడం లేదు. అలాగే జిల్లాలో ఉన్న పోస్టులు కూడా ఖాళీగా ఉంటున్నాయి. ఇన్‌చార్జిలుగా నియమింపబడిన అధికారులు మహబూబ్‌నగర్ నుండి నారాయణపేటకు వచ్చి, పని చేసుకుని వెళ్లిపోతున్నారు. దాని వలన మాకు చాలా ఇబ్బందిగా ఉంది. కాబట్టి ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని, ఈ బడ్జెట్‌లో కార్యాలయాల నిర్మాణం చేపట్టాలని, అలాగే ఆర్థిక శాఖనుండి క్లియరెన్సు తీసుకుని, పోస్టులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ దుర్గం చిన్నయ్య:- మా బెల్లంపల్లి నియెజకవర్గంలో ఒక మున్సిపాలిటీ, ఏడు మండలాలు ఉన్నాయి. అవి పూర్తిగా మారుమూల ప్రాంతాలు. అందులో వేములపల్లి మొత్తం ప్రాణహిత ప్రాంతంలో ఉంటుంది. మహారాష్ట్రకి సమీపంలో ఉంటుంది. అయితే ఏ ఒక్క మండలంలో కూడా జూనియర్ కాలేజీ లేదు. ఏడు మండలాలకు గాను, ఒక్కటే మండలంలో జూనియర్ కళాశాల ఉంది. మిగతా ఆరు మండలాలకు జూనియర్ కాలేజీలు లేవు. దాని వలన ఆ ప్రాంతంలో ఉండేటటువంటి గిరిజనులు, గంగ పుత్రులుగాని, గొల్లకురుమల పిల్లలు మొత్తం 1300 మంది వరకు ఉంటారు. వారు పదవ తరగతి పాసవుతున్నారు. కాని ఇంటర్మీడియట్ వరకు వచ్చేసరికి నియోజకవర్గంలో జూనియర్ కాలేజీ లేకపోవడం వలన, చదువుని కొనసాగించలేకపోతున్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టినప్పటికీ వాటిలో 100, 120 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఆ మండలాల్లో ఉండే ఆడపిల్లలు డ్రాప్ ఔట్ అవుతున్నారు. ఇంటర్మీడియట్ చదువు కొరకు వారు టౌన్‌కి రాలేకపోతున్నారు. ప్రతి మండలంలో ఆడపిల్లలు మధ్యలో చదువు ఆపివేస్తున్నారు. గతంలో కూడా నేను ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. కాబట్టి తమరు స్వయంగా చొరవ తీసుకుని, గౌరవ ముఖ్య మంత్రిగారితో మాట్లాడి నా నియోజకవర్గంలో జూనియర్ కాలేజీలు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని తమరి ద్వారా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- గౌరవసభ్యులు శ్రీ దుర్గం చిన్నయ్యగారు చెప్పిన జూనియర్ కాలేజీల ఏర్పాటు అంశాన్ని నోట్ చేసుకున్నాను.

11.40 ఉ. **శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి**:- అధ్యక్షా, తెలంగాణ వ్యాప్తంగా వాగుల మీద చెక్ డ్యాములను నిర్మించాలనే ఒక మంచి ఆలోచన చేసి, చెక్‌డ్యాములకు అనుమతులు ఇచ్చి, టెండర్లు పిలిపించడం ద్వారా చాలా వరకు పనులు పూర్తి అయ్యాయి. నా నియోజకవర్గంలో ఊకచెట్టువాగు, కందూరు వాగు అనే రెండు పెద్ద వాగులు ఉన్నాయి. గతంలో కొన్ని వాగులు పూర్తి అయ్యాయి. అందులో ఐదు చెక్‌డ్యాముల పనులు పూర్తి అయిపోయి రెండు కిలోమీటర్ల వరకు నీళ్లు ఆగి ఉండడం వలన రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. గతసారి కొన్ని వాగులు మిస్ అయిపోయాయి. కోయల్‌సాగర్ నుండి రామన్‌పాడు పోయేది 36 కిలోమీటర్ల ఊకచెట్టువాగు, అదేవిధంగా నిర్జాలపూర్ నుండి సరళాసాగర్ పోయే కందూరు వాగు అదేవిధంగా, రామన్‌పాడు నుండి డౌన్‌సిమ్‌లో అజ్జిగోలు, పామాపురం వరకు ఒక వాగు ఉంది. మొదటి దశలో మిగిలిపోయిన చెక్‌డ్యాములన్నీ రెండవ దశలో చేపడతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మొదటి దశలో చేపట్టని చెక్‌డ్యాములన్నీ రెండవ దశలో చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలను జారీ చేసి రెండవ దశకి కూడా టెండర్లు పిలవాలని అందులో భాగంగా నా నియోజకవర్గంలోని మిగిలిపోయిన చెక్‌డ్యాములను కూడా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి గారు చెప్పిన ఊకచెట్టువాగు, కందూరు వాగుల మీద మిగిలిన చెక్‌డ్యాములకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. శాసనసభ్యులు

చెప్పినట్లు అక్కడ మొదటి దశలో చెక్‌డ్యాములన్నీ పూర్తి చేయడం ద్వారా వాటి ఫలాలు కూడా ప్రజలకు అందాయి. చెక్‌డ్యాము నిండి మత్తడి తొక్కుతుంటే శాసనసభ్యులు అందులో దూకి ఈత కొట్టిన దృశ్యాన్ని వార్తా పత్రికలో కూడా చూశాను. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మిగతా ప్రతిపాదనలు కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయిస్తాము.

శ్రీ గువ్వల బాలరాజు:- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని ఉప్పునూతల, వంగూరు అనే రెండు మండలాల మధ్యలో దుందుభి వాగు ఉంటుంది. దుందుభి వాగు వద్ద ఉన్న కాజ్‌వే డ్యామేజి అయ్యింది. అక్కడ హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లైతే ఆ రెండు మండలాల ప్రజానీకానికి మేలు జరుగుతుంది. ఇప్పటికే, 60 నుండి 70 మంది అక్కడ జారి పడి కాళ్లు, చేతులు విరగడం జరిగింది. దయచేసి ఈ అంశంపై ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించి, ప్రత్యేకంగా హైలెవెల్ బ్రిడ్జిని వెంటనే మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు గువ్వల బాలరాజుగారు తమ నియోజకవర్గంలోని దుందుభి వాగుపై ఉన్న కాజ్‌వేపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది. నోట్ చేసుకున్నాను. పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ చిరుమర్తి లింగయ్య:- అధ్యక్షా, ఐటిపాముల నుండి లిఫ్ట్ కావాలని గతంలో ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ మధ్య కాలంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరు సంవత్సరాల నుండి రైతాంగానికి సంబంధించిన ఇరిగేషన్ విషయంలో గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా గొప్ప మనసుతో కాళేశ్వరం మొదలు పెట్టి, మా నియోజకవర్గంలో చేపట్టిన లిఫ్ట్‌ల విషయంలో వందలాది, లక్షలాది మంది రైతులు వచ్చి అభినందన సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిగారికి స్వాగతం పలికారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఐటిపాముల లిఫ్ట్ నుండి ఆరు నుండి ఏడు గ్రామాలు ఉన్నాయి. ఆ ప్రాంతాల్లో వ్యవసాయ రంగం మీద ఆధారపడిన కుటుంబాలు చాలా ఉన్నాయి. ప్రత్యేకంగా నిమ్మతోటను విపరీతంగా కడపర్తి గ్రామం గానీ దాండవాయిగూడెం, పెద్దకొండారం, బొల్లాల, నోముల, నెల్లిబండ, గొల్లగూడెం, చెరువన్నారం, చెన్నంపల్లి వివిధ గ్రామాల్లో దాదాపు పది వేల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం ఈ లిఫ్ట్ ద్వారా జరుగుతుంది. గౌరవ మంత్రివర్యులు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి, ఈ ప్రాజెక్టు ఇప్పించి, మా రైతాంగాన్ని ఆదుకుంటారని కోరుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, సభ్యులు చిరుమర్తి లింగయ్య గారు ప్రస్థావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ కాలె యాదయ్య:- అధ్యక్షా, చేవెళ్ల నియోజక వర్గంలోని హిమాయత్‌నగర్ నుండి వికారాబాద్ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు తంగేడ్‌పల్లి దాదాపు పూర్తి అయ్యింది. ఎనిమిది నుండి తొమ్మిది బ్రిడ్జిల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. దాని వలన ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రమాదాలు జరిగి ఒకరిద్దరు చనిపోవడం కూడా జరిగింది. దయచేసి ఆ రోడ్డును పూర్తి చేయాలని కోరుతున్నాను. నా సొంత మండలమైన నవాబ్‌పేట్ మండలంలో ఎక్మామిడి మైతాబ్‌ఖాన్‌గూడ రోడ్డు చాలా అధ్వాన్నంగా ఉంది. ఆ రోడ్డును కూడా మంత్రిగారు మంజూరు చేశారని అన్నారు. వీలైనంత త్వరగా ఆ బ్రిడ్జిని కూడా పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు కాలె యాదయ్యగారి నియోజకవర్గంలోని చిలుకూరు రోడ్డుకు సంబంధించి ఎనిమిది బ్రిడ్జిలు నిర్మించాలని అన్నారు. ఈ అంశం పరిశీలించబడుతుంది. నవాబ్‌పేట నుండి మైతాబ్‌ఖాన్‌గూడ రోడ్డు విషయం కూడా ప్రస్థావించారు. ఆ పనులు కూడా తొందరలోనే చేయిస్తామని వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అధ్యక్షా, ఇది ఇరిగేషన్ మంత్రి గారికి సంబంధించిన అంశం. నా నియోజకవర్గంలోని మంథని ముత్తారం మండలంలో 2టిఎంసి నీటి సామర్థ్యం గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉంటుంది. మంథని ముత్తారం మండలానికి సంబంధించిన దాదాపు వెయ్యి ఎకరాల వరకు

పొట్టకొచ్చి సాగునీరు అందక రైతు సోదరులు ఇబ్బంది పడుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లిలో నీళ్లు ఉన్నాయి. కాబట్టి, ఆ నీటిని వెంటనే విడుదల చేసి రైతులను కాపాడాలని కోరుతున్నాను. అదేవిధంగా ఎస్సారెస్పీ టేలెండ్ ప్రాంతానికి సంబంధించి సహచర గౌరవ శాసనసభ్యులు మనోహర్‌రెడ్డిగారు చెప్పినట్టు, 2 డి-83, డి-86కి సంబంధించిన రైతాంగ సోదరులు కూడా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీధర్‌బాబుగారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాము. ఈ ప్రభుత్వమే రైతు ప్రభుత్వం. కాబట్టి, తప్పకుండా రైతుకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తాము. అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తాము.

శ్రీ జి. జైపాల్ యాదవ్:- అధ్యక్షా, నేను ఆర్ అండ్ బి శాఖా మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న అడుగుతున్నాను. నా నియోజకవర్గంలో నాగార్జునసాగర్ నుండి షాద్‌నగర్ వరకు సుమారు రూ.65కోట్లతో డబుల్ రోడ్డు పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ మధ్యలో వయా అమన్‌గల్ మండల హెడ్ క్వార్టర్ ఉంది. తలకొండపల్లి మండల హెడ్‌క్వార్టర్స్ ఉన్నాయి. అక్కడ రోడ్డు చాలా ఇరుకుగా ఉండడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ అంశానికి సంబంధించిన ప్రతిపాదన గౌరవ మంత్రిగారికి కూడా ఇవ్వడం జరిగింది. దీనిని సానుభూతితో పరిశీలించి తక్కువ బడ్జెట్‌తో ఆ రెండు మండల కేంద్రాల్లో రోడ్డు వైడనింగ్ జరుగుతుంది. నా సొంత గ్రామం కడ్తాల్ మండలం నుండి తడుకోడుపల్లి మండలం మధ్యలో ఉంది. అక్కడ పది సంవత్సరాల క్రితం రోడు నిర్మాణం జరిగింది. కానీ ఆ రోడ్డు రెన్యువల్ పనులు జరగకపోవడం వలన చాలా గుంతలు ఏర్పడ్డాయి. శాసనసభ్యుడు నివసించే ప్రాంతానికే రోడ్డు పనులు పూర్తి చేసుకోలేకపోతున్నారని ప్రతి ఒక్కరూ విమర్శించడం జరుగుతున్నది. ఈ విషయాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నాను.

మూడవ అంశం కల్వకుర్తి నుండి రఘుపతిపేట మండలం వరకు సిఆర్‌ఎఫ్ నిధుల నుండి డబుల్ రోడ్డు పూర్తి అయ్యింది. తెల్కపల్లి మండలం మరియు కల్వకుర్తి మండలం మధ్య దుందుభి నది ఉంది. ఇటీవలె ఎమ్మెల్సీ అభ్యర్థిగా వాణీదేవి గారు రఘుపతిపేట గ్రామం నుండి పోటీ చేశారు. అవతల గౌడాడం గ్రామంలో గోరేటి వెంకన్న నివశిస్తారు. దుందుభి నది పైన బ్రిడ్జి లేకపోవడం వలన బస్సులు అందులో పడిపోయాయి. ఆ బ్రిడ్జికి సంబంధించిన ప్రతిపాదనను పూర్తి స్థాయిలో పరిశీలించి ఆమోదం తెలపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు జైపాల్ యాదవ్‌గారి నియోజకవర్గంలోని రోడ్ల విషయం ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను.

శ్రీ రాథోడ్ బాపూరావు:- అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లా అడువుల జిల్లా, ఆదివాసుల జిల్లా అని పేరు ప్రఖ్యాతులు గాంచింది. ఇప్పటికే ఆదివాసుల గూడేలకు రోడ్లు లేని గ్రామాలు చాలా ఉన్నాయి. అందులో ప్రజారత్తుల మండలంలో డెల్టా, మానుగాపూర్, ఇంద్రానగర్, కొమల్దా, గిరిజయ్య అనే గ్రామాలు ఉన్నాయి. తలమర మండలంలో రత్నాపూర్ అనే గ్రామం గుట్ట మీద ఉంటుంది. గుర్‌గర్‌వడి గ్రామానికి ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేదు. దయచేసి మంత్రి గారు ఈ విషయాలపై దృష్టిసారించాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రాథోడ్ బాపూరావు గారి నియోజకవర్గంలోని రోడ్ల అంశాన్ని ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను.

11.50 ఉ. **శ్రీ పోడెం వీరయ్య**:- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని భద్రాచలంలో 2014వ సంవత్సరంలో గోదావరి మీద మంజూరైన బ్రిడ్జ్ ఇప్పటివరకు అదే స్థితిలోనే ఉంది. ఎప్పటివరకు పూర్తి చేస్తారని తమరిద్వారా గౌరవ ఆర్‌అండ్ బి శాఖామంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటికీ దాదాపుగా 7 సంవత్సరములు అవుతున్నది. అయినా కూడా ఆ పని అదే విధంగా ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంటున్నది. తక్షణమే ఆ బ్రిడ్జ్‌ను పూర్తి చేసి అక్కడ ఉన్న

ప్రజానికానికి త్వరలోనే అందించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని ఆర్ అండ్ బి మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు పోడెం వీరయ్యగారు ప్రస్తావించిన గోదావరి మీద బ్రిడ్జ్‌ను నేషనల్ హైవే వారికి సంబంధించిన పని జరుగుతున్నది. పనులు వేగవంతం చేయడానికి వారిని మేము పర్సూ చేస్తాము.

శ్రీ సుంకె రవిశంకర్:- మా నియోజకవర్గం 2014వ సంవత్సరం కంటే ముందు మెట్ట ప్రాంతం ఎడారిలాగా ఉండేది. గౌరవ ముఖ్యమంత్రిగారి అపర భగీరథ ప్రయత్నం వల్ల మా నియోజకవర్గమంతా సస్యశ్యామలంగా మారింది. నారాయణ్‌పూర్‌లో పాత పనులు మిగిలి ఉన్నాయి. కుడి, ఎడమ కాలువలు పెండింగులో ఉన్నాయి. పోతారం రిజర్వాయర్‌కు సంబంధించి ఎల్ఎమ్‌సి, ఆర్ఎమ్‌సి పనులు కూడా పెండింగులో ఉన్నది. గతంలో పని చేసిన కాంట్రాక్టర్ చేతులెత్తేసి వెళ్లిపోయాడు. కొత్త టెండర్‌ను పిలిచి ఆ పనులు పూర్తి చేస్తే చొప్పదండి నియోజకవర్గం మరొక కోనసీమగా తలపించే అవకాశం ఉన్నది. దయచేసి మా ప్రాంతంలో పెండింగులో ఉన్న పనులన్నింటిని పూర్తి చేయవల్సిందింగా ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మల్యాల మండంలో వరదకాలువకు ఎగువ, దిగువ ప్రాంతాలలో నీళ్లతో చెరువులు నిండకుండా ఉన్నది. దానికి లిఫ్టులు మంజూరు చేయాల్సిందింగా కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు సుంకె రవిశంకర్‌గారు కోరిన విధంగా పోతారం, నారాయణపురం రెండు రిజర్వాయర్ల పనులు నెమ్మదిగా నడుస్తున్నాయి. పనులు వేగవంతం చేసి తన నియోజకవర్గ రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని కోరారు, ఆ అంశాన్ని నోట్ చేసుకున్నాము. అధికారులకు తగిన ఆదేశాలు ఇస్తాము.

డా.వి.ఎమ్.అబ్రహాం:- అధ్యక్షా, నేను ఆరోగ్యశాఖ మంత్రిగారికి సంబంధించిన ప్రశ్నను అడగబోతున్నాను. It is very very important question. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆలంపూర్ నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ బార్డర్‌లో ఉన్నది. గతంలో సమైక్య రాష్ట్రంలో కర్నూలు ఆసుపత్రిపైన ఈ ప్రాంతాలు ఆధారపడి ఉండేవి. ఏదైనా ప్రమాదాలు జరిగినా, సూపర్‌స్పెషాలిటీకి సంబంధించి, డెలివరికీ సంబంధించిన కేసులన్నీ కర్నూలు ఆసుపత్రికే వెళుతాయి. ఎందుకంటే, It is very near. అక్కడికి వెళితే ఇవి ఆరోగ్యశ్రీ క్రింద అమలు చేయడంలేదు. They have to pay money. It is very difficult as most of the people are very poor. They can not afford. So, 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని ఇదివరకే కృష్ణా పుష్కరాలకు వచ్చినప్పుడు, ఎలక్షన్ క్యాంపెయిన్‌లో కూడా హామీ ఇవ్వడం జరిగింది. దానిని పూర్తి చేయాలని మీ ద్వారా ఆరోగ్య శాఖ మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని వేడుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్:- గౌరవ శాసనసభ్యులు అబ్రహాంగారు చెప్పిన మాట వాస్తవం. ఇది పరిశీలనలో ఉన్నది. ముఖ్యమంత్రిగారి దృష్టిలో కూడా ఉన్నది. ఆ ప్రాంతాలు ఆంధ్రా బార్డర్ దగ్గరగా ఉన్నందున కర్నూలుకు వెళ్లడం జరుగుతున్నది. కర్నూలులో కూడా తెలంగాణ రాష్ట్రప్రజలను అడ్మిట్ చేసుకోవడంలో అభ్యంతరం తెలుపుతున్నారు. వాటికి సంబంధించి పూర్తి వివరాలు ఉన్నాయి. ఈ సమస్య ప్రభుత్వ దృష్టిలో ఉన్నది. త్వరలోనే ముఖ్యమంత్రిగారు తగిన నిర్ణయం తీసుకుంటారు.

JANAB AHMED BIN (جناب احمد بن عبداللہ بلعلہ) ABDULLAH BALALA: اسپیکر صاحب!...... میں آپ کے توسط سے حکومت کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ ڈائلاسیس سنٹرس (Dialysis Centres) جو کارکرد ہیں وہ مریضوں کو ڈائلاسیس کررہے ہیں بیشتر مقامات پر ان Dialysis Centres پر آروگیہ شری سے مریضوں کو حکومت کی جانب سے دی جانے والی رقم کی عدم ادائیگی کی وجہ مذکورہ سنٹرس پر ڈائلاسیس کرنے سے

گریز کیا جارہا ہے۔اس سے مریضوں کو کافی تکالیف جھیلنا پڑرہا ہے، گردے خراب ہونے کے بعد ڈائلاسیس سنٹرس میں علاج کرارہے ہیں، آپ کے ذریعہ حکومت سے گزارش ہے کہ میرے حلقہ میں Night Renal نام کا ایک Dialysis Centre چل رہا ہے' اسی طرح کے کئی ڈائلاسیس سنٹرس ہیں' یہاں پرعوام کومفت میں ڈائلاسیس کیا جارہا ہے' مگر مریضوں کو آروگیہ شری کی سہولت سے محروم ہونا پڑرہا ہے۔میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ آروگیہ شری ٹرسٹ کوواجب الاداء رقم فوری جاری کرے۔

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు బలాల గారు డయాలసిస్‌కు సంబంధించి ఆరోగ్యశ్రీలో ఉత్పన్నమతున్న సమస్యను లేవనెత్తారు, నోట్ చేసుకున్నాను.

శ్రీ బేతి సుభాష్ రెడ్డి:- అధ్యక్షా, చర్లపల్లిలోని ఫ్లైఓవర్ పనులు పది సంవత్సరాల నుంచి నడుస్తున్నాయి. ఇప్పటికీ కూడా పూర్తికాలేదు. అక్కడికి వెళ్లాలంటే దాదాపు ఆరు, ఏడు కిలోమీటర్లు తిరిగివెళ్లాల్సి వస్తున్నది. త్వరలో ఆ ఫ్లైఓవర్‌ను పూర్తి చేయాలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉప్పల్ కారిడార్ పనులు కూడా చాలా ఆలస్యం అవుతున్నది. వరంగల్ ప్రాంతానికి వెళ్లే ప్రజలకు చాలా ఇబ్బందవుతున్నది. దానిని కూడా త్వరలో పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు బేతి సుభాష్‌రెడ్డిగారు తన నియోజకవర్గంలో ఉన్న చర్లపల్లి బ్రిడ్జ్ మరియు ఉప్పల్ కారిడార్ విషయాలను ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను.

శ్రీ చిట్టెం రామ్మోహన్‌రెడ్డి:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో భీమా ప్రాజెక్టు నడుస్తున్నది. కేసీఆర్‌గారి దయవల్ల దాదాపు లక్షా ఇరవైవేల ఎకరాలు పంట పండించుకుంటున్నారు. దాని కింద రీహ్యాబిలిటేషన్ సెంటర్లకు డబ్బు సగమే ఇచ్చారు. ఇంకా పూర్తి కాలేదు. దానిలో భాగంగా నేరేడుగొం, భోద్‌పూర్ గ్రామాలకు సంబంధించిన అసలైన నిర్వాసితులకు ఇంతవరకు పరిహారం అందలేదు కాబట్టి మీ ద్వారా ఇరిగేషన్ శాఖ మంత్రిగారికి మా విన్నపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రామ్మోహన్‌రెడ్డిగారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

MR. SPEAKER:- Now, Zero Hour is over. Any Petitions?

(No Hon'ble Member responded.)

No Petitions from the Hon'ble Members. Now, Tea Break for fifteen minutes.

(The House then adjourned at 11.56 A.M. for tea break)

12.40 మ. (The House re-assembled at 12.40 p.m.)

(Hon'ble DeputySpeaker in the Chair)

HON'BLE DEPUTY SPEAKER:- Now, general discussion on Annual Financial Statement (Budget) for 2021-2022.

SRI MOHD. MOAZAM KHAN (BAHADURPURA):- Hon'ble Dy.Speaker sahab, I take this opportunity to speak on the State Budget for 2021-2022. I would like to congratulate the Finance Minister, Janab Harish Rao Sahab for presenting the 2021-2022 Budget with a record outlay of Rs.2,30,826 crores. This represents a big jump in the Budget Estimates of Rs.1,82,914 crores and the Revised Estimates of Rs.1,66,729 crores for the current financial year. Sir, while providing the allocations very liberally for the flagship schemes of the TRS Government, the Finance Minister Sahab has also been quite liberal in expecting huge receipts from non-tax revenues and a three-fold increase in the Grants-in-Aid from the Central Government. I would like to compliment the Hon'ble Chief Minister Janab K. Chandrasekhar Rao sahab as also the Finance Minister Sahab for the relatively better performance of Telangana both in State Finances and economic growth despite the negative impact of Corona epidemic all over the country for almost first half of the current financial year.

The Finance Minister has said that the Gross State Domestic Product is estimated to grow by 1.3 percent in the current year as against the negative growth of minus 3.8 percent for the GDP in the country. Though, there was a huge shortfall in the tax and non-tax revenues of the State in 2020-2021, due to Covid impact, the State has managed to achieve almost 88 percent of the budgeted expenditure as per the Revised Estimates. This means that the state had to curtail the budgeted expenditure by only 12 percent. However, the shortfall has been mainly in the capital expenditure, which has been put at Rs.10,561.00 crores in the Revised Estimates as against the Budget Estimate of Rs.22,061.00 crores. I would like to talk only about the allocations for some crucial departments, which have a bearing on the developmental works and quality of life in the State Capital of Hyderabad and Secunderabad.

Sir, the Finance Minister Sahab has pointed out the works taken up in the GHMC area after the formation of Telangana state. However, I would like to point out that the GHMC had borrowed loans and raised municipal bonds amounting to hundreds of crores to finance the capital expenditure in the last five years. The GHMC has borrowed Rs.1300.00 crores for CRMP and SRDP works and it is paying Rs.170.00 crores per annum towards interest. Will the Finance Minister tell us about the contribution of the State Government to the outlay of Rs.2000.00 crores incurred by the GHMC for the construction of 16 flyovers, under passes and ROBs and 300 kms of roads and 29 link roads in the last few years? I understand that the GHMC had submitted proposals to the State Government for providing budgetary support of Rs.2300.00 crores for CRMP, construction of two bedroom houses, modernization of naalas and storm water drains, Harita Haram programme besides other developmental works like the Charminar Pedestrianisation.

صاحب !...... چار مینار پیدل راہرو پراجکٹ کے تعلق سے میں کہنا چاہتا ہوں کہ ہم بچپن سے یہ سن رہے ہیں کہ پیدل راہرو پراجکٹ کا کام ہونے والا ہے اور چار مینار خوبصورت بننے والا ہے' اب جبکہ میں 2004ء سے ایم. ایل. اے بنا ہوا ہوں' اُس تاریخ سے لیکر آج تک ایک ہی بات سننے میں آرہی ہے کہ چار مینار اور آس پاس کے علاقوں کو خوبصورت بنایا جائے گا! مگر کوئی کام نہیں ہورہا ہے۔ اب اگلے مہینہ میں رمضان المبارک کا مہینہ آرہا ہے، رمضان سے ایک مہینہ پہلے چار مینار کو ماڈرنائز کرنے اور اس کے پیدل راہرو پراجکٹ کو خوبصورت بنانے کے لئے اگر کوئی ظلم و زیادتی ہوتی ہے تو وہ خاص طور پر ہاکرس پر ہوتی ہے، تو میں' آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ چار مینار پیدل راہرو پراجکٹ کا کام کروائیے۔

جناب کے. ٹی. راماراؤ صاحب ایک میٹنگ میں بیٹھے ہوئے تھے' ہمارے اکبرالدین اویسی صاحب بھی تھے، جب وہ یہ کہے تھے کہ معظم جاہی مارکٹ تا چار مینار ہم ایک ٹرامپ ڈالیں گے اور چار مینار کو ایک خوبصورت بنایا جائے گا!'' وہ کام کب ہونے والا ہے؟۔

The plea of the GHMC for providing grants towards these works as well as its request to the Government for providing property tax on state-owned properties and profession tax compensation have also been ignored. Only Rs.7.5 crores is provided to GHMC for property tax and Rs.10.00 crores for profession tax compensation and budgetary support for the major works is nil. Sir, after almost two decades, the twin cities had witnessed torrential rains and several localities and colonies in the GHMC area were flooded, causing loss of property and assets. The Government had disbursed cash assistance to almost 6.8 lakh affected persons

in the twin cities but there are many more applicants, who made their claims online but they are left in the lurch as the GHMC has not received funds from the Government. Now, the monsoon will begin in just three months and the Government must take up works on war footing not only for desilting of naalas but also for strengthening the bunds of the lakes and kuntas in the GHMC area. HMDA has also been given a raw deal of Rs.472.00 crores as loan for repayment of the HMDA loan from Outer Ring Road and a token amount of Rs.10.00 lakhs for other developmental works. Quli Qutub Shah Urban Development Authority has been provided an allocation of Rs. 15.26 crores, which is sufficient for payment of salaries to its staff and for establishment expenses. I compliment the Chief Minister sahab for sanctioning a new project for augmenting the Krishna Drinking Water supply to the twin cities from Sunkesula Barrage near Nagarjunasagar at a project cost of Rs.1,450.00 crores and for providing budgetary allocation of Rs.725.00 crores for this project. The HMWS&SB is being provided loans of Rs.2,132.00 crores for the Sunkesula scheme and other capital expenditure, and Rs.250.00 crores for the 20,000 litres free water supply in the GHMC area. However, the HMWS&SB has piled up arrears of hundreds of crores towards power bills for pumping of water from Krishna and Godavari rivers and it does not have any funds for the maintenance of the water supply and drainage network in the GHMC area. The Finance Minister has allocated Rs.200.00 crores for the restoration of the Musi River and for beautification of its riverfront.

صاحب!...... آپ خود حیدرآباد و سکندرآباد کے علاقے میں ایک زمانہ سے رہتے ہیں' آپ اور ہم نے اِس اسمبلی میں کئی مرتبہ سنا ہے کہ موسیٰ ندی بہہ رہی ہے؛ اُس کی خوبصورتی کے لئے حکومت ہر سال رقم الاٹ کرتی ہے، پچھلے 5 سال سے اب تک کام شروع نہیں ہوا' میں آپ کے ذریعہ منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں کہ موسیٰ ندی کی خوبصورتی کا کام جو ہونا ہے وہ کب سے شروع ہوگا ؟!۔

I would request him to spell out the works to be taken up with this allocation, including the construction of new Sewage Treatment Plants. Sir, I am sorry to point out that even though the Musi Riverfront Development Corporation was formed five years ago but it has not taken up any works so far. I welcome the Finance Minister Sahab for allocating Rs.1000.00 crores for the Metro Rail Project.

12.50 మ. I would request him to tell us when the works on the Metro line from Imlibun to Falaknuma would be taken up.

اسپیکر صاحب!...... میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ میٹرو ریل کے پہلے مرحلہ کا کام املی بن تا فلک نماء ہونا باقی ہے۔ کئی مرتبہ ہمارے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب اور ہماری پارٹی کی جانب سے اِسی اسمبلی میں پوچھا گیا ہے کہ پُرانے شہر کے لئے میٹرو ریل کا کام کب شروع ہوگا ؟! تو اُس پر حکومت کی جانب سے یہ بیان دیا گیا تھا کہ میٹرو ریل کا کام جلد از جلد شروع ہو جائے گا، یہ کام پہلے مرحلہ کا ہے، ابھی تک پہلے مرحلہ کا کام شروع نہیں ہوا! لیکن دوسرے مرحلہ کی بات کی جارہی ہے۔ کسی بھی کام کا طریقہ کار یہ ہوا کرتا ہے کہ پہلے مرحلہ کے کام کو پایہ تکمیل کو پہنچانے کے بعد دوسرے مرحلہ کے کاموں کا آغاز ہو۔ پہلے مرحلہ میں اِملی بن سے لیکر فلک نماء تک لائن بچھانا ہے؛ اِس پر میں منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ آپ جلد از جلد میٹرو ریل لائن (املی بن تا فلک نماء) کا کام شروع کروایئے اور دوسرے مرحلہ کا کام شروع کیا جائے، جیسا کہ سننے میں آرہا ہے کہ ہائی ٹیک سے لے کر ایئرپورٹ تک دوسرے مرحلہ کا میٹرو ریل کا کام شروع ہونے والا ہے۔ پہلے املی بن سے فلک نماء کا کام پایہ تکمیل کو پہنچنا چاہئے اور پھر اِس کے بعد دوسرے مرحلہ کا کام شروع کریں۔ پہلے مرحلہ مکمل ہی نہیں ہوا تو دوسرے مرحلہ کا کام کیسے شروع کر سکتے ہیں؟۔

I also understand that the budgetary allocation of Rs.1,000 crore is meant for taking up the Second Phase works of Metro Rail. No allocation is made for the MMTS Phase-II works, which are delayed for quite some time due to non-release of the State share by Telangana Government

چار مینار کی خوبصورت کے تعلق سے میں کہہ چکا ہوں---

In the past, some minor works in the twin cities were taken up with funds from Constituency Development Programme of the city Legislators.

اسپیکر صاحب!...... گزشتہ دو سال سے ایم. ایل. ایز کو سی. آر. ڈی. پی فنڈس نہیں دیئے جا رہے ہیں۔ میں، میری پارٹی کی جانب سے چیف منسٹر صاحب سے اِظہارِ تشکر اور فینانس منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں کہ اِس سال سی. آر. ڈی. پی کے تحت ایم. ایل. ایز کو 5 کروڑ روپے دیئے جا رہے ہیں۔ ایک اور بات آپ کے ذریعہ منسٹر صاحب کے علم میں لانا چاہتا ہوں کہ تلنگانہ کے تمام ایم. ایل. ایز کو کیمپ آفس کے لئے جگہ الاٹ کی گئی اور کیمپ آفیسیس بھی بنائے گئے ہیں۔ گورنر صاحبہ کے خطبہ میں کہا گیا ہے کہ 89 کے تعمیراتی کام مکمل ہو چکے ہیں۔ شہر حیدرآباد کے تمام ایم. ایل. ایز نے سی ایم صاحب سے ملاقات کر کے خاص طور پر نمائندگی کی تھی، اِس دوران اِنہیں آگاہ کیا گیا تھا کہ دوسرے مقامات پر کیمپ آفیسیس بنائے گئے ہیں۔ ہم خود دارالحکومت کے ایم. ایل. ایز ہیں۔ ہمارے پاس سرکاری زمین دستیاب ہے۔ اِس لیئے یہاں پر کیمپ آفیسیس کی اگر تعمیر عمل میں لائی جاتی ہے تو ایک مخصوص مقام پر بیٹھ کر عوام کے لئے کام کرنے میں سہولت ہوگی۔

آپ کے ذریعہ میں منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ آپ فی الفور شہر کے ارکان اسمبلی کے لئے بھی کیمپ آفیسیس کا بجٹ کے ساتھ اِختصاص عمل میں لائیں اور اِن کے کام کو بلا تاخیر شروع کریں۔

However, during the two financial years 2019-20 and 2020-21, the CDP programme was kept in abeyance and no budgetary grants were made.I welcome the announcement of the Chief Minister Sahab for restoring the CDP from the next financial year and raising the amount per legislator to Rupees Five crore.

For Aasara pensions, the allocations have been raised to Rs.11,728 crore and I hope the Government would issue the orders for lowering the eligibility age to 57 years for the old age pensions as promised by the Chief Minister Sahab in the august House while replying to debate on the Motion of Thanks on the Governor's Address.The Government has not issued food security cards to lakhs of applicants in the last few years.

وقفہ سوالات میں ہمارے ایم. ایل. اے صاحب نے ایک سوال اُٹھایا تھا۔

The number of persons covered by the PDS scheme for provision of Rupee-one-kg Rice is Rs.2.8 crore and another 30 lakh to 40 lakh persons (comprising of 10 to 12 lakh families) are yet to be provided with food security cards. I request the Government to sanction all the eligible pending applications and issue food security cards to all the beneficiaries instead of the food coupons.

Sir, I appreciate the steps being taken by the TRS Government for the welfare of the Minorities, but I may point out that the allocations for Minorities Welfare have been almost stagnant in the last few years.

From 2018-19 onwards, the percentage of allocations for Minorities in the overall

budgetary outlays of the State has been coming down. The percentage has come down from 1.15 percent in 2018-19 to 0.94 percent in 2019-20, 0.83 percent in 2020-21 and 0.70 percent in the year 2021-22 Budget.

In the current year, the budgetary allocation is Rs.1,513 crore and the revised estimate is Rs.1,521 crore and I understand that only 58 percent of the allotted funds have been released so far. As the current financial year is closing in just 11 days, this figure is unlikely to change.

The Telangana State Minorities Finance Corporation is virtually non-functional as it has not sanctioned 1.5 lakh applications under the bankable scheme since the last four years.

Sir, I would request the Minorities Welfare Minister to see that the bankable scheme is revived and the pending applications are cleared. I am told that the staff working under various wings and organizations functioning under the Minorities Welfare Department, such as Telangana State Urdu Academy, State Haj Committee and State Wakf Board are facing problems since the Accountant General's Office and the Finance Department have termed their appointments and service as illegal in the absence of sanctioned cadre strength and service rules and pay scales. I would request the Government to look into this issue.

Despite repeated demand from our Party and assurances from the Government, the vacancies of Urdu Teachers in the Government Schools and Residential Colleges have not been filled in the last six years. Moreover, the Government's assurance to take over the Urdu courses run in private Junior and Degree colleges and absorption of the junior lecturers and lecturers remains unfulfilled.

1.00 మ. Also, some of these organizations have become headless after the term of their chairmen ended recently. We have been demanding that the State Wakf Board should be empowered to issue summary eviction orders against the encroachers and other illegal occupants like sub-tenants. Most of the State Universities in Telangana are functioning now without vice-chancellors and executive boards and they are also facing severe resource crunch. Osmania University is provided Grants-in-Aid of Rs.354 crores in the 2021-22 budget and this amount is just sufficient for payment of salaries of teaching and non-teaching staff. In the universities and government colleges, almost 60 percent of the faculty posts are vacant and these should be filled up at the earliest. Cases of Corona virus are again on the increase as the second wave of the virus with new variants is spreading fast and the Government needs to take all preventive steps in this regard to contain the spread of the virus again. Campaigns have to be taken up for creating awareness among the people, especially the vulnerable groups, on the need for frequent RT-PCR tests and Covid vaccination. The Osmania General Hospital continues to be in bad shape, despite being a teaching hospital.

صاحب!...... میں عثمانیہ دواخانہ کے تعلق سے یہ کہنا ضروری سمجھتا ہوں کہ گورنمنٹ کا جو سروے آیا تھا مخدوش حالت کے بارے میں، اِس سے پہلے بھی ہاسپٹل کی مخدوش حالت کے بارے میں 'میں خود سوال اُٹھایا تھا۔ صاحب!...... ہاسپٹل کی عظمتِ رفتہ کو پھر سے بحال کر سکتے ہیں؛ یہ عثمانیہ جنرل ہاسپٹل حیدرآباد کی تاریخ ہے۔ حکومت سے میری گزارش ہے کہ عثمانیہ ہاسپٹل کی داغ دوزی، تعمیر اور اُس کی جدید کاری کرتے ہوئے خوبصورت بنائیں۔ اِس دواخانہ سے غریبوں کو فائدہ ہوا ہے اور ہو رہا ہے۔ دواخانہ کی عمارت کے بازو ہی خالی جگہ ہے' جہاں نئی بلڈنگ تعمیر کی جاسکتی ہے۔ آپ فوری اُس کی تعمیر کیجئے۔ اُس نئی بلڈنگ کی تعمیر کرکے اِس کو پھر سے شروع کیا جائے جیسا کہ سابق میں (عثمانیہ جنرل ہاسپٹل) تھا۔ میں آخر میں یہ بھی کہنا چاہتا ہوں کہ۔۔۔

We have been demanding the Government to take steps for preserving the heritage building of the hospital and construct new buildings in the same premises. The opening of basti dawakhanas in GHMC area is a welcome step but these dawakhanas should be provided with sufficient staff, infrastructure and supply of medicines to make them really beneficial for the people in their neighbourhoods. The allocation of Rs.3,000 crores for the TSRTC in the 2021-22 Budget is also a good decision as this public undertaking has been incurring huge losses due to the ever-increasing prices of HSD oil and other petroleum products. I would request the Transport Minister Sahab to ensure that all the old and rickety buses in the fleet of the RTC are replaced at the earliest and electric mini-buses are introduced in the twin cities where the regular RTC buses cannot ply due to congestion on the roads. I welcome the allocation of Rs.720 crores for the development of famous temples in the State. I would request the Government to allocate funds to the Wakf Board for expediting the developmental works for provision of amenities at Dargahs such as Jahangir peeran, Baba Sharfuddin, Yousufain as well as Moula Ali as promised by the Hon'ble Chief Minister. The Wakf Board is not releasing the honorarium to the Imams and Mouzzans on time and sometimes, the arrears of several months are paid after long delays. I would request the Minorities Welfare Department to ensure monthly release of the honorarium to the Imams and Mouzzans.

ماہِ رمضان اگلے مہینے آنے والا ہے۔ کئی مرتبہ حکومت سے یہ مطالبہ کیا گیا ہے کہ مکہ مسجد کے داغ دوزی و آہک پاشی کے کام جلد سے جلد مکمل کیئے جانے چاہئے۔ وضوخانے، طہارت خانے اور بیت الخلاؤں کے کام باقی ہیں۔ رمضان کی آمد میں صرف ایک مہینہ باقی رہ گیا ہے۔ مکہ مسجد میں نہ صرف حیدرآباد بلکہ تلنگانہ کے دور دراز علاقوں کے روزہ دار مسلمان آکر عبادتیں کرتے ہیں؛ تراویح، نمازیں وغیرہ کے لئے مسجد میں عوام کا زیادہ تعداد میں مجمع ہوتا ہے۔ داغ دوزی و آہک پاشی کا کام مکمل نہیں ہورہا ہے۔ میں منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ۔۔۔

In mid-April, the summer season will peak and the holy month of Ramzan also begins and the Southern and Northern Discoms must ensure 24-hour power supply to mitigate the hardships from the scorching summer. I would also request the HMWS&SB also to ensure adequate water supply in the GHMC area during the peak summer. I thank the Hon'ble Speaker Sir for giving me the opportunity to speak and I fully support the Budget for 2021-22 on behalf of my party. Thank you.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, 2021-22 ఆర్థిక సంవత్సరానికి రూ.2,30,825.96 కోట్ల బడ్జెటును ఆర్థిక మంత్రి హరీష్‌రావు గారు సభలో ప్రవేశపెట్టారు. వారికి అభినందనలు. అలాగే ఈ బడ్జెటుపై జరుగుతున్న జనరల్ డిస్కషన్‌లో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు నా ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఈ బడ్జెటుపై కొంత లోతుగా చర్చ చేయడానికి మీరు అవకాశం ఇస్తారని కూడా నేను ఆశిస్తున్నాను. రాష్ట్రాభివృద్ధి కోసం ఖర్చు పెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదించిన రూ. రూ.2,30,825.96 కోట్లను పూర్తి స్థాయిలో వారు ఖర్చు పెట్టాలని, ప్రభుత్వం తలపెట్టిన అన్ని పనులు జరగాలని ఈ రాష్ట్ర వాసిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఈ కరోన సమయంలో కొన్ని వాస్తవాలు కూడా మనం సభలో చర్చించాలని అనుకుంటున్నాను. ఎందుకంటే సభ చర్చలకు నిలయంగా ఉండాలి. మనం ప్రజలను ఎక్కువ రోజులు భ్రమలో ఉంచలేము. ఈ బడ్జెటులో ప్రతిపాదించిన అంశాలు, కేటాయింపులు చూస్తుంటే.. ఇంత పెద్ద మొత్తంలో కేటాయింపులు జరిగి, ఆయా శాఖల ద్వారా ఖర్చు చేస్తే రాష్ట్రంలో కొంత అభివృద్ధి జరుగుతుందనే ఆశ కూడా కనిపిస్తోంది. కానీ ఆ ఆశ అడియాశ కాకూడదన్నదే నా

ఆలోచన. ఈ బడ్జెటులో వ్యవసాయానికి దాదాపుగా రూ.25 వేల కోట్లు ప్రపోజ్ చేశారు. దీంట్లో రైతుబంధు స్కీముకి రూ.14800 కోట్లు, రుణ మాఫీకి రూ.5225 కోట్లు, రైతు బీమాకి రూ.1200 కోట్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి స్కీములకు రూ.2750 కోట్లు, ఎస్సీల ప్రత్యేక నిధికి రూ.21,306 కోట్లు, ఎస్టీల ప్రత్యేక నిధికి రూ.12304 కోట్లు, ఇరిగేషన్‌కి రూ.16931కోట్లు కేటాయించారు. కేటాయించిన నిధులన్నీ కూడా ఖర్చు పెట్టాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఎందుకంటే గతంలో కేటాయించిన నిధులకు, చేసిన ఖర్చుకి వ్యత్యాసం చాలా పెద్ద ఎత్తున కనిపిస్తోంది ఈ రాష్ట్రంలో. దానికి సంబంధించి సంవత్సరాల వారీగా లెక్కలతో సహా మీకు వివరాలు ఇస్తాను.

ఏ రాష్ట్రమైనా బాగా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా నాలుగు శాఖలు చూస్తాం. అవి ఒకటి–విద్య, రెండు–వైద్యం, మూడు– రోడ్స్ అండ్ బ్రిడ్జెస్, నాలుగు–రూరల్ డెవలప్‌మెంటు. అయితే రాష్ట్రంలో ఈ ప్రాధాన్యత రంగాలకు అనుకున్నంత కేటాయింపులు ఈ సంవత్సరం జరగలేదని నేను భావిస్తున్నాను. ఉదాహరణకు విద్యకు సంబంధించి చూస్తే - దేశంలో విద్యకు ఆన్ యాన్ యావరేజ్ 15.9 శాతం కేంద్రం ఖర్చు పెడుతుంటే, మన రాష్ట్రం కేవలం 9.5 శాతం మేరకే ఈ సంవత్సరం నిధులు కేటాయించినట్లుగా చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఈ సంవత్సరమైతే విద్యకు చాలా తక్కువగా 6.8శాతం కేటాయించినట్లుగా భావించవలసి వస్తోంది. అలాగే హెల్త్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్‌కి సంబంధించి దేశంలో ఆన్ యాన్ యావరేజ్ 5.5శాతం ఖర్చు పెడుతుంటే, ఈ సంవత్సరం మన రాష్ట్రంలో 3 శాతం కేటాయింపులు చేసి హెల్త్ మీద అంత దృష్టిసారించినట్లుగా కనిపించడం లేదు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడినపుడు రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి అన్ని జిల్లాల్లో ఉన్న హాస్పిటల్స్‌ను చూశాం. నగరంలో ఉన్న హాస్పిటల్స్‌ను చూశాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా చాలా బలహీనంగా ఉంది. డాక్టర్స్, ఇతర పారా మెడికల్ స్టాఫ్ చాలా తక్కువ మంది ఉన్నారు. దానికి సంబంధించి పూర్తి సమాచారం ఇచ్చినప్పటికీ, దాని మీద దృష్టిసారించి నిధులు కేటాయించ వలసిన అవసరం ఉన్నప్పటికీ కూడా, దేశం యావరేజ్ కన్నా అతి తక్కువగా 3 శాతానికే పరిమితం కావడమంటే, వైద్య రంగం మీద ఈ ప్రభుత్వానికి ఉన్న ప్రాధాన్యతకు అద్దం పడుతుందని నేను భావిస్తున్నాను.

రోడ్లు నాగరికతకు ప్రధానమైన సూచికగా చెప్పుకుంటున్న సందర్భంలో, దేశం యావరేజ్ 4.3 శాతం ఉంటే, మన రాష్ట్రంలో ఈ బడ్జెటులో 2.6 శాతం మాత్రమే రోడ్స్ అండ్ బ్రిడ్జెస్‌కి కేటాయింపులు చేయడం కొంచెం బాధ అనిపించింది. అలాగే రూరల్ డెవలప్‌మెంటుకి దేశవ్యాప్తంగా ఆన్ యాన్ యావరేజ్ 6.1 శాతంగా ఉంటే రాష్ట్రంలో కేటాయింపులు కేవలం 3.4 శాతం మాత్రమే ఉంది. నూతనంగా తెచ్చుకున్న రాష్ట్రం, ప్రధానంగా ఈ రంగాల ద్వారా అభివృద్ధి చేసుకుంటూ ఈ రాష్ట్రం బాగా ముందుకు పోతుందని ఆలోచన చేస్తున్నటువంటి రాష్ట్రం. ఈ రంగాల మీద దేశం యావరేజ్ కంటె ఇంకా ఎక్కువ మొత్తంలో ఖర్చు చేసి ముందుకు పోవలసిన రాష్ట్రం. కానీ ఎందుకో ఈ నాలుగు శాఖల మీద రాష్ట్ర ప్రభుత్వం సరిగా దృష్టి సారించలేదు, కేటాయింపులు సరిగా లేవని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

1.10 మ. మీద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ రంగాల మీద పూర్తిస్థాయి దృష్టి సారించాల్సి ఉందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. అట్లాగేరాష్ట్రం సాధించుకున్నదే ఉద్యోగాల కోసం. అన్‌ఎంప్లాయ్‌మెంటుకు సంబంధించి రీసెంటుగా జరిగిన స్టడీలో పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే, 2019 ప్రకారం అన్ ఎంప్లాయ్‌మెంటు ఈ రాష్ట్రంలో దేశం యావరేజ్ కంటే కూడా పెద్దఎత్తున ఉంది. సహజంగా మన రాష్ట్రం సాధించుకున్న తరువాత మన ప్రియారిటీనే ఎంప్లాయ్‌మెంటు కాబట్టి ఏడు సంవత్సరాలుగా ఎంప్లాయ్‌మెంటు దాంట్లో చకచకా పనులు చేసుకుంటూ ముందుకుపోతే ఈరోజు దేశంలో అందరికంటే కూడా అతి తక్కువ అన్ ఎంప్లాయ్‌మెంటు ప్రాబ్లమ్ ఉండాల్సిన రాష్ట్రంగా తెలంగాణ ఉండాల్సి ఉండేది. కానీ దేశమంతా 5.8 శాతం యావరేజ్ ఉంటే తెలంగాణ రాష్ట్రం 8.4 శాతంగా ఈ సర్వే రిపోర్టు ప్రకారంగా కనిపిస్తున్నది.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- ఏ సర్వే అండీ?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే, 2019 - గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు సంబంధించినది. ఇది ప్రైవేటు ఏజెన్సీది కూడా కాదు. కావాలంటే దాని సోర్సుకు సంబంధించిన పుస్తకాలు కూడా అధికార పార్టీ సభ్యులకు పేజీ నంబర్లతో సహా ఇస్తాను.

నేను చెప్పినటువంటి లెక్కలన్నీ పూర్తిగా ఈ సర్వే ఆధారంగా చేసి సంపూర్ణంగా ఇచ్చాం తప్ప ఇవేం నా సొంత లెక్కలు కావు. దయచేసి ప్రభుత్వం దీనిని గమనంలోకి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. అట్లాగే ఉద్యోగాలకు సంబంధించి పర్సెంటేజ్ పెరగడమే కాదు. ఈ మధ్యనే పీఆర్సీ కమిషన్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం కూడా 1 లక్షా 91వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనేది సభ్యులందరికీ తెలిసిందే. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో ముందుకొచ్చి దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని మూసేయబోతున్నాం, అమ్మకానికి పెట్టేశామని చెబుతున్నది. మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వ రంగసంస్థలు చాలా పెద్దఎత్తున ఉన్నాయి. హైదరాబాదు నగర పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి సంస్థలలో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కలుగడానికి గానీ లేదంటే హైదరాబాదు నగరం అభివృద్ధి చెందడానికి గానీ ప్రధాన కారణం ముందుగా మన ప్రభుత్వ రంగ సంస్థలనే పరిగణనలోని తీసుకోవాలి. అటువంటి ప్రభుత్వరంగ సంస్థలను భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టినా లేదంటే మూసేయాలని ఆలోచన చేసినా ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయాలని ఆలోచన చేసినా పెద్దఎత్తున నష్టపోయేది ఉద్యోగులేనని ఈ సందర్భంగా మీద్వారా నేను రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తుచేస్తూ అది కూడా బలహీనవర్గాలకు చెందిన వారే పెద్దఎత్తున ఉద్యోగాలు కోల్పోయే అవకాశముంటుంది. కాబట్టి అది కూడా గమనంలోకి తీసుకొని అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల మూసివేత, అమ్మకాలపైన ఒక స్పష్టమైన వైఖరిని ఈ సభ ద్వారా ఈ దేశానికి, రాష్ట్రానికి కూడా తెలియజెప్పాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను.

అట్లాగే ఈ బడ్జెట్‌లో ఇంకొక ప్రధానమైన ఆందోళన కలిగించేటటువంటి అంశం ఏమిటంటే రాష్ట్ర అప్పులు కూడా చాలా ఆందోళనకరంగా, భయం కల్పించేటట్లుగా, భవిష్యత్తు ఒక రకమైన డెట్ ట్రాప్‌లోకి ఈ రాష్ట్రం పడిపోతుందనే ఆందోళన చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ఉదాహరణకు పబ్లిక్ డెట్ అవుట్‌స్టాండింగ్ ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో 2 లక్షలా 86వేల 804 కోట్ల రూపాయల అప్పులు ఈ బడ్జెట్ పుస్తకంలో కనిపిస్తున్నాయి. ఇది మామూలు సంఖ్య కాదు. అలాగే దీనికి తోడు మన అవుట్‌స్టాండింగ్ గ్యారంటీస్‌కు సంబంధించి కార్పోరేషన్‌లు తీసుకునే అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గ్యారంటీలకు సంబంధించి ఇరిగేషన్‌కు రూ.47వేలా 152 కోట్లు, మిషన్ భగీరథకు రూ.25వేలా 6వేల కోట్లు, అదర్స్‌కి రూ.32వేలా 847 వేల కోట్లు కనిపిస్తున్నాయి. ఈ మొత్తం కలిపితే రూ.25వేలా 005 కోట్లు అంటే బారోయింగ్స్, గ్యారంటీస్ రెండూ కలిపితే రూ.3 లక్షలా 91 వేలా 809 కోట్లు అప్పులు కనిపిస్తున్నాయి. ఇది చాలా ఆందోళన కలిగించే అంశం.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ తమరు ప్రసంగాన్ని మొదలుపెట్టి 14 నిమిషాలు అయింది. మీరు మాట్లాడాలనుకున్న అంశాలు క్లుప్తంగా చేసుకోండి కానీ బ్రాడ్‌గా మొత్తం స్పీచ్ ఇస్తానంటే ఇతర సభ్యులు కూడా మాట్లాడాలి కదా? తమరు డెప్యూటీ స్పీకర్‌గా గతంలో పనిచేశారు. మా అందరితోబాటు చాలా సంవత్సరాల నుంచి సభలో ఉన్నారు. ఎప్పుడైనా ఎక్కడైనా పార్లమెంటరీ ప్రొసీజర్ ప్రకారంగా సభ్యుల సంఖ్యను బట్టే సమయం ఇస్తాం తప్పితే ఇద్దరం ఉన్నాం కదా అని గంటసేపు మాట్లాడుతామంటే ఎలాగండీ? Already 15 minutes is over. ఇంక అయిదు నిమిషాలు సమయం ఇస్తాను. దయచేసి పూర్తిచేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, బడ్జెట్ అంటే రూపాయి, రెండు రూపాయలు కాదు. 2 లక్షలా 30వేల కోట్ల రూపాయల బడ్జెట్ మీద కూడా మనం చర్చించుకోవద్దని అంటే ఇక దేనిమీద మాట్లాడుకుంటాం సార్.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ, మీరు 15 నిమిషాలకు కుదింపు చేసుకొని మాట్లాడాలి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఎన్ని గంటలైనా కూర్చుని చర్చించుకుందామని మీరు కూడా అన్నారు, ముఖ్యమంత్రి గారు కూడా అన్నారు.

MR.SPEAKER:- Don't mis-understand me. Please conclude within 5 minutes.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను రాజకీయ ఉపన్యాసాలు ఎక్కడా చెప్పడం లేదు. నేను కేవలం అంకెలు, సంఖ్యలు తప్ప వేరే అంశాల జోలికి పోదల్చుకోలేదు. ఈ రకంగా 3 లక్షలా 91వేలా 800 కోట్లు అంటే దాదాపు రూ.4 లక్షల కోట్లు అయింది. ఇంకొక రెండు సంవత్సరాలకు రూ.5 లక్షల కోట్లు, రూ.6 లక్షల కోట్లు అవుతుందేమో నాకైతే తెలియదు కానీ ఇది కొంచెం ఆందోళన కలిగించే అంశం. ఇది మొత్తం ఓవరాల్ బడ్జెట్‌లో ఉన్నటువంటి కొన్ని ముఖ్యమైన అంశాలు.

ఇకపోతే అసలు ఈ 2 లక్షలా 30 వేల కోట్ల రూపాయల బడ్జెట్ అంచనాలు ఎలా ఉన్నాయనేది ఒకసారి పరిశీలన చేస్తే టోటల్ బడ్జెట్‌లో రెవెన్యూ రిసీట్స్ రూ.1 లక్షా 76వేలా 126 కోట్లు. దీంట్లో ట్యాక్స్ రెవెన్యూ రూ.92 వేలా 910 కోట్లు, నాన్ ట్యాక్స్ రెవెన్యూ రూ.30 వేలా 557 కోట్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.38 వేలా 669 కోట్లు. వీటితోబాటు ఫిస్కల్ డెఫిసిట్ అన్నీ కలిపితే రూ.2 లక్షలా 30 వేల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీంట్లో ప్రధానంగా మనం చూసుకోవలసింది రెవెన్యూ రిసీట్స్. ఈ రెవెన్యూ రిసీట్స్‌లో వచ్చే రాబడిని బట్టి మేం ఇంత ఖర్చు పెడుతున్నామని చెప్పారు. ఇందులోనే నాకు అనుమానం ఉంది. ఎందుకు అనుమానమున్నదంటే నాన్ ట్యాక్స్ రెవెన్యూ రూ.30 వేలా 500 కోట్లు చూపించారు. ప్రతి సంవత్సరం నాన్ ట్యాక్స్ రెవెన్యూ తీసుకుంటే నాకు తెలిసి రూ.10వేల కోట్ల నుంచి రూ.12వేల కోట్లు ఎప్పుడూ దాటలేదు. మంచి పీక్ పీరియడ్‌లో భూములు భారీగా అమ్మకానికి పెట్టినప్పుడు కూడా రూ.10 వేల కోట్లు, రూ.12 వేల కోట్లు దాటలేదు. మరి కరోనా మహమ్మారి వచ్చి ఎలాంటి అమ్మకాలు లేని పరిస్థితులలో రూ.30 వేల కోట్లు నాన్ ట్యాక్స్ రెవెన్యూ నుంచి అంటే ఇది సాధ్యమయ్యేది కాదని గత లెక్కలన్నీ చూస్తే అర్థమవుతున్నది. దీంట్లో నాకు తెలిసి రూ.10 వేల కోట్ల కంటే ఎక్కువ రాదని నేను అనుకుంటున్నాను. అందువల్ల ఇక్కడే రూ.20 వేల కోట్లు మైనస్ కనిపిస్తున్నది. అలాగే గ్రాంట్ ఇన్ ఎయిడ్ కేంద్ర ప్రభుత్వం నుంచి నాకు తెలిసి ఇప్పటివరకు రూ.10 వేల కోట్లు, రూ.12 వేల కోట్లకు మించి ఎప్పుడూ రాలేదు. ఇలాంటి పరిస్థితులలో ఏ రకంగా ఒకసారే రూ.3వేల కోట్లు ఎక్స్‌పెక్ట్ చేసి గ్రాంట్ ఇన్ ఎయిడ్ పెట్టారనేది నాకైతే అర్థం కాలేదు. 2014 నుంచి ఇప్పటివరకు తీసుకుంటే దాని లెక్కల ప్రకారం చూసినా ప్రతీ సంవత్సరం మనకొచ్చేది రూ.10 వేల కోట్లు, రూ.12 వేల కోట్లకు మించి రాలేదు. అంటే ఇక్కడ కూడా రూ.28వేల కోట్లు మైనస్ కనిపిస్తున్నది. అంటే మొత్తం రూ.48 వేల కోట్లు రెవెన్యూ రిసీట్స్‌లో తేడా కనిపిస్తున్నది. రెవెన్యూ రిసీట్స్ ద్వారా మనం ఆశించినటువంటివి రాకపోవడం వలన జరిగేటటువంటి నష్టం పెద్దఎత్తున ఉంటుందని, అంటే రెండింటిలో తేడా రూ.5కోట్ల వరకు ఉంటే దానివలన జరిగే నష్టం ఆ రెవెన్యూ రిసీట్స్‌లో కేవలం రూ.1 లక్షా 26 వేల కోట్లకు మాత్రమే పరిమితమవుతాం. రూ.1 లక్షా 26 వేల కోట్లకు పరిమితమైతే ఈ ప్రభుత్వం ప్రపోజ్ చేసే బడ్జెట్‌లో ఫిస్కల్ డెఫిసిట్ మీద అప్పులు తీసుకొద్దామని అనుకున్నా లేదంటే అక్కడా, ఇక్కడా ఓపెన్ మార్కెట్లో రూ.50 వేల కోట్లు తీసుకొచ్చినా అదొక రూ.1 లక్షా 26 వేల కోట్లు, ఇదొక రూ.50 వేల కోట్లు మొత్తం కలిపితే రూ.1 లక్షా 60 వేల కోట్ల నుంచి రూ.1 లక్షా 70 వేల కోట్లకు మించి దాటదు.

1.20 మ. ఈ బడ్జెట్ లక్షా అరవై వేల కోట్ల నుండి లక్షా డెబ్బై వేల కోట్ల వరకు ఉండే పరిస్థితి చూస్తే, నేను రెఫరెన్స్‌తోనే చెబుతున్నాను. ఉదాహరణకి మన గ్రోత్ తీసుకుంటే కూడా 2015 నుండి 2015-16, 2016-17, 2017-18, 2018-19, 2019-20, 2020-21 వరకు యావరేజ్‌గా గ్రోత్ 20 శాతానికి మించి ఎప్పుడూ పోలేదు. ఆ రకంగా లెక్క చూసుకుంటే కూడా మనకు వచ్చేది

రూ.1.17లక్షల కోట్ల వరకే రెవెన్యూ రిసీట్స్ ఆగిపోతున్నాయి. నేను ఇందాక చెప్పినట్లు దానికి రు.50వేల కోట్లు కలుపుకుంటే అట్లా కూడా రూ.1.75 లక్షల కోట్లకు దాటడం లేదు. ఈ విధంగా ప్రభుత్వం చూపించినటువంటి ఖర్చులకి, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్స్‌కి చాలా వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వానికి వచ్చేటువంటి రూ.1.75 లక్షల కోట్లలో ఉదాహరణకి డెట్ రీపేమెంట్ రూ.9,139 కోట్లు మాత్రమే చూపించారు.

మిస్టర్ స్పీకర్ :- భట్టి గారు పూర్తి చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, నన్ను చెప్పనీయండి సార్.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారు మీరు చెప్పడానికే సమయం ఇచ్చాను. మీకు కేటాయించిన సమయంలోనే మీ అంశాలను మీరు కుదింపు చేసుకొని మాట్లాడాలి. మీరు ప్రతిదానికి విశ్లేషించి మాట్లాడాలంటే ఎలా సార్. రేపు అప్రాప్రియేషన్ బిల్లు ఉంది, అందులో మాట్లాడండి. గంటల తరబడి ఇవ్వలేము కదా. వందమంది ఉన్నటువంటి వారు కూడా మాట్లాడాలి కదా! దయచేసి పూర్తి చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, సభకు లెక్కలు కరెక్ట్‌గా తెలియాలి. డెట్ రీపేమెంట్ కేవలం రూ.9,139 కోట్లు మాత్రమే చూపించారు. ఇది యాభై వేల కోట్లకు దాటుతుందని నేను చెబుతున్నాను. ఎందుకంటే, 2019-20లో కూడా బడ్జెట్ ఎస్టిమేషన్‌లో రూ.9,206 కోట్లు చూపిస్తే, ఇదే పుస్తకంలో దాదాపు రూ. 45,000 కోట్లు కట్టినట్లుగా యాక్చువల్స్ చూపిస్తున్నాం. బడ్జెట్ ఎట్ గ్లాన్స్ చూడండి సార్. బడ్జెట్ ఎట్ గ్లాన్స్‌లో క్యాపిటల్ డిస్‌బర్స్‌మెంట్స్ రూ. 45,747 కోట్లు. ఆరోజు బడ్జెట్ ప్రజంటేషన్‌లో చూపించింది రూ.9,206కోట్లు, కానీ, కట్టింది రూ.45,000 కోట్లు. కాబట్టి, ఈ సంవత్సరం కూడా అట్లాగే ఉంటుంది. అలాగే ఈ సంవత్సరం కూడా రూ.9,000 కోట్లు మాత్రమే చూపిస్తున్నారు. యాక్చువల్‌గా అప్పు కట్టడానికి వచ్చేసరికి రూ.50,000 కోట్లు దాటుతుందని చెబుతున్నాను. ఉదాహరణగా నేను చెబుతున్నది ఒక్క సంవత్సరానిది మాత్రమే, నేను పాత రెండు మూడు సంవత్సరాల క్రితంవి కూడా తీసుకువచ్చాను. కావాలంటే నేను అవి కూడా చెబుతాను. ప్రభుత్వానికి ఉన్నటువంటి రూ.1.70 లక్షల కోట్లలో అప్పు కట్టాల్సినవి రూ.50,000 కోట్లు. అలాగే వేతనాలకి మరియు పింఛన్లకి చూసుకుంటే రూ.40,000 కోట్లు. అట్లా ఈ వేతనాలు, పింఛన్లు మరియు డెట్ సర్వీసులను కలిపితే దాదాపు రూ.97,584 కోట్లు పోతుంది. ఇక రమారమి మిగిలింది రూ.70,000 కోట్లు. ఈ రూ.70,000 కోట్లలో కూడా రైతుబంధుకి రూ.15,000 కోట్లు, ఆసరా పింఛన్లు రూ.12,000 కోట్లు, రుణమాఫీ రూ.5,000, హౌసింగ్‌కి రూ.11,000 కోట్లు, విద్యుత్ సబ్సిడీకి రూ.11,000 కోట్లు, ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ రూ.3,000 కోట్లు, రైస్ సబ్సిడీ రూ.5,000 కోట్లు, రైతుబంధు రూ.1,200 కోట్లు. మొత్తం చూసుకుంటే రూ.63,000 కోట్లు. రమారమి మిగిలిన రూ.70,000 కోట్లలో ఈ 63,000 కోట్లు పోతే ఇక మనకు మిగిలింది రెండు, మూడు వేల కోట్లు మాత్రమే.

క్యాపిటల్ అవుట్‌లే రూ.29,000 కోట్లు చూపించారు. ఈ క్యాపిటల్ అవుట్‌లే అంటే, మౌలిక వసతుల అభివృద్ధి కొరకు ఖర్చు పెడతానని అన్నది. ఈ మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రోడ్లు, భవనాలు, పాఠశాలలు, సాగునీటి ప్రాజెక్టులు. వీటన్నింటికి రూ.29,000 కోట్లు ఎక్కడినుండి తీసుకువచ్చి ఖర్చు పెడతారు? కెసిఆర్ కిట్స్‌లాంటి వాటికి నిధులు ఎక్కడినుండి తీసుకువస్తారు. ఈ బడ్జెట్ వాస్తవాలకి దగ్గరలో లేదని చెప్పడానికే ఈ లెక్కలు చెబుతున్నాను. అంతే తప్ప, నేనేదో రాజకీయ ఉపన్యాసం చెప్పాలని చెప్పడం లేదు.

నేను చెప్పేది ఏమిటంటే, మనకు వస్తున్నటువంటి రాబడికి, ఖర్చుకి, అప్పులు కట్టడానికి, వేతనాలకి, పింఛన్లకి అలాగే మిగతా పథకాలు ఏవైతే చెప్పావో వాటికే సరిపోయింది. మిగతా క్యాపిటల్ అవుట్‌లే ఎలా? ఎస్సీ/ఎస్టీకి ప్రత్యేక నిధులు ఎక్కడినుండి వస్తాయి? లేదంటే, ఇతరత్రా గొర్రెలు, బర్రెలు ఇస్తామని చెప్పుకున్నాం, ఇట్లా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. వాటి సంగతి ఏమిటి?

ఇలా వీటన్నింటికి నిధులు ఎక్కడనుండి తీసుకువస్తారు? ఇవన్నింటికి కూడా మనకు రాబడి లేకుండా రూ.2.30 లక్షల కోట్లు బడ్జెట్‌తో ఒక భ్రమను కల్పించి అందులో ఇవన్నీ మేము చేస్తున్నామని చెప్పే ఒక కార్యక్రమానికే ఈ బడ్జెట్ పనికి వస్తుంది. తప్ప, వాస్తవాలకి చాలా దూరంగా ఉందని చెప్పడానికి చేసే ప్రయత్నమే ఆ లెక్కలని తెలియజేస్తున్నాను. అట్లాగే...

మిస్టర్ స్పీకర్ :- భట్టిగారు ...

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, ఇది మరీ అన్యాయం సార్.

మిస్టర్ స్పీకర్ :- అన్యాయం కాదు. న్యాయం.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- ఎట్లా సార్?

మిస్టర్ స్పీకర్:- మీరే చెప్పండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- సార్ నేను ఉదాహరణకు చెబుతాను సార్. 1978లో..

మిస్టర్ స్పీకర్:- ఇక మీరు పాత ఉదాహరణలు తీసుకువస్తే, in the present situation - I am allotting time - please hear me first. I am allocating time with respect to the strength of each party. You please try to finish your speech within the time stipulated to you.

SRI MALLU BHATTI VIKRAMARKA:- That is not the only criterion. Sufficient time needs to be given to enable the Opposition to cover all the issues.

MR. SPEAKER:- I am giving you time liberally. Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఈ బడ్జెట్‌కు సంబంధించిన లెక్కలపైన గౌరవ ఆర్థిక మంత్రివర్యులు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం ఇవ్వాలి. నేను చెప్పిన లెక్కల్లో ఏమైనా తేడాలుంటే నేను పుస్తకాలతో సహా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాను. వారు సమాధానం చెప్పేటప్పుడు చెప్పాలని కోరుతున్నాను. అట్లాగే, మిగతా జనరల్ విషయాలకు వెళితే, ఒక సీరియస్ ట్రైబల్ అంశం ఉంది. నల్లమల అటవీలో నాలుగు రోజుల క్రితం మంటలు చెలరేగాయి. ఆ అటవీ ప్రాంతంలో నివశిస్తున్న కొంతమంది చెంచులు అటవీలోకి ఆహారం కొరకు వెళితే అక్కడ అకస్మాత్తుగా మంటలు చెలరేగడం వల్ల అందులో ఐదుగురు చెంచులు ఆ మంటల్లో తగలబడిపోయారు. ఈ ఐదుగురిలో నలుగురు సీరియస్‌గా ఇంజూర్ అయ్యారు. గతంలో ఇటువంటి ప్రమాదాలు జరిగితే ఐటిడిఏ అధికారులు వెంటనే స్పందించి వారిని తీసుకొని వచ్చి వారికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్స అందించేవారు. ఇప్పుడు మనం ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ పెట్టుకున్నా గానీ, పాపం వారికొరకు ఐటిడిఏ అధికారులు సపోర్టు చేయలేదు. ఆ నలుగురిలో ఒకరు చనిపోయారు, ఇంకొకరికి సీరియస్‌గా ఉంది. మిగతా ఇద్దరినీ తీసుకొని వచ్చి ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో అడ్మిట్ చేసి వెళ్లారు. అధ్యక్షా, వాళ్ల పరిస్థితి చాలా క్రిటికల్‌గా ఉంది. నేను ఏమని అంటున్నానంటే అసలే చెంచుల సంఖ్య తగ్గిపోతుందని ఆందోళనగా ఉంది. కాబట్టి, దీనిపైన రాష్ట్రప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని, ఐటిడిఏ అధికారులు దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు సంబంధించి కృష్ణా రివర్ నీటి గురించి అడిగాను. ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతారని ఆశించాను. రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్‌కు సంబంధించి సంగమేశ్వర్ దగ్గర ఒక్కొక్క రోజు 11 టిఎంసిలు డ్రా చేసుకోవడానికని ఒక లిఫ్టు పెడితే గనుక శ్రీశైలం నిండదు, శ్రీశైలం నిండకుంటే నాగార్జున సాగర్ నిండదు, నాగార్జున సాగర్ నిండకుంటే, నాగార్జున సాగర్ ఎడమ కాలువ నుండి వచ్చే నీళ్లు నల్గొండకి, ఖమ్మంకి రావు. ఇప్పటికే ఆ ప్రాంతానికి సంబంధించిన రైతులు మాకు ఫోన్ చేసి మాకు నీళ్లు రావడం లేదని ఆందోళన చెందుతున్నారు. కాబట్టి, దీనిపైన ప్రభుత్వం వెంటనే ఒక స్టాండ్ తీసుకొని ఆ లిఫ్టుని ఆపి ఉన్న ప్రాజెక్టులను కాపాడవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే ధరణి సాఫ్ట్‌వేర్‌కి సంబంధించి కూడా చాలా అనుమానాలు ఉన్నాయి. ధరణీ అనేది ఒక సీరియస్ సమస్యగా మారింది. ప్రభుత్వం మాత్రం ధరణీ పోర్టల్ ఒక పెద్ద రెవల్యూషన్‌గా మారిందని చెబుతుంది, మేమేమో చాలా ఆందోళన కరంగా ఉందని చెబతున్నాము. ఎందుకంటే, ధరణిలో పార్ట్-ఎ, పార్ట్-బి అని రెండు ఏర్పాటు చేశారు. పార్ట్-బిలో పెట్టినటువంటి సేల్ ల్యాండ్స్‌కి సంబంధించి పర్టిక్యులర్‌గా ఎస్సీ/ఎస్టీలతోపాటు పేదవారికి చెందిన అస్సైన్డ్ భూములన్నీ కూడా ఇప్పటివరకు పార్ట్-బిలోనే ఉంచారు. పార్ట్-బిలో ఉన్నటువంటి భూములన్ని కూడ ఇప్పటివరకు ధరణిలో రావడం లేదు. కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్స్ చేసుకోవడానికి అవకాశం లేకుండా పోతోంది. పేద వర్గాలకి చాలా నష్టం జరుగుతుంది. దీనిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన సిసిఎల్‌ఏ (చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) గారి పోస్టు చాలా సంవత్సరాల నుండి ఖాళీగా ఉంది. అది ఖాళీగా ఉండటం వల్ల భూములకు సంబంధించి అనేక రకాలైన అవకతవకలు జరుగుతున్నాయి. కాబట్టి, ఆ పోస్టును వెంటనే భర్తీ చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

1.30 మ.

అంతిమంగా తమరు మమ్మల్ని పూర్తిగా ఒత్తిడికి లోను చేసి, బడ్జెట్‌లో ఉన్న వాస్తవ విషయాలు ఏవీ చెప్పడానికి అవకాశం లేకుండా చేసే పరిస్థితి జరుగుతున్నది. తమరి ద్వారా నేను పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిపక్షాలకు తగు సమయం ఇవ్వండి. సీరియస్‌గా చర్చ చేసుకోవడం వల్ల లాభమే ఉంటుంది తప్ప, నష్టం ఏమీ ఉండదు. అంతిమంగా నేను ఈ చర్చను ముగించేముందు చెప్పేది ఏమిటంటే ప్రతి సంవత్సరం ఇయర్-వైజ్ క్యాలుక్యులేషన్సు చూస్తుంటే అత్యధిక బడ్జెట్ ఎస్టిమేషన్స్‌కి తక్కువ ఖర్చుపెట్టే రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం కనిపిస్తున్నది. దీన్ని సీరియస్‌గా తీసుకోకపోతే ఈ రాష్ట్రం డెట్ ట్రాప్‌లోకి పోతుంది. పూర్తిగా అప్పులమయంగా మారి, చాలా ఇబ్బందుల్లో పడతాం. కాబట్టి ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవలసిందిగా నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పెద్ది సుదర్శన్‌రెడ్డి (నర్సంపేట్):- అధ్యక్షా, 2021-22 వార్షిక బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం కల్పించినటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారికి తమరి ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తూ, అలాగే మార్చి 18వ తేదీన బడ్జెట్‌ని ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖామాత్యులు హరీష్‌రావు గారికి నేను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈరోజు రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా, కరోనా మహమ్మారి పగబట్టినట్లు వెంబడించినా కూడా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనుకూల బడ్జెట్‌గా ఈ బడ్జెటుకి రూపకల్పన చేసినట్లుగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే ఎక్కడా కూడా మనం ప్రాధాన్యతలను మరువలేదు. ఈ రాష్ట్రం ఆవిర్భావానికి ముందు, ఆనాటి ఉద్యమ రథ సారథి కేసీఆర్‌గారు ఏ అంశాలనైతే ప్రాధాన్యతా క్రమంలో ఎంచుకుని, ఈరోజు ఇక్కడిదాకా ఈ రాష్ట్రాన్ని తీసుకురావడం జరిగిందో, ఆ అంశాల ప్రాధాన్యతను ఎన్నడూ మరువలేదు. ఆర్థికపరమైన ఒత్తిళ్లు, కరోనా మహమ్మారి వలన ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, ఆర్థిక పరిపుష్టిని సంతరించుకుని, మళ్లీ మనం ఈరోజు నిలబడగలిగామంటే అందుకు కారణం ప్రభుత్వాన్ని నడుపుతున్నటువంటి కేసీఆర్ గారి ముందుచూపే అని నేను చెప్పదలచుకున్నాను.

ఈ రోజు 2.30 లక్షల కోట్ల బడ్జెట్‌ని ప్రవేశపెట్టడం అనేది ఈ రాష్ట్ర అవసరాలకు అద్దం పట్టే విధంగా ఉంది. అన్ని ప్రాధాన్యతా అంశాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా రాష్ట్రం అవతరించిన నాటి నుండి నేటి వరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రూపొందించడమే కాకుండా, ఆ నిధులను ఖర్చుపెట్టడంలో కూడా ప్రభుత్వం ముందువరుసలో ఉంటుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తెలంగాణ రాకముందు, తెలంగాణ వచ్చిన తరువాత పల్లె స్వరూపం చాలా మార్పు చెందింది. ఎందుకంటే నేను గ్రామంలో పుట్టినటువంటి వాణ్ణి. ఉద్యమంలో పాలుపంచుకున్నవాడిని. తెలంగాణ రాకముందు గ్రామాల్లో నివసించే అన్ని సామాజికవర్గాల, అన్ని కుటుంబాల యొక్క ఆర్థిక స్థితిగతులు ఏ విధంగా ఉండేవి, ఈ రోజు తెలంగాణ

వచ్చిన తరువాత ఏ విధంగా ఉన్నాయనే విషయం గురించి నేను చెప్పదలచుకున్నాను. తమకు తెలియనిది కాదు. తమరు కూడా గ్రామీణ నేపథ్యం నుండి వచ్చినవారే. ముఖ్యంగా వ్యవసాయ రంగం మనకు అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం. వ్యవసాయం అంటే ఒక రైతుబంధు, రైతుబీమాకు ప్రీమియం చెల్లించడంతో పాటుగా, ఇరవై నాలుగు గంటలు ఉచిత నాణ్యమైన విద్యుత్తును ఇవ్వడం, భూములకు సంబంధించి డిజిటలైజేషన్‌కి సంబంధించిన అంశాలు మాత్రమే కాకుండా అనేక అంశాలకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది.

ఆనాడు రాష్ట్రం రాకముందు స్వయం పాలన చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ప్రాధాన్యతగా ఎంచుకుని, ఆ ప్రాధాన్యతను కొనసాగించడం వల్లనే ఈ రాష్ట్రం తెచ్చుకున్నందుకు సార్థకత అని గౌరవ ముఖ్యమంత్రిగారు అనేకసార్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగానే ఆయా అంశాలకు ప్రాధాన్యత కల్పించారు. బడ్జెట్ ప్రవేశపెట్టగానే ఈరోజు కొంతమంది బడ్జెట్ ప్రవేశపెట్టిన వెంటనే, ఆ పుస్తకం కూడా చూడకుండా, బేరీజు వేసుకోకుండా, టి.వి.ల ముందు కొన్ని మాటలు మాట్లాడారు. వారు ఏం చెబుతున్నారంటే 45 వేల కోట్లకు పైగా లోటు బడ్జెటు ఉంది, అప్పుల గురించి ఏ విధంగా ఆలోచిస్తున్నది అని ప్రశ్నిస్తున్నారు.

నేడు రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి లబ్ధిదారుడికి, గ్రౌండ్ లెవెల్‌కి అందుతున్నాయి. ఎక్కడా పైరవీ లేకుండా, పూర్తి పారదర్శకంగా, అధికార పార్టీ అని చెప్పి ఎమ్మెల్యేలకు కోటాలు లేకుండా, ప్రతి పథకం కూడా అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నది అంటే దానికి కారణం ప్రభుత్వం పేదరికమే క్రైటీరియాగా తీసుకుని, తక్కువ కాలంలో ప్రజలకు అందజేస్తున్నదంటే ఆ ఘనత కేసీఆర్‌గారికి, టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని మనవి చేసుకుంటున్నాను.

ఈరోజు ఈ విధంగా బడ్జెటు రూపకల్పన చేయబడింది అంటే దాని వెనుకగల సంకల్పాన్ని మనం అర్థంచేసుకోవలసి ఉంది. ఇందులో ముందు చూపుంది, ధైర్యం ఉంది, ఒక విజన్ కూడా ఉందని నేను భావిస్తున్నాను. మనది ఏడు సంవత్సరాల అనుభవం కలిగినటువంటి రాష్ట్రం. డెబ్బై సంవత్సరాల అనుభవం కలిగిఉన్న రాష్ట్రాలతో పోల్చుకుంటే మనం చేపట్టిన ప్రతి పథకం కూడా భేష్‌అనిపించుకునే విధంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా మన రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు అభినందనలు తెలియజేసిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఈ రోజు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కూడా ఇబ్బందుల్లో ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది, అప్పుల్లోకి నెట్టబడుతున్నది అని కొంతమంది మాట్లాడుతున్నారు. ఇబ్బందులు ఉన్నప్పటికీ, మెరుగైన నిర్ణయాలు చేయవలసిన అవసరం ఉంది. పదునైన ఆలోచనలు చేయవలసిన అవసరం ఉంది. ఏ రంగాల మీదనైతే మనం ఖర్చు చేస్తున్నామో, ఆ రంగాల నుండి మనకు తిరిగి ఆదాయం సమకూరాలి. మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంగాని, రాష్ట్ర ప్రభుత్వం పెట్టే వ్యయానికి తగ్గట్లుగా రికవరీ ఏ విధంగా ఉంటుందో అని ప్రభుత్వం ఆలోచన చేసినట్లుగా నేను భావిస్తున్నాను. ముఖ్యంగా దేశీయ జీడిపిని ఒకసారి గమనించనట్లయితే ప్రస్తుత ధరల ప్రకారం మైనస్ 3.8 ఉన్నట్లుగా నివేదికలు చెబుతున్నాయి. రాష్ట్ర జీడిపి చూసినట్లయితే ప్లస్ 1.3 శాతం నమోదు అయింది. కాబట్టి వీటన్నిటిని పరిగణనలోకి తీసుకుని, ఇంత సాహసోపేతమైన బడ్జెట్‌కి రూపకల్పన చేసినట్లుగా నేను భావిస్తున్నాను.

ముఖ్యంగా కెసీఆర్ గారు దూరదృష్టితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం గురించి ముందు నుండే వారికి దృష్టిఉంది కాబట్టే కరోనా కాదు, ఎలాంటి క్లిష్టపరిస్థితులు వచ్చినా ఆర్థికంగా రాష్ట్రం తన కాళ్లమీద తాను నిలబడే విధంగా తెలంగాణ రాష్ట్రంలో వనరుల ఏర్పాటు జరిగిందని నేను ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. ఎందుకంటే ఈరోజు ప్రాజెక్టుల నిర్మాణం పైన పెట్టుబడులు పెట్టినా, రైతులకు పెట్టుబడుల రూపంలో ఇచ్చినా, రైతులకు బీమా రూపంలో ఇచ్చినా, లేదా రైతులకు రుణ మాఫీ విషయంలో సహాయం అందజేసినా, గ్రామాల్లో కుల వృత్తుల వారికి ఖర్చు చేసినా,

అదంతా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి, జీడిపి వృద్ధికి దోహదపడుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. సభలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు కూడా నేడు ఒకసారి గుర్తుచేసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ పార్టీ ఆ పార్టీ అనే భేదం లేకుండా, ప్రతి పథకాన్ని లబ్ధిదారుణ్ణే టార్గెట్‌గా చేసుకుని, ప్రతి లబ్ధిదారుడిని బిపిఎల్ కుటుంబం నుండి ఎపిఎల్ కుటుంబానికి తీసుకువచ్చే విధంగా ఈరోజు ప్రతి నియోజక వర్గంలో అన్ని రకాలుగా అభివృద్ధి అమలు జరుగుతున్నదనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. గత ఆరు సంవత్సరాల నుండి ఇప్పటి వరకు పెట్టిన పెట్టుబడులు అన్నీ కూడా శాశ్వత ప్రాతిపదికన ఖర్చు చేయడం జరిగింది. ఆ ఖర్చు నేడు మనకు మంచి ఫలితాలు అందిస్తున్నాయి. ప్రాజెక్టుల కొరకు అప్పుల రూపంలో తెచ్చి నిర్మాణం జరిపినా, పంటల రూపంలో తెలంగాణలో సమృద్ధిగా పండుతూ, భారతదేశం మొత్తం మన వైపు చూసే విధంగా, గర్వించదగిన స్థాయిలో ఉందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. నేడు తెలంగాణ రాష్ట్రం ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నదని అందరూ గర్వపడే విధంగా ఆ పథకాలు మనకు ఫలితాలను అందిస్తున్నాయని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

1.40 మ. అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి భారతదేశంలో తలసరి ఆదాయం కేంద్ర గణాంకాల ప్రకారం 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2,27,145 రూపాయలు ప్రత్యేకంగా తెలంగాణ తలసరి ఆదాయంగా కేంద్ర గణాంకాల శాఖ ఇటీవల ప్రకటించింది. అదే భారతదేశ తలసరి ఆదాయం 1,27,768 రూపాయలుగా ఉందని చెప్పడం జరిగింది. అంటే, భారతదేశ తలసరి ఆదాయంతో తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం పోల్చినప్పుడు 99,377రూపాయలు అధికంగా ఉందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. తెలంగాణ ప్రజలు ఆర్థికంగా స్వతంత్రులు అయ్యే స్థితికి ఈనాడు రాగలిగామంటే, మరికొద్ది రోజుల్లో, కొన్ని సంవత్సరాలుగా కలలు కన్నట్టుగా అన్ని వర్గాల ప్రజలు ఆత్మ గౌరవంతో బ్రతికే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని చూడాలన్న ఆశతో మీ ముందు నేను మాట్లాడడం జరుతున్నది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ముఖ్యంగా రెండు ప్రాధాన్యతలు ఉన్నాయి.

ఉద్యమ సమయంలో చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత ఆరు సంవత్సరాలు, ఈనాడు ఏడవ సంవత్సరం నడుస్తున్న సందర్భంలో వారు చేపట్టిన ప్రాధాన్యతలు రెండు కళ్లు. రెండు కళ్లలో ప్రధానమైన ఒక కన్నును వ్యవసాయం మీద పెట్టారు. వ్యవసాయానికి సంబంధించి విద్యుత్తు, రైతుబంధు, రైతుబీమా, రైతు పండించిన పంటను మద్ధతు ధరకు కొనుగోలు చేయడం, రుణమాఫీ, సకాలంలో నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, ఫామ్ మెకనైజేషన్, ముందస్తుగా ఫెర్టిలైజర్‌ను అందుబాటులో ఉంచడం, సాగునీటిని అందించడం, ల్యాండ్ డిజిటలైజేషన్ వంటివన్నీ ఒక కన్ను అయితే, రెండవ కన్ను ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల యొక్క సంక్షేమం. అంతే కాకుండా అనేక పథకాలు అగ్రవర్ణ పేదలు కూడా చాలా మంది పొందుతున్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు అగ్రవర్ణ పేదల్లో ఎన్ని పథకాలు వచ్చాయో, ఆ వర్గాలకు ఏమి వచ్చిందో ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, అల్పసంఖ్యాక వర్గాలు మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉన్నది. వారికి మరింత ప్రాధాన్యత ఇవ్వడంతోబాటు అగ్రవర్ణ ప్రజలకు కూడా ఈ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాలతోబాటు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులతోబాటు బీడీ కార్మికులు, బోదకాలు వ్యాధిగ్రస్తులు, ప్రత్యేకంగా గొర్రెల పంపిణీ పథకాన్ని పొందుతున్న గొల్ల కురుమ సోదరులు, మత్స్య కార్మికులు ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనేక వర్గాల ప్రజలు ఆర్థికంగా ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతో నిలబడగలుగుతున్నారని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను.

ఇదే కాకుండా ముఖ్యంగా ఒక విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎంతో గొప్ప మనసుతో చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఒకప్పుడు కేసీఆర్‌గారితో మేడారం సమ్మక్క సారక్క ఉత్సవాలకు వెళ్తున్న సందర్భంగా అదే దారిలో ఉన్న భాగ్య తాండాలో భానోతు కల్పన అనే గిరిజన అమ్మాయికి పెళ్లి సంబంధం కుదిరిన సందర్భంలో సమ్మక్కసారక్క అమ్మవారి దర్శనం తరువాత వారి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్దామని అంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు అక్కడికి రావడం జరిగింది. అక్కడికి వచ్చిన కేసీఆర్‌గారు, అమ్మాయి కట్నం కోసం పత్తి అమ్ముకుని నిల్వ చేసుకున్న డబ్బులు కాలిపోతే, కాలిపోయిన నోట్లు అన్నీ చూసి కేసీఆర్ గారు చలించిపోయి కంటతడి పెట్టారు. ఎందాకైనా కొట్లాడి కచ్చితంగా తెలంగాణ రాష్ట్రం సాధిద్దామని ఆనాడే చెప్పారు.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తరువాత కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టి, ఇటువంటి కడు బీద కుటుంబాల్లో పుట్టిన ఆడ బిడ్డల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు గుండె బరువు కాకుండా ఆత్మ గౌరవంతో బతికే విధంగా ఆర్థికంగా మద్ధతును ఇచ్చే విధంగా కళ్యాణలక్ష్మి పథకాన్ని తీసుకువస్తానని ఆనాడు ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటను ఈనాడు శాసనసభ్యునిగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. పార్టీలు, కోటాలు, వాటాలు, మీడియేటర్లు లేకుండా అన్ని వర్గాల ఇళ్లలో పుట్టిన ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకాన్ని అందజేస్తున్నారు. కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించి బీసి అప్లికేషన్లు ఎక్కువగా వస్తున్నాయని చెప్పి ప్రస్తుత బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు చేశారు. అందుకు ఈ ప్రభుత్వానికి నేను అభినందనలు తెలియజేస్తున్నాను. బీసీలకు సంబంధించిన ఎమ్‌బీసి కార్పొరేషన్‌కి మొట్టమొదటిసారిగా వెయ్యి కోట్ల రూపాయలను ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది.

గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా కేటాయింపులు ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. ఎస్టీలకు సంబంధించిన ట్రైకార్ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాలకు సంబంధించి మంచి కేటాయింపులు చేశారు. అన్ని తండాలకి, గ్రామ పంచాయతీలకు సంబంధించిన రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన కేటాయింపులు చేశారు. ఇది చాలా మంచి కార్యక్రమం. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా తెలంగాణ పల్లెల్లో ఉన్న 12,688 నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసిన తరువాత ప్రతి గ్రామ పంచాయతీని ఒక యూనిట్‌గా చేసుకుని మౌలిక వసతులకు సంబంధించి ఒకే రకమైన ప్రణాళిక సిద్ధం చేసుకుని నూటికి నూరు పాళ్లు ప్రతి గ్రామంలో అమలు అయ్యే విధంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రులు చేస్తున్న కృషికి నేను మరొకసారి అభినందనలు తెలియజేస్తున్నాను.

నేడు కొత్త పంచాయతీ రాజ్ చట్టాన్ని తీసుకొచ్చారు. నేను 2001 సంవత్సరంలో జెడ్‌పీటీసీగా పని చేస్తున్న సమయంలో 72, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆనాటి చట్టంపైన నాకు అవగాహన ఉంది. నేడు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పంచాయతీరాజ్ చట్టం ద్వారా గాంధీజీ గారు కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుంది. స్వరాజ్యం అంటే తెలంగాణ పల్లెల్లో, తెలంగాణ గ్రామ పంచాయతీల్లో ఉందనే విషయాన్ని నేను గర్వంగా చెప్పదలచుకున్నాను. ప్రతి గ్రామంలో అనేక మౌలిక వసతుల కల్పనతో బాటు గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి కేంద్ర ప్రభుత్వం 14వ ఆర్థిక మరియు 15వ ఆర్థిక సంఘం ద్వారా ఇవ్వబడిన డబ్బులకు సమానంగా రాష్ట్రప్రభుత్వం కూడా బడ్జెట్ నుండి నేరుగా నెల నెలా కేటాయింపులు చేయడం హర్షదాయకం. ఇటీవలి కాలంలో 15వ ఆర్థికసంఘం యొక్కనిధుల విడుదల సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి గ్రామ పంచాయతీలకు దాదాపు 699 కోట్ల రూపాయలు కోత విధించారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కోత విధించినప్పటికీ మన వాటా తగ్గకుండా ప్రతి పైసా కేసీఆర్‌గారి నాయకత్వంలో మన ప్రభుత్వం చెల్లించింది.

మన ప్రాధాన్యతలన్నీ పల్లెలు, గ్రామాలు. పల్లె సీమలు బాగుంటేనే రాష్ట్రప్రభుత్వం బాగుంటుందనే కారణాలతోనే

ఈ ప్రాధాన్యతలను చేపట్టడం జరుగుతుంది. ఇటీవలి కాలంలో మొన్నటి బడ్జెట్‌లో చరిత్రలో లేని విధంగా నిధులను కేటాయించారు. పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి గ్రామీణ సంస్థల మీద తమరికి (సభాపతిని ఉద్దేశించి) చాలా పరిజ్ఞానం ఉంది. 72, 73 రాజ్యాంగసవరణను మొదలుకుని ఇప్పటి వరకు దేశంలోని ఏ రాష్ట్రప్రభుత్వం కూడా బడ్జెట్‌లో స్థానిక సంస్థల బలోపేతానికి ముఖ్యంగా మండలపరిషత్తు, జిల్లాపరిషత్తు వ్యవస్థలు వచ్చిన తరువాత మొట్టమొదటిసారి బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయంటే, అది కేసీఆర్ గారు మరియు హరీష్‌రావు గారి నాయకత్వంలోనే అని నేను గర్వంగా చెప్పదలచుకున్నాను.

జిల్లా పరిషత్తులకి, మండల పరిషత్తులకి కేటాయించిన 500 కోట్ల రూపాయలు గ్రామీణ ప్రాంతంలో మిగిలిపోయిన మౌలిక వసతులు ఏ పథకానికి గాని, ఏ గ్రాంటుకి గాని పొంతన లేని పనులు చేయడానికి కచ్చితంగా ఉపయోగపడుతుంది. గ్రామీణ సంస్థలను బలోపేతం చేసే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని మొదలు పెట్టిందని నేను తెలియజేస్తున్నాను. మొదటిసారి నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ఎప్పుడెప్పుడు నిధులు వస్తాయా అని ఎదురు చూస్తున్నాను. నేను వ్యక్తిగతంగా మరియు శాసనసభ్యుల తరపున ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్‌గారికి, ఆర్థిక శాఖామాత్యులు హరీష్‌రావు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

1.50 మ. మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు ఈ టర్మ్‌లో రూ.5 కోట్లు అభివృద్ధి నిధుల క్రింద బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రాష్ట్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ఉన్నట్లు దేశంలో ఎక్కడా లేవు. మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలలో ఎమ్మెల్యేలు ఆత్మగౌరవంతో పాలన చేయగలుగుతున్నారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలు ఎమ్మెల్యే సొంత ఇంటికి రాలేకపోవచ్చు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అందరూ వచ్చే అవకాశం ఉంటుంది, తద్వారా అధికారులు కూడా వస్తుంటారు కాబట్టి అభివృద్ధి సకాలంలో జరుగుతుంది. ఇది మంచి నిర్ణయం. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్తు బిల్లుకు సంబంధించి క్లారిటీ లేదు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేలందరి తరపున ఆర్థిక శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. విద్యుత్తు బిల్లు కూడా ప్రభుత్వ చెల్లింపులద్వారా చెల్లించాల్సిదింగా కోరుతున్నాను. ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు నిర్మించడం జరిగింది. ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి తప్పకుండా ఈ పాయింట్‌ను నోట్ చేసుకుని విద్యుత్తు బిల్లుల చెల్లింపులు ప్రభుత్వం తరపున చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. సి.ఎమ్. దళిత్ ఎంపవర్‌మెంట్ స్కీమ్ అనేది ముఖ్యమంత్రిగారి యొక్క ఆలోచన. గతంలో ఎకనామికల్ సపోర్ట్ స్కీమ్స్ వివిధ రూపాలలో ప్రభుత్వాలు ఇచ్చాయి. మన రాష్ట్రంలో బాగా అమలయ్యాయి. కానీ, రూ.50,000, లక్ష రూపాయలు సబ్సిడీ ఒక కుటుంబానికి ఇవ్వడం ద్వారా వారు పూర్తిగా ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఆ నిధులు సరిపోవడం లేదని ప్రాక్టికల్‌గా క్షేత్రస్థాయిలో ఉన్న అనుభవం వల్ల చెబుతున్నాను. వెయ్యి కోట్ల రూపాయలు సి.ఎమ్. దళిత్ ఎంపవర్‌మెంట్ స్కీమ్ క్రింద ఏర్పాటు చేయడం అంటేనే అది ఒక చరిత్ర. ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి ప్రత్యేకంగా దళితుల మీద ఉన్న కన్సర్న్‌కి ఇది ఒక నిదర్శనంగా నేను భావిస్తున్నాను. కుటుంబాలు మళ్లీ ఎదురుచూసే పని లేకుండా పూర్తిగా ఆర్థికంగా నిలబడే విధంగా స్కీమ్‌లను డిజైన్ చేసే విధంగా ప్లాన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా బ్యాంకు కాన్‌సెంట్ అనేది ఒక పెద్ద సమస్య. ఇటీవల కాలంలో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా చాలా పైలట్ ప్రాజెక్టులు వచ్చాయి. బ్యాంకు కాన్‌సెంట్ బెనిఫిషరీకి సంబంధం లేకుండా స్కీమ్‌లు డిజైన్ చేసి ఇంప్లిమెంట్ అవుతున్నాయి. ఇది ఆర్థిక శాఖ మంత్రిగారికి తెలుసు. తప్పకుండా ఆ విషయాన్ని ఆలోచించాలని నేను కోరుతున్నాను.

వ్యవసాయం బాగుంటే తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం పండుగలా ఉంటుంది. కరోనా సమయంలో

కొన్ని రంగాలు దెబ్బతిన్నాయన్న వార్తలు చాలా చూశాము. కరోనా ప్రభావం ఏ మాత్రం లేకుండా ఆత్మగౌరవంతో తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెట్టిన ఏకైక రంగం వ్యవసాయ రంగం కాబట్టి రైతుల యొక్క పాదాలకు నేను ప్రత్యేకంగా తలదించి నమస్కారాలు తెలియజేస్తున్నాను. మొక్కవోని దీక్షతో ఎటువంటి ఒత్తిళ్లకిలోనూ కాకుండా వ్యవసాయ రంగం నిలబడింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వ్యవసాయ రంగం నిలబెట్టిందని గర్వంగా చెప్పదలచుకున్నాను. తమరు వ్యసాయశాఖ మంత్రిగా గతంలో పని చేశారు. మీకు నేను చెప్పే సాహసం చేయను. కానీ, కొన్ని అంకెలు మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తాను. 2014-15వ సంవత్సరంలో కోటి నలభై ఒక్క లక్షల ఎకరాలు సాగు యోగ్యమైన విస్తీర్ణం ఉంటే ప్రస్తుతం రెండు కోట్ల అయిదు లక్షల పైచిలుకు ఎకరాల సాగు యోగ్యమైన విస్తీర్ణం అయిందంటే దాని వెనుక ఎన్ని వేల గంటల ఆలోచనలు ఉండాలి, ఎంత విజన్, చిత్తశుద్ధి ఉండాలి. ఒక నిర్ణయం ప్రకటించడం గొప్పకాదు. దాన్ని అమలు పరచడం గొప్ప. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో జరుగుతున్న ప్రభుత్వంలో పని చేసే మంత్రులందరూ, శాసనసభ్యులందరూ, అధికారులందరూ ఎంత కష్టపడితే ఈ పథకాలన్నీ గ్రౌండ్‌కు చేరాయో ఆలోచించాలి? ఎంత కష్టపడితే ఆరేళ్ల కాలంలో ఇంత అభివృద్ధి సాధ్యమైందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఆనాడు 69వ ఉద్యమం జరిగినప్పుడు తెలంగాణ రాష్ట్రం వచ్చి ఉండి ఉంటే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి అప్పటికే నాయకత్వం వహించే వయస్సు ఉండి ఉంటే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉండేది? తెలంగాణ రైతుల కుటుంబాలలో ఎంత వెలుగు వెలిగేది, వారి పిల్లలు దేశవిదేశాలలో ఎంత పెద్ద కంపెనీలను నడిపే స్థాయికి వచ్చేవారో ఒక్కసారి సభ ఆలోచించాలి, సభ ద్వారా ప్రజలు కూడా ఆలోచించాలని తెలియజేస్తున్నాను. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు నాకు ఒక అవకాశం ఇచ్చారు. ఆ అనుభవంతో ఒక మాట మీ దృష్టికి తీసుకొస్తున్నాను. తెలంగాణ సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఇచ్చిన గణాంకాల ప్రకారంగా 2014-15వ సంవత్సరానికి నేటికి చూస్తే పంటల కొనుగోళ్లు రెండింతలు పెరిగింది. దిగుబడి రెండింతలు వచ్చింది. అందుకే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భలోపేతం అయిందని చెప్పదలచుకున్నాను. రైతుబంధు తీసుకునే లబ్ధిదారులే 60 లక్షల పైచిలుకు మంది ఉన్నారు. ఇంకా పోడు వ్యవసాయం చేసే వాళ్లు, అసైన్‌మెంట్ భూములలో వ్యవసాయం చేసే వాళ్లు, పోరంబోకు భూముల్లో వ్యవసాయం చేసే వాళ్లు, చెరువు శికాలపై ఆధారపడి చిన్నా చితకా కుటుంబాలు ఉన్నాయి. వాళ్లు పండించే పంట కూడా ఉత్పత్తే కాబట్టి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను భలోపేతం చేయడానికి అవి కూడా ఉపయోగపడతాయి. మనకు పాఠాలు నేర్పే పరిస్థితిలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఉన్నది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన కొత్తలో మొదటి రెండు మూడు సంవత్సరాలలో హర్యానా, పంజాబ్ రాష్ట్రాల గురించి మాట్లాడుకునేవారు. వరి పంట విషయంలో అత్యధిక దిగుబడి గురించి మాట్లాడుకున్నాము. ఎఫ్‌సిఐ మీటింగులో మాట్లాడేటప్పుడు ఆ రాష్ట్రాల గురించే మాట్లాడేవాళ్లు. తెలంగాణ రాష్ట్రం పదం వచ్చేది కాదు. రాష్ట్రం వచ్చిన తర్వాత సుమారు నాలుగేళ్ల కాలంలోనే మొత్తం జరిగిన మార్పును గుర్తు చేస్తున్నాను. కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎఫ్‌సిఐ మీటింగు జరిగితే తెలంగాణ రాష్ట్రం గురించి అనేక రకాల ఆదర్శవంతమైన నిర్ణయాలను పరిగణనలోకి తీసుకునే పరిస్థితికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందని తెలియజేస్తున్నాను.

ఇటీవల కాలంలో మద్దతు ధర గురించి చర్చ జరిగింది. కరోనా కాలం అయినప్పటికీ ప్రతి పంటను ప్రతి గింజను ముఖ్యమంత్రిగారు ఎంతో ధైర్యం చేసి కొనుగోలు చేయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి నష్టమైనా, నష్టంగా భావించకుండా రైతులకు సేవ చేయాలన్న దృక్పథంతో కేసీఆర్‌గారు గొప్ప నిర్ణయం తీసుకున్నందున నిన్నటి వరకు కూడా కొనుగోలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మద్దతు ధర కచ్చితంగా ఉంటుందని మొన్న కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. కేంద్ర వ్యవసాయ చట్టాలు ఎటువైపుకు దారి తీసినా సుప్రీమ్ కోర్టు స్టే ఇచ్చింది కాబట్టి దాని ఎఫెక్ట్ ఏ రూపంలో ఉన్నా తెలంగాణ రాష్ట్ర రైతులకు రక్షణ కవచంగా తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్‌గారి ఉంటారని చెప్పారు. ఎంత పెద్ద మనసు ఉంటే రైతుల పట్ల ఎంత కన్సర్న్

ఉంటే ఆ మాట వస్తుందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. మద్ధతు ధరతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో మార్కెట్లు కూడా ఉంటాయని తెలియజేశారు. ఇది గొప్ప నిర్ణయ రైతులందరూ పండుగ చేసుకుంటున్నారు. బడ్జెట్ విషయంలో ఇవన్నీ ఎందుకు మాట్లాడాల్సి వస్తుందంటే ఇవన్నీ కూడా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండడానికి ఆపద కాలంలో విపత్కర పరిస్థితుల్లో దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలతో పోటీ పడుతున్నామంటే అది వ్యవసాయ రంగం వల్లనే అని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.

2020-21వ సంవత్సరంలో 61 లక్షల ఎకరాలలో కాటన్ పంటను వేయడం జరిగింది. ఎంత బాధ అనిపిస్తుందంటే, మాట్లాడే వాళ్లు చాలా మాట్లాడుతారు. ప్రాక్టికల్‌గా వచ్చేసరికి ప్రభుత్వం కొనుగోలు చేస్తే జరిగే నష్టాల గురించి ఎవరూ మాట్లాడరు. ప్రభుత్వానికి సంబంధించి ఎక్కడైనా లోటుపాట్లు వస్తే విమర్శించే ప్రయత్నం చాలా చేస్తారు. అంత మాత్రాన ప్రభుత్వం దానికి డైవర్ట్ కావాల్సిన అవసరం లేదు. దేశంలో అత్యధిక వరి పంట సాగు చేసిన రాష్ట్రం తెలంగాణ. అదే విధంగా కాటన్ పంటను అత్యధికంగా పండించే రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం రెండవ స్థానంలో ఉన్నది.

2.00 మ. వరదలు వచ్చినప్పుడు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు దేశ వ్యాప్తంగా కాటన్ కొనుగోలు చేయడం జరుగుతుంది. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో పండే పత్తి పంటల్లో మన దగ్గరే చాలా స్థిరమైన నాణ్యతగల కాటన్ ఉత్పత్తి జరుగుతుంది. దీనికి సంబంధించి గతంలో ప్రభుత్వాలు లెక్కలు ప్రకటించాయి. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం, మహబూబ్‌నగర్ వరకు నాణ్యమైన కాటన్ ఉత్పత్తి జరుగుతుంది. మన దగ్గర కాటన్ కొనుగోలు చేసిన సందర్భంలో డ్యామేజ్ వచ్చిందనే పేరుపైన కరోన వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోళ్లన్నీ మధ్య ధరకు కొనుగోలు చేస్తే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సిసిఐ మాత్రం ప్రకటించిన మద్దతు ధర 20, 25 శాతం కాంటాలు అయిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో అప్రకటితంగా రూ.210/-లు తగ్గించింది. పత్తి రైతుల కొంప ముంచే ప్రయత్నం చేశారు. మన రాష్ట్రంలోని 61 లక్షల ఎకరాలలో 320 లక్షల వేల పత్తి ఉత్పత్తి జరిగింది. వరదలు మన రాష్ట్రంలోనే కాదు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో కూడా వచ్చాయి. అక్కడ మాత్రం తగ్గింపు చేయలేదు. ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్ వంటి ప్రాంతాలలో రూ.210/-లు తక్కువ చేయడం వలన గ్రామంలో పత్తి పండించిన రైతులు కేవలం మధ్య ధరకు తగ్గించి కొనుగోళ్లు చేయడం ద్వారా 1500 కోట్ల రూపాయల నష్టం జరిగింది.

శ్రీమతి సోనియా గాంధీ గారు ఒకప్పుడు వరంగల్‌కు వచ్చినప్పుడు తెలంగాణను 'సూసైడ్స్ బౌల్ ఆఫ్ ఇండియా' అని అన్నారు. ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం రూపు మార్చుకొని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా, రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా పేరు పొందింది. ఈ విధంగా అనేక అంశాలలో మన తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉన్నది.

మిస్టర్ స్పీకర్:- చాలా సమయం అవుతుంది, త్వరగా ముగించండి.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి :- ఇలా చెప్పుకుంటూ పోతే చాలా అంశాలున్నాయి. దయచేసి ఒక పది నిమిషాలు సమయం ఇవ్వండి. నేను కొత్త శాసనసభ్యుడిని. శిక్షణలో ఉన్నాను. కాబట్టి కొంత సమయాన్ని ఎక్కువగా తీసుకుంటాను. కరోన సమయంలో రైతుబంధు పథకాన్ని ఒక్క రోజు కాదు కదా ఒక గంట కూడా ఆపలేదు. ప్రభుత్వ ప్రాధాన్యతలు మరొక్కసారి గుర్తు చేస్తున్నాను. ఈరోజు రుణమాఫీ గురించి రైతులు సంబరపడుతున్నారు. లేటు అయినా ఆపద కాలంలో దాదాపు రూ.5,225 కోట్లు రుణమాఫీకి ఇవ్వాళ ప్రభుత్వం పద్దు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ముఖ్యంగా డెయిరీ డెవలప్‌మెంట్ గురించి మాట్లాడాలి. ఎందుకంటే పంట గురించి మాట్లాడితే, పాడి గురించి మాట్లాడాలి. పాడి, పంట గురించి కలిపి మాట్లాడితేనే తెలంగాణ ప్రాంతానికి మనకు సౌభాగ్యం, సుభిక్షం. ఒకప్పుడు అప్పుల్లో కూరుకుపోయిన విజయ డెయిరీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన సందర్భంగా

లాభాల్లోకి వచ్చిందంటే ప్రభుత్వ రంగ సంస్థల పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న కన్సర్న్ మరొక్కసారి నేను సభ దృష్టికి తీసుకొస్తున్నాను. మనం ఎట్లా కాపాడుకోవాలో ఒకసారి చెప్పాలి. మిగతా ప్రభుత్వ సంస్థల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్న అనేక సంస్థలు ఎప్పుడు అమ్ముదామా, ఏ పద్ధతిలో ఆ బాధ్యతల నుంచి తప్పుకుందామా అని ఆలోచిస్తున్నాయి. మరొక వైపు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రం ప్రభుత్వ రంగ సంస్థల పైన పెట్టిన దృష్టి పెడుతున్నారు.

కొంతమంది మాట్లాడారు. నాకు చాలా బాధ అనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో చేప పిల్లలు ఇస్తారా, గొర్రె పిల్లలు ఇస్తారా, బర్రెలు ఇస్తారా అని కొన్ని పార్టీలు ఏదో ఊత పదంలాగా మాట్లాడుతున్నారు. ఇవ్వాళ ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లోటు రూ.45,000 కోట్లు చూపించినప్పటికీ కూడా ఈ పథకాలను అమలు చేయొద్దని అంటారా అని మీద్వారా వారిని అడగదలచుకున్నాను. ఏ పథకాన్ని ఆపాలని అంటున్నారో వారు చెప్పాలి? ఏ పథకం ప్రాధాన్యత లేదో చెప్పాలి? కేవలం టీఆర్ఎస్ ప్రభుత్వానికో, టీఆర్ఎస్ పార్టీ సభ్యులకో ఉపయోగపడే పథకం ఏది ఉందో దానిని రద్దు చేయమని చెప్పాలి తప్ప, ఎలాగో టీవీలు, పత్రికలు ఉన్నాయని మాట్లాడే ప్రయత్నం చేయొద్దు. నూతన సభ్యుడిగా నేను మీ దృష్టికి కొన్ని అంశాలను తీసుకొస్తున్నాను. ముఖ్యంగా విద్యారంగ చరిత్రలో నూతన పథకం కోసం ఇవ్వాళ రూ.4000 కోట్లు పద్దులో పెట్టారు. నేను అందుకు స్వాగతిస్తున్నాను.

నా ఉద్దేశం ఏమిటంటే, ప్రభుత్వ పాఠశాలలో సక్సెస్ పాఠశాలలు ఇదివరకే నిర్ణయించబడినవి. ప్రతి మండలాన్ని ఒక యూనిట్‌గా భావించి, దానికి ప్రాధాన్యత కల్పించడం జరిగింది. ఆ విధంగా సక్సెస్ అయిన పాఠశాలలను ప్రాధాన్యతలో పరిగణనలోకి తీసుకుని పాఠశాలకు వస్తే దేవాలయాన్నే మరిపించే విధంగా స్కూళ్లలో మౌలిక వసతుల కల్పన, గ్రీనరి డెవలప్‌మెంట్, నీటి సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం, ఎలక్ట్రిసిటీ, ఫర్నీచర్ ఇష్యూస్, పెయింట్స్ ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ విధంగా పిల్లలకు ఆహ్లాదకర వాతావరణ ఉండి పాఠశాలలకు వచ్చే విధంగా ఈ పథకాన్ని రూపకల్పన చేయాలని మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వ పాఠశాలలను నడపడానికి మన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

ముఖ్యంగా ఆర్టీసి విషయంలో మాట్లాడక తప్పదు అధ్యక్షా. ఒకప్పుడు ఆర్టీసీని అమ్ముకుంటున్నారని అన్నారు. కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రభుత్వం ఆర్టీసిని తినేసిందన్నారు. అప్పుల పాలైంది, ఇక దాని పనే అయిపోయిందన్నారు. రేపో, మాపో వేలం వేస్తున్నారని అనేకసార్లు ప్రకటనలు చేశారు. ఇవ్వాళ ఏమైంది అధ్యక్షా? ఒక సంకల్ప బలం ఉన్నది కాబట్టే ఈరోజు ఆర్టీసిని నిలబెట్టుకున్నాం. ఇవ్వాళ తెలంగాణ ఆర్టీసి అంటే, తెలంగాణ పేద ప్రజల యొక్క రవాణాకు సంబంధించిన ఆత్మ గౌరవ బండి. అది పేదల బండి. పేదల బండి ఆగొద్దు. దానిపైన ప్రభుత్వం అంత ప్రాధాన్యత ఇచ్చిందని నేను తెలియజేస్తున్నాను. దాదాపు రెండు పద్దుల్లో రూ.3,000 కోట్లు ఆర్టీసిని నిలబెట్టుకోవడానికి కేటాయించడమనేది చాలా గొప్ప విషయం. ఆర్టీసిలో ఉన్న వారి ఉద్యోగాలే పోతాయన్నారు. అలా చాలా మంది చాలా స్టేట్‌మెంట్‌లు ఇచ్చారు. ప్రభుత్వాన్ని విమర్శించే కొన్ని రాజకీయ పార్టీల సభ్యులు బయట చాలా మాట్లాడారు. వారి దీక్షలలో తప్పుడు సమాచారం ఇచ్చారు. నేను అంటున్నాను, ఈరోజు ఆర్టీసిలో పనిచేస్తున్న వారి ఉద్యోగాలు ఎక్కడికి పోయాయి? కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రభుత్వం వారికి ఉద్యోగ భద్రత కల్పించింది. ఉద్యోగ భద్రతే కాదు, ఆర్టీసి ఆస్తిని అమ్మకుండా, ఎక్కడా బ్యాంకు రుణంలో ఆస్తిని కుదవబెట్టకుండా ప్రభుత్వం రూ.3,000 కోట్లు ఇచ్చే ప్రయత్నం చేస్తోంది.

(సభ్యులు శ్రీధర్‌బాబు గారి నుండి అంతరాయం)

శ్రీధర్‌బాబు గారూ, మీ టైం వచ్చినప్పుడు మాట్లాడండి. ఇవన్నీ మీ పుణ్యమే కదా సార్? ఇవ్వాళ ఇవన్నీ

మాట్లాడగలుగుతున్నామంటే, మీరు వదిలిపెట్టిన సమస్యలే కదా? అలాగే రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి 8000 పైచిలుకు కోట్ల రూపాయల పద్దును బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. తెలంగాణ వచ్చిన తరువాత ఇంకా రోడ్లను అభివృద్ధి చేయవలసిన అవసరముంది. చాలా దిక్కులా బ్రిడ్జీలు, అండర్‌పాస్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. తప్పకుండా ఆ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని మేము భావిస్తున్నాం. ఇందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాం.

మా నర్సంపేట నియోజకవర్గానికి సంబంధించి రోడ్ల సమస్య చాలా తీవ్రంగా ఉన్నది. ప్రభుత్వాన్ని, ఆర్ అండ్ బి శాఖ మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను. పద్దు పెద్దగానే ఉన్నది. నర్సంపేట నియోజకవర్గ రోడ్ల దుస్థితిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి వాటిని అభివృద్ధిపరచాలని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. ఈరోజు బడ్జెట్ మీద చర్చ జరగకుండానే పత్రికలలో వారు కామెంట్ చేశారు. వారు ఏమి మాట్లాడదలచుకున్నారో, వారి మనసులో ఏమి ఉందో, వారి ఆలోచనలో ఏమి ఉందో చాలా స్పష్టంగా బయటికి వచ్చింది. నేను మీద్వారా వారిని అడగదలచుకున్నాను. ఇవ్వాళ ఇంప్లిమెంట్ అవుతున్న పథకాలలో గాని, ప్రవేశపెట్టిన 2 లక్షల 30 వేల పైచిలుకు బడ్జెట్ కేటాయింపుల్లో గాని వారు చెప్పిన ప్రాధాన్యతలు ఏమైన తప్పినయా? ఇంకేమైన ప్రజలు కోరుకునే ప్రాధాన్యతలు తప్పినాయా? ఒకసారి దానిపైన చర్చ పెట్టాలని కోరుతూ, కొన్ని అంశాలు మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈరోజు అన్ని రకాల ఆసరా పెన్షన్స్ ఇస్తున్నాం. ఇవ్వాళ బడ్జెట్ భారమైందని దానిని ఆపమంటారా? రూ.40,000 కోట్ల లోటు ఉందని ఆపమంటారా?

2.20 మ. అదే విధంగా నిర్మాణం అవుతున్న ప్రాజెక్టులను ఆపమంటారా? లేదా రైతు బంధు పథకాన్ని, రైతు బంధు ప్రీమియం ఆపమంటారా? ఏస్సీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన పథకాలు ఉన్న పథకాలను implement చేయడంతో పాటుగా కొత్తగా కేటాయింపులు చేసిన వాటిని తగ్గించమంటారా? లేదా ఉచిత గురుకుల విద్యా, పేద విద్యార్థులకు సన్న బియ్యం, 24 గంటల విద్యుత్తు, Fish seed, Sheep units తగ్గిద్దావంటారా, వీటిపైన మాట్లాడాలి తప్ప, ఊరికే మాట్లాడి తప్పించుకుంటాం అంటే కుదరదు. ముఖ్యంగా అనేక పథకాలు కూడా ఈరోజు ఇందులో పొందుపరచడం జరిగింది. కొత్త visionతో అన్ని వర్గాల ప్రజలకు ఉంచబడిన అవసరాలను దృష్టిలో పెట్టుకుని పద్దును సభలో పెట్టారని నేను భావిస్తున్నాను. కావున ప్రత్యేకంగా నాకు అవకాశం ఇచ్చినందుకు ముఖ్యంగా ఈ బడ్జెటు ప్రజలకి పేద వర్గాలకి దళిత మైనార్టీ, గిరిజన బలహీన వర్గాలకి, ముఖ్యంగా రైతులకు వ్యవసాయానికి సబంధించి special focus చేసినటువంటి బడ్జెట్‌గా నేను భావిస్తు బడ్జెట్ రూపకల్పనలో పాల్గొన్న గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వారి దిశానిర్దేశం మేరకు పాల్గొన్న గౌరవ ఆర్థిక శాఖామాత్యులకు అదేవిధంగా ఆర్థికశాఖ సెక్రటరీగారికి అందరిని కూడా పేరుపేరున అభినందనలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- చివరగా రఘునందన్ రావుగారు దయచేసి ఇంతవరకు మీరు చూశారు, సమయాన్ని సద్వినియోగ పరచుకోవాల్సిందిగా నా విజ్ఞప్తి. ఎందుకంటే సభ్యుల సంఖ్యను బట్టి సమయాన్ని కేటాయిస్తున్నాను. అటు కాంగ్రెస్ సభ్యులకు గాని, యంఐయం సభ్యులకు మరియు తమరికి, తమరు అడ్వకేట్ కాబట్టి తమరికి నేను ఎక్కువ చెప్పాల్సిన అవసరం ఉండదనుకుంటాను. దయచేసి సహకరించండి.

శ్రీ యం. రఘునందన్ రావు (దుబ్బాక):- నాపైన మీకు ఉన్న గౌరవానికి ధన్యవాదాలు అధ్యక్షా, 2020-2021 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశ పెట్టిన గౌరవనీయులు ఆర్థిక శాఖామంత్రివర్యులు వారు ప్రతిపాదించిన రూ.2,30,825 కోట్ల వ్యయాన్ని ప్రతిపాదించిన సందర్భంగా మాట్లాడడానికి అవకాశం కల్పించిన తమరికి మరోకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రపంచం మొత్తం కరోనాతో కునారిల్లిపోయి, ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైన ప్రస్తుత పరిస్థితుల్లో అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలన్ని కూడా అప్పులు కట్టుకోలేక ప్రజల ఆర్థిక

స్థితిగతులను ఏ విధంగా మెరుగుపరచాలని ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో మాత్రం తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయాన్ని పెంచినట్లు చూపించినందుకు గౌరవ ఆర్థిక శాఖామంత్రివర్యులు హరిష్‌రావుగారిని అభినందిస్తూ, అప్పులనే ఆదాయంగా చూపించారా? లేదా ప్రపంచానికి మన బడ్జెట్ మార్గదర్శకంగా ఉంటుందా అనే విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పే సందర్భంలో చెప్పాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా అంకెలను చూస్తే మాత్రం అబ్బో అనాలనిపిస్తుంది కానీ ఆచరణ విషయంలో ఆయా పథకాలకు నిధులను విడుదలచేసేటప్పుడు అబ్బే అంటారా, లేదా వారు ప్రతిపాదించినట్లు అబ్బో అనే రీతిలో ఇస్తారో చూడాలి. నాకంటే ముందు అనేక మంది గౌరవ సభ్యులు అనేక సలహాలు, సూచనలు చేశారు. నాకు ఇచ్చిన సమయం చాలా తక్కువగా ఉంది కనుక పెద్దలు గౌరవ సభ్యులు మాట్లాడినప్పుడు రెండు, మూడు విషయాలు తమరి దృష్టికి తీసుకువచ్చారు. నేను కూడా తమరి ద్వారా ఆర్థిక మంత్రివర్యుల దృష్టికి కొన్ని అంశాలను తీసుకురా దలుచుకున్నాను. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో గౌరవ సభ్యులు పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డిగారు కొంత మంది గౌరవ సభ్యులు బయట టీవీల్లో, పేపర్లలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఆ వాస్తవాలను తమరి ద్వారా సభ్యుల దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. అప్పులు లేవని ఒకవేళ ఆర్థిక మంత్రిగారు చెప్పదలచుకుంటే లేవని చెప్పండి. ఉన్న అప్పులను మీరు చూపించినవే మేము చదివితే మీరు ఇబ్బంది పడితే లేదా మీడియా ముందు మాట్లాడితే మేము ఏం చేయలేము.

ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రం 2.45లక్షల కోట్ల అప్పుల్లో ఉందనేది గతంలో పెట్టిన బడ్జెట్ ద్వారా మనకు అవగతమవుతోంది. గౌరవ సభ్యులు పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డిగారు గమనించాల్సింది గానీ లేదా సభ ద్వారా నేను వారికి విజ్ఞప్తి చేయదలచిన అంశం ఏమంటే ....

మిస్టర్ స్పీకర్:- రఘునందన్‌రావు గారు దయచేసి వారు ఎంతసేపు మాట్లాడినా సభ్యుల పేరు తీసుకోలేదు, తమరు కూడా పేరు తీసుకోకుండా మాట్లాడండి.

శ్రీ యం. రఘునందన్ రావు:- తప్పకుండా అధ్యక్షా, ఈ సంవత్సరం బడ్జెట్ పూర్తయ్యేటప్పటికి సుమారు 3.5లక్షల కోట్ల వరకు అప్పు పెరుగుతున్నట్లు గణాంకాల్లో కనబడుతున్నాయి. 2019-20వ సంవత్సరంలో మన రాష్ట్రం ప్రభుత్వం కట్టిన అప్పులు 45,740కోట్ల రూపాయలను అప్పుగా చెల్లించారు. దానికి అదనంగా వడ్డీ 14,386 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లించారు. 2019-20వ సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం తను గతంలో తీసుకున్న అప్పులకు చేసిన చెల్లింపు 60,126 కోట్ల రూపాయలు, ఈ సంవత్సరం 2020-2021 సంవత్సరం ప్రతిపాదించిన బడ్జెట్‌లో Principal amount మాత్రం గణనీయంగా తగ్గించి చూపించారు. 9,139 కోట్ల రూపాయలు మాత్రమే Principal amount లో కట్టినట్లుగా చూపించారు. గతంలోనే 45,749 కోట్ల రూపాయలు 2019-20వ సంవత్సరంలో కట్టినట్లు చూపించారు. అది ఎలా సాధ్యమవుతుంది. లోన్ ఇచ్చిన సంస్థలు ఎలా ఒప్పుకుంటాయనేది గౌరవ మంత్రిగారు తెలియజేయాలని తమరిద్వారా కోరుతున్నాను.

ఈ సంవత్సరం వడ్డీ అంచనా 17,584 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని ప్రతిపాదిత బడ్జెట్‌లో చూపించారు. అప్పు ఇచ్చిన ఏ సంస్థ అయిన 2019వ సంవత్సరంలో సుమారు 45వేల కోట్ల రూపాయలు కట్టి ఈ సంవత్సరం 9వేల కోట్ల రూపాయలు చెల్లిస్తామంటే ఏ సంస్థ అంగీకరిస్తుందని నేను అనుకోను, కాబట్టి ఈ అంచనాలో ఎక్కడో చిన్న పొరపాటు జరిగిందేమో గౌరవ ఆర్థిక మంత్రివర్యులు పరిశీలించాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

ప్రతిపక్ష సభ్యులకు ఇంకా వేరే ప్రాధాన్యతలు ఉంటే సూచనలు ఇవ్వండి రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడానికి సిద్ధంగా ఉందని సభలో నాకంటే ముందు

మాట్లాడిన కొంత మంది గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వినబడిన అంశం.

కరోనా మహమ్మారి వచ్చిన ప్రస్తుత పరిస్థితులలో శాస్త్రవేత్తలు కష్టపడి శ్రమించి తయారు చేసిన వ్యాక్సిన్ల విషయంలో, నిన్న ఈరోజు దినపత్రికల్లో చూసిన అంశాన్ని తమరి ద్వారా ఆర్థిక మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మొత్తం దేశంలోనే 17.05 శాతం వేస్టేజ్‌తో కరోనా వ్యాక్సిన్‌ను అత్యధికంగా వేస్ట్ చేస్తున్నటువంటి రాష్ట్రంగా మన తెలంగాణ రాష్ట్రం దినపత్రికల్లో ప్రచురితమవడమనేది కొంచెం ఇబ్బందిగా అనిపించింది. రెండవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ 11.03శాతం, మహారాష్ట్ర 9.3శాతం ఉన్నట్లుగా గణాంకాలు కనబడుతున్నాయి. కష్టపడి మన హైదరాబాదీయులు, హైదరాబాద్ చుట్టు ఉన్న కొన్ని ఫార్మా కంపెనీలు వ్యాక్సిన్ తయారు చేసి ప్రపంచాన్ని మనం అందిస్తున్న ఈ తరుణంలో ఈ వృధాను కొంచెం తగ్గిస్తే బాగుంటుందనేది నా విజ్ఞప్తి.

వైద్య ఆరోగ్య రంగానికి పోయిన బడ్జెట్ కంటే ఈ సంవత్సరం 110 కోట్ల రూపాయలు ఎక్కువగా కేటాయింపులు చేసినందుకు గౌరవ మంత్రిగారిని అభినందిస్తున్నాను. వైద్యవిధాన పరిషత్‌కు కోటి రూపాయలను గత ఆర్థిక సంవత్సరంలో కేటాయించారు. మరీ ఎందుకో గౌరవ మంత్రిగారు కరోనా మహమ్మారి ఉన్న సందర్భంలో శస్త్రచికిత్సకు డిస్పోజబుల్ వస్తువులకు, కిట్ల కొనుగోలు విషయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్తుకి ఈ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడాన్ని తమరి ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే కరోనా సెకండ్‌వేవ్ మొదలైంది టెస్టులు ఎక్కువగా చేయాలి కరోనా మహమ్మారి నుంచి ప్రజల్ని కాపాడాలనే అంశం గత రెండుమూడు రోజులుగా చర్చకు జరుగుతుంది. గత ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఒక కోటి రూపాయలు కేటాయించి ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు వస్తాయేమో దయచేసి ఆ విషయంలో ఆలోచించాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

తెలంగాణ వ్యవసాయ ప్రాంతం దీనిలోపల అనేక కొత్త ప్రాజెక్టులను రూపకల్పన చేశాం, నిధులు కేటాయించాం చెబుతూ వచ్చారు. అందుకు ఒక రకంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తునే, వచ్చినటువంటి డబ్బులో కేటాయించిన ఒక రూపాయిలో 47పైసలు కేవలం ఒకేఒక ప్రాజెక్టుకి ప్రతిపాదనలు పెడుతున్నారు. ఒక రూపాయి మొత్తం ఇరిగేషన్ రంగానికి కేటాయిస్తే అందులో 47 పైసలు ఒకే ఒక ప్రాజెక్టుకి పోతున్నాయి. ఆ ప్రాజెక్టుల్లో పెడుతున్న పైసల్లో తక్కువ మొత్తాన్ని రెండు, మూడు, ఐదు శాతాన్ని తీసుకువచ్చి ఇతర చిన్న చిన్న ప్రాజెక్టుల ఖర్చులకి కేటాయిస్తే మరికొంత మెరుగైనా ఫలితాలు వచ్చేది. ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ అని రెండు ప్రాంతాల్లో ఉన్న గౌరవ శాసన సభ్యుల మధ్యలో ఒక కొత్త రకమైన ఆలోచన రాకుండా ఉండడానికి అది ఉపయోగపడుతుందనేవిషయాన్ని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

(INTERRUPTIONS)

సరే ఎవరు కొట్లాట పెడుతున్నారు ఎందుకు పెడుతున్నారనేది. సమయం నిర్ణయిస్తుందన్నా.

MR.SPEAKER:- Please don't comment.

శ్రీ యం. రఘునందన్ రావు:- విద్యారంగానికి వస్తే తెలంగాణలో విద్యారంగానికి జరిపిన కేటాయింపుల్ని, జాతీయ సగటుతో పోల్చి చూచినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి 6.8శాతం కేటాయిస్తే, జాతీయ సగటు, మన పొరుగున ఉన్న రాష్ట్రాల సగటు చూసినప్పుడు 15.8శాతం ఉంది. తెలంగాణ పోలీసు గురించి మనం చాలా గొప్పగా చెబుతాం, తెలంగాణ పోలీసులు investigation ఇతరత్రాల్లో చాలా గొప్పగా పని చేస్తున్నారు.

(బెల్)

తెలంగాణ పోలీసులకి కేటాయింపులను మనం గమనంలోకి తీసుకుంటే తెలంగాణ పోలీసులకి మన బడ్జెట్ కేటాయింపులో3 శాతం చూపెడితే జాతీయ సగటు 4.3 శాతంగా ఉన్నది. తెలంగాణలో ఉన్న పోలీసుల కేటాయింపులకి జాతీయ శాతానికి కంపేర్ చేసినప్పుడు కేంద్ర

సగటు అధికంగా ఉంది. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు హైదరాబాద్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను దృష్టిలో పెట్టుకుని కరోనా మహమ్మారి రాకముందే వారు మంచి మాట చెప్పారు, ఆ తరువాతకూడా ఒక సందర్భంలో ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించినప్పుడు దాని కొత్త ఆసుపత్రి నిర్మాణం కోసం 200 కోట్ల రూపాయలు కేటాయించడంతోపాటు భాగ్యనగరానికి నాలుగువైపులా నాలుగు గొప్పగా కార్పోరేట్ హాస్పిటల్స్‌ను నిర్మించి ఉస్మానియా, గాంధీ మరియు నిమ్స్ మీద ఉన్న తగ్గించేందుకు ఒక ప్రయత్నం చేస్తామని చెప్పారు. ప్రస్తుతం కరోనా లాంటి situation prevail అవుతున్న సందర్భంలో అలాంటి కొత్త ఆసుపత్రుల ప్రతిపాదనలకి మరిన్ని నిధులు మంజూరు చేసి ఉంటే బాగుండేది.

2.30 మ. తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన విద్యా సంస్థలలో ఒక గొప్ప విద్యా సంస్థ ఉస్మానియా యూనివర్శిటీ. ఆ యూనివర్శిటీ సెంటినరీ సెలబ్రేషన్స్ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ ప్రాంతాన్ని విజిట్ చేసినప్పుడు సెంటినరీ సెలబ్రేషన్స్ కోసం, యూనివర్శిటీ అభివృద్ధి కోసం రూ.100 కోట్లు ప్రత్యేకంగా కేటాయిస్తామని ఆ విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ సభలో మెజారిటీ సభ్యులం ఆ యూనివర్శిటీ నుంచి చదువుకొని వచ్చిన వాళ్లమే. ఈ బడ్జెట్లో కేటాయించిన రూ.300 కోట్ల పైచిలుకు ఆ యూనివర్శిటీకి చెందిన గౌరవ ప్రొఫెసర్స్, ఇతర సిబ్బంది వేతనాలకే సరిపోయే పరిస్థితి కనబడుతోంది. కాబట్టి గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఉస్మానియా యూనివర్శిటీకి రూ.100 కోట్ల ఇస్తామన్న వాగ్దానాన్ని కూడా దయచేసి కన్సిడరేషన్‌లోకి తీసుకోవాలని మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. కేటాయింపుల అంకెలు మాత్రం చాలా గొప్పగా కనబడుతున్నాయి. దయచేసి ఈ అంకెలను యథాతథంగా ఆయా శాఖలకు రిలీజ్ చేస్తూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధిని ముందుకు తీసుకెళితే బాగుంటుందని ఒక సూచన చేస్తున్నాను.

చాలా సందర్భాలలో గౌరవ మంత్రివర్యులు ప్రజల దృష్టికి తీసుకొచ్చిన ఒక అంశాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకొచ్చి ముగిద్దామనుకుంటున్నాను. కరోనా ప్యాండమిక్ సిచ్యుయేషన్ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన జిఎస్టీ షార్ట్‌ఫాల్‌కి సంబంధించి కేంద్రం నుంచి సరైన సపోర్టు లభించడం లేదని వారు చాలా సందర్భాలలో అన్నట్లు విన్నాం. తమరి ద్వారా గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకొచ్చేదేమంటే .. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఈ ఏడు దశాబ్దాలలో సెంట్రల్ గవర్నమెంటు ఏ పథకానికైనా గతంలో నిధులు రిలీజ్ చేయడానికి నాలుగైదు మాసాలు తీసుకుంటే, గత రెండు సంవత్సరాలుగా కరోనా ప్యాండమిక్‌కి వన్ ఇయర్ ముందు, ప్యాండమిక్ సిచ్యుయేషన్ స్టార్ట్ అయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన ప్రతి అంశాన్ని కన్సిడర్ చేస్తూ కేవలం 30 రోజుల్లో నిధులను రిలీజ్ చేస్తూ, రాష్ట్రాల అభివృద్ధికి ఇతోధికంగా కేంద్రం సహాయం చేస్తోంది. జిఎస్టీ షార్ట్‌ఫాల్‌కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు రెండు ఆప్షన్స్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఆప్షన్ తీసుకున్నట్లు నేను పత్రికలలో చూడడం జరిగింది. కాబట్టి మంచి జరిగితే మేము చేస్తున్నామని, ఎక్కడైనా పొరపాటు జరిగితే అది కేంద్రం ద్వారా జరుగుతోందనే అభిప్రాయం రాకుండా చూడాలని నేను మీద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

నాకంటె ముందు మాట్లాడిన పెద్దలలో ఒకరు మీదృష్టికి తీసుకొచ్చినట్లున్నారు. According to Annual Report of Periodic Labour Force survey .. జూలై 2018 నుంచి జూన్, 2019 వరకు దేశంలో వివిధ రాష్ట్రాలలో ఉన్న నిరుద్యోగ యువకుల సంఖ్య కాలిక్యులేట్ చేసినప్పుడు, దేశ స్థాయి నిరుద్యోగ యువకుల సంఖ్య విషయానికి వచ్చినపుడు అది 5.8 శాతం ఉంటే, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య 8.4 శాతంగా ఉన్నట్లు ఈ సర్వే చెప్పింది. తెలంగాణ రాష్ట్రట్యాగ్‌లైనే నీళ్లు, నిధులు, నియామకాలుగా ఉంది కాబట్టి, తమరి ద్వారా గౌరవ ఆర్థికశాఖా మంత్రివర్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి చేసే విజ్ఞప్తి ఏమంటే .. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన

ఏడు సంవత్సరాల తర్వాత కూడా ఇంకా నిరుద్యోగం పరిధవిల్లుతున్నట్లుగా ఈ రాష్ట్రంలో చదువుకుంటున్న అనేక మంది యువకులు బాధ పడుతున్నారు కాబట్టి 2018 ఎన్నికల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు నిరుద్యోగులకు చెప్పిన మాట ఏదైతే ఉందో ఆ నిరుద్యోగ భృతికి కూడా కొన్ని నిధులు కేటాయించి నిరుద్యోగులలో అసంతృప్తి జ్వాలలు తొలగిపోయేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరగా ఒక మాట. పిల్లలకు చేపలు తినడం కాదు, చేపలు పట్టడం నేర్పించే రీతిలో మనం పెట్టే సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన గౌరవ స్పీకర్ గారికి మరియు బడ్జెట్ ప్రవేశపెట్టిన గౌరవ ఆర్థిక శాఖ మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జై హింద్, జై తెలంగాణ, జై భారత్!

MR. SPEAKER:- First day discussion on Budget is over. Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Monday, the 22nd March, 2021.

(The House, then adjourned at 2.24 p.m. to meet again at 10.00 a.m. on Monday, the 22nd March, 2021)

"PUBLISHED UNDER RULE 347 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE TELANGANA LEGISLATIVE ASSEMBLY AND PRINTED AT ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD."